హయవదనరావు, సి.

దక్షిణ హిందూస్థాన చరిత్రలోని కథలు

మదరాసు, 1917

Record no. 579

Hayavadanarāvu, Si.

Dakṣiṇa Hindūsthāna caritralōni kathalu

Madarāsu, 1917

Record no. 579

Bibliographic Record Target

హయవదనరావు, సి.

దక్షిణ హిందూస్థాన చరిత్రలోని కథలు / సి. హయవదనరావు రచియించినది.- మదరాసు : లాజ్ మన్ జ్ గ్రీన్ అండ్ కంపని, 1917.

viii, 96 p. :ill., ports. ;17 cm.

Record no. 579

Hayavadanarāvu, Si.

Dakṣiṇa Hindūsthāna caritralōni kathalu / Si. Hayavadanarāvu raciyiñcinadi.- Madarāsu : Lāj man j grīn aṃḍ Kampani, 1917.

viii, 96 p. :ill., ports. ;17 cm.

Record no. 579

సారస్వత నికేతనము, వేటపాలెము

గ్రంథ సంఖ్య 4742 సంఖ్య

ఈ గ్రంథమును యిందు క్రింద కడపటిదిగా యుండు తేదీ లోపల వాపసు యివ్వవలెను.

LONGMANS' VERNACULAR SERIES FOR MADRAS

STORIES FROM SOUTH INDIAN HISTORY

BY

C. HAYAVADANA RAO, B.A., B.L.

TELUGU EDITION

దక్షిణ హిందూస్థాన చరిత్రలోని కథలు

సి. హాయవదన రావు, బి.ఎ., బి.ఎల్.,

రచియించినది

LONGMANS, GREEN & Co.
167, MOUNT ROAD, MADRAS
BOMBAY AND CALCUTTA

లాఙ్‌మన్‌జ్ గ్రీన్ అండ్ కంపని
167, మౌంట్ రోడ్, మదరాసు
బొంబాయి, కలకత్తా

1917

PREFACE

The "Stories from South Indian History" have never so far been published in their present form in any school book of History. They have been drawn by the author from original sources. He has selected only such stories as are likely to interest and amuse his youthful readers, and enable them, incidentally, to gain some idea of the lives and work of their forefathers. With this aim in view, he has written not merely of kings and queens but also of poets and saints, and of people and children and of their amusements, dress, diet and habitat in days long gone by. In so writing he has utilized the latest researches of well-known scholars in the fields of Indian history and archæology. He has avoided the use of difficult words and phrases and has throughout kept to the main purpose of the story. He hopes that the book will help to create that youthful interest in the History of Southern India which is so much to be desired.

Madras: N. P.
15*th November* 1915.

C. HAYAVADANA RAO.

TO THE TEACHER

These "Stories from South Indian History" have been mainly written with a view to instil into youthful readers high ideals and noble aspirations. Such ideals and aspirations are not imparted to them by the use of text-books of History, however carefully they may be written. They are best brought to their notice by the use of what is known as the "Story method," which has received much attention at the hands of teachers in Europe and America. The great merit of this method is that it gives real stories from the start. The boy or girl who uses it starts with a great advantage, for the stories told in it are much

like the stories the child has already had a foretaste of the nursery. The development from the known to the unknown is complete and little, if any difficulty is encountered by the youthful reader in learning the chief points involved in each story.

The fact that every child loves a good story and is even enthusiastic about it makes the use of a book like this easy in the class room. The teacher who wishes to use it should remember that at least four simple steps from the entire development of each lesson. These are briefly :—

1. The telling of the story ;
2. The dramatization of the same by the teacher ;
3. Black board work; and
4. The reading from the book.

No. 4. Should invariably come last.

If this method is followed, the child would have little difficulty in following the narrative and the object aimed at by the book fully realized. The teacher should not treat any story in a mechanical sort of way. He should, if possible, set apart a "Story hour" for the subject and make the little pupils expect with enthusiasm that hour by the zest he creates in narrating. If he avoids the listless artificial method of reading the lesson for the day and leaving children to themselves, so common in the schools of ten years ago, he ought to be able to sustain the interest of each story and the action underlying it. This would enable him to make the duty of reading their story easy and natural to the children. The pictures which appear in the book are intended to be used in connection with the stories to which they refer and they ought to help the teacher in making his work more lively if not actually realistic.

పీఠిక

దక్షిణహిందూస్థానచరిత్రలోని కథలింతవరకెవరును బాఠశాలలలోఁ జదువు చరిత్రపుస్తకములలో నిందున్న రీతిని బ్రచురపరచియుండలేదు. నేనివి మూలాధారములనుండి సంగ్రహించితిని. ఈ పుస్తకము చదువు చిన్నవాండ్రకు సంతోషమును వినోదమును గలుగఁజేసి సందర్భవశమున వారికి వారి పూర్వుల జీవితములు, వారు చేసిన పనులు, కొంచెము తెలుపఁగల్గిన కథలేయెంచితిని. అట్టి యుద్దేశముండుటచేతఁ బూర్వకాలమందలి రాజులు రాణులను గురించి మాత్రమే వ్రాయలేదు; కవులు, ఋషులు, ప్రజలు, పిల్లలు, వారి వినోదములు, వారు ధరించు బట్టలు, వారు భుజించు నాహారము, వారు స్వభావముగా వృద్ధిపొందెడు ప్రదేశములు వీనిని గురించి కూడ వ్రాసితిని. అట్లు వ్రాయుటలో హిందూదేశ చరిత్రయందును బురాతన వస్తుశాస్త్రమునందును బ్రసిద్ధికెక్కిన విద్వాంసులు నవీనముగాఁ జేసిన పరిశోధన వలనఁ దేలిన సారాంశము లుపయోగించితిని. కఠినమైన పదములును బద సముదాయములును వాడలేదు. నేను వ్రాయునపు డిట్టి కథలు వ్రాయుట యందుఁ గల ప్రయోజనము నెప్పుడును మనస్సులో నుంచితిని. చిన్నవాండ్రకు దక్షిణహిందూస్థాన చరిత్రయం దభిరుచి కలుగుట మిక్కిలి మంచిది. ఈ పుస్తక మట్టి యభిరుచి కలిగింపవలె నని నా కోరిక.

చెన్నపట్టణము,
15 వ నవంబరు 1915 వ సం॥ } సి. హాయవదన రావు.

ఉపాధ్యాయునకు

ఇం దున్న దక్షిణహిందూస్థాన చరిత్ర కథలు చదువు చిన్నవాండ్రకు ఘనమగు కోరికలు గలిగి ఘనముగాఁ బ్రవర్తింపవలె నను నూహ కలుగఁ జేయుటకు వ్రాసితిని. ఎంత జాగ్రత్తగా వ్రాసిన వైనను కేవల చరిత్రపుస్తకములు చదివించి యట్టి యూహాలును గోరికలును గలిగింపలేము. అట్టివి కథలు చెప్పి కలిగింపవచ్చును. అట్లు కథలు చెప్పి బోధించు పద్ధతి యూరపులోను, అమెరికాలోను ఉపాధ్యాయులు చాలమన్నించియున్నారు. ఈ పద్ధతియం దున్న యోగ్యత యేమనిన, ఇది మొదటినుండియు నిజమైన కథలు తెల్పును. ఈ పద్ధతిగా బోధించిన మగపిల్లలకు నాఁడుపిల్లలకుఁ గూడ చాల లాభము. ఏలయన నట్టి కథలు వారు చిన్నబిడ్డలుగా నున్నప్పుడు

విన్నకథలవంటివి. ఈ పద్ధతిని బిల్ల లంతకుమునుపు నేర్చిన యంశముల సహాయమునఁ గ్రొత్త యంశములు నేర్చికొనవలె నను సూత్రము పూర్తిగా నడిపించుట యగును. ఇంక, ప్రతికథయందును గల ముఖ్యాంశములు నేర్చికొనుట చిన్నవాండ్రకుఁ గష్టముగా నుండదు.

పిల్లలకు మంచి కథ లిష్టము. వారికిఁ గథలు వినుటయం దాసక్తి మెండు. కావున నిట్టి పుస్తకమును బాఠశాల తరగతులలో వాడుక చేయుట సులభము. ఈ పుస్తకము నుపయోగించు నుపాధ్యాయులు ప్రతి పాఠమును బూర్తిగా విస్తరించి బోధించుటకు సులభమైన మెట్లధమును నాలుగు గలవని జ్ఞాపక ముంచుకొనవలెను. అవి సంగ్రహముగా:—

1. కథ చెప్పుట.
2. ఉపాధ్యాయుఁడు కథను నాటక రూపముగా మార్చుట.
3. నల్లబల్ల మీదఁ జేయుపని.
4. పుస్తకములోనుండి కథను జదువుట.

నాలుగవ మెట్టెప్పుడును జివరను రావలెను.

ఈ పద్ధతి నవలంబించిన యెడలఁ బిల్లవాండ్రకుఁ గథ గ్రహించుట కష్టముగా నుండదు. అప్పు డీ పుస్తకము వ్రాసిన ప్రయోజనము పూర్తిగాఁ గలిగినట్లు. ఉపాధ్యాయుఁ డేకథ నైన నర్థము పూర్తిగాఁ దెలియకుండఁ జదివింపఁగూడదు. అతఁ డీ పాఠమునకై కథలు చెప్పు గంటయొకటి యేర్పరుపవలెను. తాను కథ చెప్పు నేర్పుచేత నభిరుచి కలిగించి చిన్న విద్యార్థు లాసక్తితోఁ గథల గంట కెదురు చూచుచుండునట్లు చేయవలెను. పదిసంవత్సరముల క్రిందటఁ బాఠశాలలలో నొక్కొక దినమునకుఁ బాఠము నిర్ణయించి యాదినమున నది చదివి పిల్లల కర్థమైనదో లేదో తెలిసికొనకయే వారికిఁ దోఁచిన ట్లర్థము చేసికొను రీతిని విడిచిపెట్టుచుండువారు. అట్టి శ్రద్ధలేని కల్పితమార్గమును మానని యెడలఁ బ్రతి కథయు వినుట యందును, అందలియంశములు తెలిసికొనుటయందును బిల్లల కభిరుచి తప్పక కలుగును. ఈ రీతిని బిల్లలకు వారి కథను జదువుట యను విధి సులభమై స్వభావము ననుసరించియుండును. ఇందుఁ గల బొమ్మ లా యా కథలతో సంబంధించియున్నవి. ఆ కథలు చదువునప్పు డవి యుపయోగింపవలెను. అట్లు చేసిన నుపాధ్యాయుఁడు చేయుపని పూర్వము జరిగిన యంశములు ప్రత్యక్షముగా నిపుడు కనఁబరుప లేకపోయినను బిల్లలకు నుల్లాసకరముగా నుండును.

పీఠిక

ఇందు దక్షిణహిందూస్థాన చరిత్రలోని కథలు చదువఁగల పిల్లల కుపయోగించునట్లు సులభ శైలిని వ్రాయడమైనవి. ఇది మూడు నాలుగు స్టాండర్డుల బాలురు చదువఁదగినది గనుక వ్యాకరణయుక్తముగానున్నను, సులభముగాను, అంశములు స్పష్టముగాఁ దెలియునట్లును వ్రాయడమైనది. ఇందలి శైలి తెలుగు సంప్రదాయము ననుసరించియుండును. కథలయందలి యంశము లింగ్లీషు ప్రతిలో నుండువరుస ప్రకారమున్నవి.

వ్యాకరణాంశముల విషయములో పెద్ద లంగీకరించిన శైలిని వ్రాయు నాధునిక గ్రంథకర్తల యభిప్రాయము ననుసరించి వ్రాయడమైనది. అర్ధానుస్వార ముపయోగింపలేదు. సంజ్ఞావాచకములయందును కొన్ని చోట్ల ద్విత్వము వచ్చినప్పుడును దప్ప శకటరేఫము వాడుక చేయలేదు. నాగరిక వ్యవహారమునకు విరుద్ధముగానున్నచోట సరళాదేశము చేయలేదు. సంధి శ్రుతిహితముగానుండుచోట్ల చేయడమైనది. సంధి రానిచోట్ల స్పష్ట ప్రతిపత్తికిని, శ్రుతిహితముగానుండుటకు నభ్యంతరములు గానపుడు, నకార యకారములు చేర్పడమైనవి.

CONTENTS

విషయసూచిక.

I. దక్షిణ హిందూస్థానములో మొదట నివసించిన ప్రజలు

పూర్వ మీదేశమందలి ప్రజలు మిక్కిలి అనాగరకులు (మోటువారు). వారెప్పుడీ దేశమునకు వచ్చిరో ఎచ్చటినుండి వచ్చిరో మనకు తెలియదు.

2. అందులో కొందరు మన మిప్పు డున్న దేశములోని వారే.

3. వారికి చదువుట వ్రాయుట తెలియదు కనుకనె వారి పితిగతులనుగూర్చి మనకు తెలిపెడి గ్రంథములను వ్రాయజాలకైరి. ఇంతేగాక వారి చుట్టుపట్లనుండు దేశముల ప్రజలకును వ్రాయుట చదువుటరాదు.




రాతి పనిముట్లు

కనుక ఆనాటి వారినిగురించి మనకు విశేషము. తెలియదు. వారినాటి వస్తువులు కొన్ని మనకు దొరకినవి. వానిని బట్టి వారిని గురించి మనకు కొంచెము తెలియును.

4. ఆవస్తువులను బట్టి చూడగా వారు మిక్కిలి మోటువారుగా గనబడుదురు. వారు వాడుకచేసిన పనిముట్లు రాతివి. ఈ రాతి పనిముట్లు చేయుటకు మరికొన్ని రాళ్లను తగినంతేసివానిని వాడుకచేయుచుండిరి.

5. వారు చేసిన యీరాతిపనిముట్లు కొన్ని మనకు దొరకినవి. వారు

అనాగరికులైనను వారికి రాతిని ఉపయోగించుట కొంతవరకు తెలియునని ఈ పనిముట్లవలన స్పష్టమగుచున్నది. రాతితో పెద్దవి చిన్నవి పనిముట్లు వారు చేయగలిగిరి. అందులో కొన్ని కోడిగ్రుడ్లవలెను, కొన్ని గుండ్రముగాను, కొన్ని గండ్రగొడ్డళ్లవలెను, కొన్ని ఈటెయులుగులవలెను ఉన్నవి.



నీలగిరిలోని తోడాలు

6. ఈ రాతిపనిముట్లు వాడుకచేసినవారి సంతతివారీ దేశమందున్నారు. ప్రస్తుతము అడవులలోను, కొండలపైని నివసించియుండు ఇరులనులు, సోలంగారులు, వేడర్లు, చెంచులు మొదలగువారు వారి సంతతివారే. ఈ చెంచులు మొదలగు వారిప్పుడు మన కతి దూరమందుండు దట్టమైన అడవులలో కానవత్తురు. ఇతరులు వచ్చి తాముండు ప్రదేశముల నాక్రమించిన తరువాత వారు క్రొత్తచోట్లకు పోవువారు. కనుక ఎవ్వరును చేరరాని స్థలములలో వారిప్పుడు నివసించియున్నారు.

II. మొదటి ద్రావిడులు

ఆదిమ నివాసుల తరువాత అనేక సంవత్సరములకు ఈ దేశమందు నివసించుటకు మరియొక తెగవారు వచ్చిరి. వీరు మొదటివారికన్న నాగరికులు.

2. క్రొత్తగా వచ్చిన వీరుకూడ రాతితో పనిముట్లను చేయువారు. వారి పూర్వులు చేసిన పనిముట్లకన్న వీరు చేసిన పనిముట్లు ఆయుధములు చక్కనివి. వస్తువులను నునుపుచేసి చూచుట కింపుగా నుండునట్లు చేయుచుండిరి.

3. వీరు కుండలను చేయుట రాళ్లకు రంధ్రములను పొడుచుట నెరుగుదురు.

4. వీరు చేసిన సొగసైన అనేక వస్తువులు నేటివరకు నున్నవి. వీరు ఎత్తైన కూజాలను చేసి వానిపైని మగవారియొక్కయు ఆడువారియొక్కయు అనేక విధములైన జంతువులయొక్కయు ప్రతిమలను చెక్కియుండిరి.

5. కుక్క, ఆవు, గేదె, గొఱ్ఱె మొదలగు జంతువులను వారెరుగుదురు. గుఱ్ఱము, ఏనుగు, లొటిపిట (ఒంటె) వీనిని గూడ వారెరుగుదురు. పెద్దపులి, చిట్టిపులి, పాము, దుప్పి, క్రోతి, మొదలగు అనేకములైన ఇతర జంతువులనుగూడ వారెరుగుదురు. గేదె, గొఱ్ఱె వారికి మిక్కిలి ప్రియమైన జంతువులు. పండుగలప్పుడు మనము పల్లెటూళ్లలో నిప్పుడు చేయుచున్నట్లు వారు గేదెలను గొఱ్ఱెలను పూలదండలతోను గంటలతోను అలం[illegible]వారు. గేదెలమందలు గొఱ్ఱెలమందలు వారి కుండెడివి.

6. వారు ఒకరితో నొకరు పోట్లాడుచుండెడివారు గాని నెమ్మదిగా జీవించెడువారు గారు. యుద్ధములప్పుడు అనేక విధములైన ఆయుధములను ఉపయోగించెడివారు. బాకు ఈ ఆయుధములలో నొకటి. కత్తి మరియొకటి. దుడ్డు (గద) ఇంకొకటి. గండ్రగొడ్డళ్లను, ఈటెలను ఉపయోగించుటకూడ వారికి తెలియును. వేటాడుటయందు వారికి మిక్కిలి ప్రీతి. వారి యాహారములో చాలభాగము వారు వేటాడి సంపాదించుకొనుచుండిరి. వారు పెంచిన కుక్కలు వేటలో వారికి సహాయపడేవి.

7. వారు వారికి కావలసిన బట్టలు నేసుకొనుట నెరుగుదురు. కాని వారు చాల బట్టలను కట్టుకొనేవారు కారు. మగవారును ఆడువారును కూడ టోపీలను పెట్టుకొనువారు. కొందరు చిన్న టోపీలను వాడుక చేయువారు. వారు గోచీలను కట్టుకొనేవారు గాని శరీరమంతను కప్పునటుల

బట్టలు కట్టుకొనేవారు కారు. ఈ గోచీలు అనేకరకములు. కొన్ని చుక్కలవి కొన్ని గీరలు గలవి. మరికొన్ని ఉంగరములవలె రంగద్దినవి. పేర్లు కంకణములు, దండకడియములు, కాళ్లకడియములు, వారుంచుకొనేవారు. కొందరు మగవారు కురుచైన కత్తిరింపు గడ్డములను ఉంచుకొనేవారు. పేర్లు చిన్న గవ్వలతోగాని, గాజుపూసలతోగాని చేయువారు.

8. బంగారు, వెండి, ఇనుము వీనియొక్క యుపయోగములు వారెరుగుదురు. రాగి కంచు వాడుక చేయుటకూడ వారికి తెలుసును. వారు కుండలను చేయుటకూడా యెరుగుదురు. వానిలో కొన్ని మనకు దొరకినవి.

9. తరువాతి ద్రావిడులు వీరి సంతతివారు. ఆ ద్రావిడులను గురించి ముందుకథలో మనము తెలుసుకొందము.

III. తరువాతి ద్రావిడులు

ఇప్పటి ద్రావిడులు ఆది నివాసుల తరువాత వచ్చిన ద్రావిడుల సంతతివారని వెనుకటి కథలో వినియుంటిమి. "తమ్మిల్" అను మాట ద్రావిడ అను మాటకు రూపాంతరము. ఈ తమ్మిల్ భాషను మాట్లాడు అఱవలతో వీరు భాషచేతను జాతిచేతను సంబంధము గలిగియుండుటచేత వీరికి ద్రావిడులని పేరు వచ్చినది. ప్రస్తుతము 'తమ్మిల్' లేక అఱవభాషను మాట్లాడువారే గాక, తెలుగు, కన్నడము, మలయాళము, తులుక మొదలగు భాషలను మాట్లాడువారుగూడా ద్రావిడులే యని మన మనుకొనవలెను.

2. ఆనాడు అనగా సుమారు రెండువేలేండ్ల క్రిందట ఈ దేశము ఇప్పటివలె నుండలేదు. అప్పుడు పెద్ద పట్టణములు చాలా లేవు. ద్రావిడులు చాలమంది చిన్న పల్లెలలో నుండువారు. ఈ పల్లెలలో చిన్న గుడిసెలుండునవి. కంపలు దట్టముగా దడికట్టి, పైని గడ్డిగాని కమ్మగాని నేసి ఈ గుడిసెలు వారు కట్టెడువారు. ఈ గుడిసెలు ఒకదానినొకటి కలియక దూరదూరముగా నుండెడివి.

3. ఊరు కొక చివరను ద్రావిడులు దేవాలయమును కట్టేవారు. ప్రతి సంవత్సరము కొన్ని రోజులలో వారు దేవునకు జంతువులను బలియిచ్చేవారు.

4. ఆరోజులలో పల్లెలచుట్టు దట్టమైన అడవి యుండెడిది. చెట్లను

కొట్టి కొంత భూమిని ఈ ద్రావిడులు వరకట్టేవారు. ఆ భూమిమీద ధాన్యము గంటెలు పండించుకొని అవి తినెడివారు. అడవిలో వారి గేదెలు ఆవులు గొఱ్ఱెలు మేసెడివి.

5. ద్రావిడులు అనేక తెగలవారు. ప్రతి తెగకు ఒక నాయకుడుండేవాడు. అతను వారిని పరిపాలన చేయుచుండును, వాని ఆజ్ఞకు తిరుగులేదు.

6. ఈ తెగలవారు తరచుగా ఒకరితో నొకరు కలహించుచుండిరి. ప్రతి తెగకు ఒక కోట (దుర్గము) ఉండేది. తెగలో ముఖ్యులు వారి యాడువాండ్రను, పిల్లలను, పశువులను శత్రువులచేత బడకుండ అక్కడ నుంచేవారు. ఇది సామాన్యముగా తెగనాయకుడు నివసించియుండు చోటు. ఆ దుర్గముచుట్టును గోడ బెట్టి, ఆ గోడచుట్టును వరుసలుగా చెట్లను పాతి, ఆ కోట యితరులకు కానరాకుండునటుల ఇతరులు పట్టుకొనుటకు అసాధ్య మగునటుల చేయుచుండువారు.

7. ద్రావిడులకు యుద్ధ మన్న చాల ప్రీతి. వారి రాజులే సేనానాయకులు. తెగలో ముఖ్యులు రాజుల వెంట పోయి యుద్ధమందు గట్టిగా కత్తులతోను, ఈటెలతోను, గండ్రగొడ్డళ్లతోను దెబ్బలాడుచుండెడివారు. యుద్ధమందు శత్రువులను భయపెట్టి పారదోలుటకు బొబ్బలు పెట్టి కొమ్ములనూది తాళములు వాయించి పెద్ద ధ్వనిని చేసెడివారు.

8. యుద్ధము లేనప్పుడు వారు పల్లెలలో నెమ్మదిగా భూమిదున్నుకొనుచు వేటాడుచు నాయకులు పాడేపాటలు వినుచు జీవించేవారు. వారి దేవతోత్సవములకు చుట్టుపట్ల పల్లెలనుంచి జనములు మూకలుమూకలుగా వచ్చెడివారు.

9. ఈరీతిగా అనేక సంవత్సరములు వారు జీవించుచుండిరి. కాని ఆ కాలమునందు వారి నాగరకత హెచ్చులేదు. వారు వెయ్యికన్న హెచ్చు లెక్కపెట్టుట ఎరుగరు. కొందరు నూటికంటె ఎక్కువ లెక్కపెట్టుట ఎరుగరు. అన్ని గ్రహములు వారికి తెలియవు. వారి భాషకు వ్యాకరణము కల్పించి వృద్ధిపరుపరైరి. హిందూదేశమునకు వెలుపలనున్న దేశములలో సింహళద్వీపము తప్ప మరి యేదేశమును వారెరుగరు. పడవలయొక్కయు, ఓడలయొక్కయు ఉపయోగము వారికి తెలుసును కాని సముద్రముమీద దూరపు ప్రయాణము చేయుటకు భయపడువారు.

10. తుదకు ఉత్తరమునుంచి కొందరు వచ్చి క్రమముగా వీరి నడుమ

నివసింపసాగిరి. వీరెవరో ఏ వేళ వచ్చిరో ఎటుల వచ్చిరో ముందు కథలో మనకు తెలియగలదు.

IV. ఆర్యులు


పూర్వకాలమందు ద్రావిడులుమాత్రమే యీ దేశమందు నివసించియుండిరని మీరనుకొనగూడదు. వారు కాక మరి కొందరుకూడా ఉండెడివారు. వారిలో ప్రసిద్ధులు ఆర్యులు. హిమవత్పర్వతములకు ఉత్తరముననున్న ప్రదేశముల నుండి వారు ఇండియాకు వచ్చిరి. వారు వారి కుటుంబములను పశువులను వెంటతీసుకొని హిమవత్పర్వతములను దాటి ఐదునదులు గల పంజాబుదేశమున మొదట నివసించియుండిరి. క్రమముగా గంగా యమునలకు మధ్య నుండు దేశమును చేరిరి. ఇక్కడనే ఢిల్లీ, కాశీ, ప్రయాగ, గయ అను ప్రసిద్ధములైన పట్టణములు గలవు. ఈ ప్రదేశముల నుండి క్రమముగా వారు ఇండియాదేశమం దంతటను వ్యాపించిరి.

2. ఆర్యులు తెల్లనివారు. వారికి అవయవ సౌష్ఠవము గలదు; మరియు చక్కనివారు. వారు వచ్చునప్పటికి ఆప్రదేశములయందలి ప్రజలు నల్లనివారు; చక్కనివారు కారు. ఆర్యులు మృదువైన భాషను మాట్లాడుచుండ వారి చుట్టుపట్ల నున్నవారు వినుటకింపుగాని భాషను మాట్లాడుచుండిరి. కనుక ఈ రెండుతెగలవారికి సరిపడలేదు. తరచుగా దెబ్బలాడుచుండెడివారు.

3. తాము వచ్చువరకీదేశమందున్నవారికంటె ఆర్యులు నాగరకులుగ నుండిరి. ఆ కారణముచేతనే వారిని ఆర్యులు అని యనుచుండిరి. ఆర్యులనగా ఎక్కువవారని అర్థము. వారు వారి శత్రువులను దాసులని (బాడిశలు) పిలుచువారు. ఈ రెండు తెగలవారికిని జరిగిన యుద్ధములను గురించిన కథలు ఋగ్వేదమందున్నవి. ఈ ఋగ్వేదము బ్రాహ్మణులకు బహు పవిత్రమైన గ్రంథము. ప్రస్తుతపు బ్రాహ్మణులు పూర్వపు ఆర్యుల సంతతివారు.

4. ఆర్యులు తమకు గల దేశముతో సంతుష్టి పొందరైరి. తాము క్రొత్తగా వచ్చిన ప్రదేశములలో ప్రబలి వృద్ధినొందిరి; కనుక మరి కొంతదేశమును మరి కొన్నిపశువులును వారికి కావలసివచ్చెను. అందుచేత ఇరుగుపొరుగుల నున్నవారి భూములను పశువులను ఆక్రమించుకొనిరి. వారు బలవంతులగుటచేతను తెలివిగలవారగుటచేతను శత్రువులను జయించి వారి పట్టణములను పాడుచేయుచువచ్చిరి. ఈ యుద్ధములలో వారి రాజులే వారి సేనానాయ

కులు. ఈ విధముగా వారు పలుమారు చేయుటచేత వారికి "పట్టణములు



సీతాకల్యాణము

పాడుచేయువారు" అని పేరు వచ్చినది. ఆర్యులు తాము కట్టుకొన్న పట్ట

ణములలోను పల్లెలలోను నివసించుచుండిరి. శత్రువులకు దొరకకుండ నుండునట్లు వారు తమ పల్లెలచుట్టును, పట్టణములచుట్టును కోటలను కట్టిరి.


5. ఈవిధముగా ఇండియాదేశముయొక్క ఉత్తరభాగమందు చాల కాల ముండినతరువాత దక్షిణదేశమునకు జరుగసాగిరి. వా రున్న ఉత్తరభూములకును, దక్షిణప్రదేశములకును మధ్యను వింధ్యపర్వతము లున్నవి. మొదటవారికి దక్షిణదేశమును గురించి బాగా తెలియదు. ఈ క్రొత్త ప్రదేశమునకు మొదట వారు దాక్షిణాత్య మని పేరుపెట్టిరి. దాక్షిణాత్య మనగా దక్షిణ ప్రదేశ మని యర్థము. వారి దేశమునుండి వెడలివచ్చిన ఆర్యులు మాత్రమీప్రదేశము చేరసాగిరి. తరువాత మరికొంతమందికూడ వచ్చిరి. క్రమక్రమముగా వారు గుంపులుగుంపులుగా వచ్చుచుండిరి. వా రందరు ఒక త్రోవనే రాలేదు. అనేక మార్గములగుండా వచ్చి వేరు వేరు ప్రదేశములయందు ప్రవేశించిరి. ఈ రీతిగ చాలకాలము గడిచినది. కాని ఆర్యులు ఈదేశమును జయించ లేదు. వారి రాజులు సేనతో వారి నీ ప్రదేశములకు తీసుకొని రాలేదు. వా రీభూములకు వచ్చి అక్కడి ప్రజలనడుమ నెమ్మదిగా నివసించుచుండిరి. ఆర్యులు నెమ్మదిగా వచ్చి వారినడుమ నివసించుటచేత ద్రావిడులు వారిని అడ్డుపెట్టరైరి. నీవు రామాయణ మనగా నేమో ఎరుగుదువు గదా! బలశాలి యగు రాముడు, తన భార్యను రావణు డను రాక్షసుడు ఎత్తుకొనిపోగా ఆమెను వెదకికొనుచు ఈ దక్షిణదేశములందు తిరిగిన సమాచారమును తెలిపెడి కథను ఆ గ్రంథమందు వ్రాసియున్నారు. రాముడు క్రీస్తు శకమునకు ముందు చాలకాలము క్రిందటివాడు. కాశికి దరినున్న అయోధ్య యను ఆర్యుల పట్టణమునకాతడు రాజు. అతడు లంకకు రాజైన రావణుని ఓడించి చంపిన తరువాత దక్షిణదేశమునకు ప్రసిద్ధి వచ్చినది. రామేశ్వరమున కావల నున్న సిలోనుకు "లంక" అనునది పూర్వనామము. ఈ లంకను రాముడు జయించిన తరువాత దక్షిణదేశమున నివసించియుండుటకు అనేకులు ఆర్యులు వచ్చిరి. వారు రాముడు పవిత్రము చేసిన ప్రదేశములను చూడవచ్చిన ఋషులు మొదలగువారితోడ వచ్చినవారు. వారలలో అగస్త్యముని యొకడు. అతనిని గురించి చక్కని కథ యొకటి గలదు. ఆయన వింధ్యపర్వతముల దగ్గరకు వచ్చునరికి ఆ పర్వతము లాయనకు సాష్టాంగపడినవట. అనగా దక్షిణదేశపు ప్రజలు ఆయనను ఆదరించి రని అర్థము. ఆయన కన్యాకుమారి యగ్రమువరకు వెళ్లెను. అక్కడ ఆయన పేరుగల పర్వత మొకటి యున్నది. అం దాయన

నేటివరకు నివసించియున్నా రని అందురు. ఈ పర్వతమునందే తామ్రపర్ణి నది యుత్పత్తియైనది. కేవలము దక్షిణమం దున్నవారు అగస్త్యులు తమ గురువని భక్తితో చెప్పుచుందురు. ఆర్యులను దక్షిణమునకు తెచ్చినవారిలో అతడు మొదటివాడు. ఆయన తరువాత వచ్చినవారు గొప్పవారును మంచివారును. వారు జపతపములు చేసికొనుచు నిర్దుష్టముగా బ్రతుకుచుండుటయే గాక దాక్షిణాత్యులనుగూడ మిగుల నాగరకులను చేసిరి.

V. బుద్ధుడు

ఆర్యులు దక్షిణదేశమునకు వచ్చి అందు సారవంతములైన అనేక ప్రదేశములందు కాపుర ముండసాగిరి. దక్షిణదేశమం దున్న తీర్థయాత్రలను చేసి ఆర్యులు అనేకులు తిరిగి ఉత్తరహిందూస్థానమునకు బోయి అక్కడ నున్న వారి బంధువులకు ఈసంగతిని తెలియపరచిరి. అందుపైని ఆర్యు లనేకులు వచ్చి దక్షిణదేశమందు నివసింప మొదలుపెట్టిరి. కొంతకాలమునాటికి తమ చుట్టుపట్ల నున్న ద్రావిడులకు అనేక సంగతులను ఈఆర్యులు నేర్పిరి. అవి నేర్చుకొనుటవలన ద్రావిడులు మరింత సుఖముగాను బాగుగాను జీవింపగలిగిరి. ఈ ఆర్యులలో కొంతమంది బుద్ధిమంతు లుండిరి. వారిని ద్రవిడదేశపు రాజులు తమకు మంత్రులుగ చేసుకొని గౌరవించుచుండిరి. అడవులను కొట్టి భూమిని శుభ్రపరచి పంటలు పండించుచుండిరి. బాట లేర్పడినందున ఒక చోటినుండి మరియొక చోటునకు మనుష్యులు సులభముగా వెళ్లగలిగిరి. పల్లెలకు బదులుగా పట్టణములు పుట్టినవి. ఆ పట్టణముల చుట్టు ఎత్తైనట్టియు మందమైనటువంటియు గోడ లుండుటచేత ఆ పట్టణములకు అపాయము లేకుండ నుండెను. వర్తకము వృద్ధి నొందెను. కనుక దక్షిణదేశపువారును ఉత్తరదేశపువారును తరచుగా కలుసుకొనుచుండెడివారు. దక్షిణదేశపువా రింతవరకును గుడిసెలలో కాపుర ముండెడివారు. అదిమొదలు క[illegible]తోనే యిండ్లు కట్టుకొన నేర్చిరి. దక్షిణదేశమందు నివసించియున్న పలు జాతుల ప్రజలు ఒకరితో నొకరు దెబ్బలాడుచుండిరి. కాని ఉత్తరదేశమునుండి వచ్చిన బుద్ధిమంతుల ఉపదేశమును బట్టి వారు కలహించుట మానిన కాలములో ప్రజలు సుఖముగా జీవించుచుండిరి. నేల దున్నుటలో నేర్పు కలిగెను. చదువుట వ్రాయుట నేర్చుకొనిరి. ఇంకను అనేక సంగతులు నేర్చుకొని బుద్ధిమంతులై సుఖముగా జీవించుచుండిరి. ఉత్తరదేశమునుండి వచ్చిన ఈ బుద్ధిమం

తులు దక్షిణదేశస్థులకు ముఖ్యముగా దైవభక్తిని నేర్పిరి. కొంతకాలమునకు దేశమునందు అక్కడక్కడ దేవాలయములు కట్టించిరి. మధుర, శ్రీరంగము, తిరుక్కలికుండ్రమ్, చిదంబరము, కాంచీపురము మొదలైన స్థలములలో నుండు ప్రసిద్ధికెక్కిన దేవాలయములు ఆకాలమునాడు కట్టించినవే.



గౌతమ బుద్ధదేవుడు

2. ఈలాగు కొన్ని సంవత్సరములు గడచిన తరువాత, ఉత్తరహిందూస్థానమునందు ఆర్యులలో బుద్ధుడను నొక గొప్ప బుద్ధిమంతుడు పుట్టి ఒక క్రొత్తమతమును బోధింపసాగెను. అతనికి గౌతమ శాక్యముని యను నామాం

తరము కలదు. ఆయన ఒక రాజుకొడుకైనను బీదవాడుగానె బ్రతికి చనిపోయెను. అతను చాల మంచివాడు. అతని బుద్ధిని చూచి ప్రజలు అతనికి బుద్ధుడని పేరుపెట్టిరి. ఇతరులకుపకారము చేయుటయే అతని పని. ఆయన కథను చదివినవారి బుద్ధి మంచికార్యములు చేయుటకే తలపెట్టును. ఆకాలమందు వేదమతమందిష్టము లేనివారు ఆర్యులలో అనేకు లుండిరి. వారు దేశమందంతటను తిరిగి తమ యభిప్రాయములను ప్రజలకు బోధించుచుండిరి. అటులనే గౌతముడుకూడా తన మతమును బోధించుచుండెను. ఆయన ఒక శాక్యప్రభువు కుమారుడు, నేపాళమునకు సమీపమందున్న రుమిండై అను పట్టణములో లంబినీవనమందు పుట్టెను. మరికొంతకాలమునకు తరువాత అశోకు డను బౌద్ధమతావలంబకుడైన ఒక గొప్ప చక్రవర్తి బుద్ధుడు పుట్టిన స్థలమందు ఒక స్తంభమును గట్టించెను. బుద్ధుడు యశోధర యను పేరుగల కోసలదేశపు రాజకన్యకను పెండ్లియాడెను. అతనికి రాహులు డను ఒక కుమారుడు కలిగెను. కొంతకాలము భార్యతో కాపురము చేసిన తరువాత మనుష్యులు పడుచున్న శమదమాదులను కనిపెట్టి తాను సన్యాసి కాదలంచెను. ఒక రోజున అతని భార్యయు కుమారుడును నిదురించుచుండగా తాను ఎవరికిని తెలియకుండ నగరు వెడలిపోయెను. సొగసైన మంచముమీద గాఢముగా నిదురపోవుచున్న భార్యను చిన్ని కుమారుని ఆశతో చూచెను గాని వారిని లేపలేదు. తాను జ్ఞానియైన తరువాత తిరిగివచ్చి వారిని చూచెద నని మనస్సులో అనుకొనిపోయెను. తన తండ్రి దేశమునకు హద్దుల నున్న నదిని దాటిన తరువాత, తన సారథికి తాను ధరించిన ఆభరణములను గుఱ్ఱమును ఆయుధములను ఇచ్చివేసి, బీదవారు ధరించు బట్టలను గట్టుకొనెను. అక్కడనుండి కాలినడకను మగధదేశమునకు ముఖ్యపట్టణ మగు రాజగృహమను గొప్ప పట్టణము చేరెను. అక్కడ బ్రాహ్మణులవద్ద శాస్త్రములను కొంతకాలము చదివెను, కాని ఆయన మనస్సునకు సంతుష్టి కలుగలేదు. కనుక ప్రస్తుతపు బుద్ధగయకు సమీపమందున్న ఉరివేల యను అడవికి పోయి ఘోరమైన తపస్సు చేసెను. అచ్చట మనుష్యులకు ముక్తి గలుగు మార్గమును కనిపెట్టెను. ఆయనకీ జ్ఞానము కలిగినప్పుడు ఆయన ఆశ్రయించియుండిన చెట్టును బుద్ధగయలో నేటికిని కనుపరచుచుందురు. గౌతమునకు బుద్ధుడను పేరు వచ్చినటులనే ఆ చెట్టునకు బోధివృక్షమని పేరు వచ్చినది.

3. ఆయనకు జ్ఞానము కలిగిన వెంటనే లోకులకు ముక్తిమార్గము

5. బుద్ధుని మతము క్రమక్రమముగా దక్షిణదేశమునందు వ్యాపించినది. దీనిని గురించి ముందు కథలో తెలుసుకొనెదము.

VI. భక్తుడగు అశోకుడు

బుద్ధుని తరువాత 250 సంవత్సరములు గడచిన పిమ్మట ఉత్తరహిందూస్థానములో చాలా భాగమును అశోకుడను ఒక రాజు పాలించుచుండెను. ఆ రాజు బౌద్ధమతస్థుడు. అతడు మిక్కిలి భక్తి గలవాడగుటచేత భక్తుడైన అశోకుడు అని అతనికి పేరువచ్చినది. పాట్నాను రాజధానిగా చేసుకొని పరిపాలనచేసిన గొప్ప రాజగు చంద్రగుప్తునకు ఇతను మనుమడు. బిందుసారుని కుమారుడు. అశోకుడుకూడా పాట్నానే రాజధానిగా నేర్పరచుకొనెను. క్రీస్తుశకమునకు పూర్వము 269 వ సంవత్సరమున ఇతను మౌర్యుల సింహాసనమెక్కి విస్తారమైన రాజ్యమును పరిపాలించుచుండెను. ఇతనికి ఇతర రాజ్యముల జయించుటయందు చాలా ఆసక్తి. కళింగ రాజ్యమును ఇతను జయించెను. ప్రస్తుతపు విశాఖపట్టణము గంజాముజిల్లాలు పూర్వపు కళింగ రాజ్యములోని భాగములే. భయంకరమైన యుద్ధమొకటి జరిగెను. అందనేక ప్రజలు చచ్చిరి. రక్తము నీటివలె పారెను. అశోకుడు జయము నొందెను కాని యుద్ధములో జరిగెడు ఘోరములు అతని మనస్సున బాగా నాటినవి. కళింగ దేశమును తన రాజ్యమునకు గలిపెను, కాని అటుతరువాత ఎన్నడును ఏ రాజ్యమును యుద్ధముచేసి జయింపను అని నిశ్చయించుకొనెను. అతను బౌద్ధమతమును అవలంబించి దయారసమును పుట్టించెడు ఆ మత సిద్ధాంతములను వెల్లడిచేయుట తనకొక పనిగా నేర్పరచుకొనెను. ఆ పని తాను స్వయముగా చేయుటయేగాక, ఇతరులను దేశాంతరములకు పంపి చేయించుచుండెను. ఇతనికి పూర్వము గంగా యమునానదులకు మధ్య నున్న దేశమందు కొంతమంది మాత్రము బౌద్ధమతము నవలంబించిరి. అదియు బ్రాహ్మణ మతములో నొక శాఖగా వాడుకలోనుండెను. అశోకుడు ఈ మతమును తన రాజ్యమందలి ప్రజలందరు అవలంబించునటుల చేసి వృద్ధిపొందించెను. అతని కాలములో బ్రాహ్మణమతమెక్కువయా? బౌద్ధమత మెక్కువయా? అను సందేహముకలిగెను.

2. దేశపరిపాలనలో అశోకుడు బహు బుద్ధిమంతుడు, దయగలవాడు. అతని రాజ్యము మిక్కిలి గొప్పది. దక్షిణపు చివర నున్న కొంత భాగము తప్ప మిగిలిన ఇండియాదేశ మంతయూ అతని రాజ్యములోనిదే. తన రాజ్యమును

నుపదేశింపసాగెను. ఇంద్రియములను చిత్తమును స్వాధీనపరచుకొనుట, అన్ని జంతువులయెడల ప్రేమ కలిగియుండుట — ఇది ఆయన మతము. మొట్టమొదట కొందరు క్షత్రియులు ఆయన మతమును అవలంబించిరి. తరువాత కొందరు బ్రాహ్మణులు తరువాత ఇతర జాతులవారు కలసిరి. మొదట ఆయన మతమును వేరుమతముగా జనులు అంగీకరింప లేదు. బ్రాహ్మణమతమే ప్రజలందరి మతమై యుండెను. ఆయన ప్రసిద్ధుడైన పిమ్మటనే అతడు ఉపదేశించినది వేరే మతముగా నవలంబింపసాగిరి. దీనికి బౌద్ధమత మని పేరు పెట్టిరి. అతని ముఖ్య శిష్యులు భిక్షులు—అడుగుకొని తినువా రని పేరు పెట్టుకొని తమ గురువు గారి మతమును లోకులకు బోధపరచుటయే పనిగా పెట్టుకొనిరి. ఈ భిక్షులు మఠములు గట్టుకొని అందు నివసించువారు. వా రనేకమైన యిబ్బందులు పడుచుండిరి కాని, ఇతరులకు ఉపకారము చేయగలిగి నప్పుడు ఈ యిబ్బందులను వారు లక్ష్యపెట్టరైరి. వారు బీదవారిని రోగులను దిక్కుమాలినవారిని పోషించుచుండిరి. చదువను వ్రాయను నేర్పుచుండిరి. బుద్ధుని మతమును గురించి గ్రంథములను వ్రాయించుచుండిరి. వీనిని బట్టి బుద్ధుని గురించియు అతని మతమును గురించియు ఆ ప్రాచీనకాలపు ప్రజలను గురించియు దేశస్థితిని గురించియు మనకు విశేషముగా తెలియుచున్నవి.

4. క్రీస్తు శకమునకు పూర్వము 477 వ సంవత్సరమునందు బుద్ధుడు కాలముచేసెను. అప్పటికి ఆయనకు 80 సంవత్సరముల ఈడు. తనకు కాలము సమీపించి నపుడు తన ముఖ్యశిష్యులలో నొకడైన ఆనందు డనువానిని పిలిచి "ఓ ఆనందుడా! నేను ముసలివాడను, నాకు కాలము సమీపించినది. ముందుముందు మీ జ్ఞానమును బట్టి నడుచుకొనుడు; మీకు మీరే దిక్కు; ఇతరుల సాహాయ్యమును కోరవద్దు; మీ మతమునే మీరు దిక్కుగా భావించి విడువక యుండుడు." అని చెప్పెను. ఆయన దహనము నేపాళమునకు దగ్గరనున్న కపిలవస్తు అనే పట్టణములో గొప్పగా జరిగెను. దహనానంతరము మిగిలిన ఎముకలు అనేక పట్టణములందలి ప్రజలును అనేకులు రాజులును తెప్పించుకొనిరి. వీరు వాటిని గొనిపోయి భూమిలో పాతిపెట్టి గొప్ప స్తూపములను అచ్చట గట్టించిరి. ఒక స్తూపము కపిలవస్తు పురమందు కట్టించిరి. కొద్దిసంవత్సరముల క్రిందట ఆ స్తూపము కనబడినది. త్రవ్వి చూడగా అందొక రాచిప్ప దొరకినది. అందు కపిలవస్తువాసుల వంతుకు వచ్చిన బుద్ధుని ఎముకలు దొరకినవి.

5. బుద్ధుని మతము క్రమక్రమముగా దక్షిణదేశమునందు వ్యాపించినది. దీనిని గురించి ముందు కథలలో తెలుసుకొనెదము.

VI. భక్తుడగు అశోకుడు

బుద్ధుని తరువాత 250 సంవత్సరములు గడచిన పిమ్మట ఉత్తరహిందూస్థానములో చాలా భాగమును అశోకు డను ఒక రాజు పాలించుచుండెను. ఆ రాజు బౌద్ధమతస్థుడు. అతడు మిక్కిలి భక్తి గలవా డగుటచేత భక్తుడైన అశోకుడు అని అతనికి పేరువచ్చినది. పాట్నాను రాజధానిగా చేసుకొని పరిపాలనచేసిన గొప్ప రాజగు చంద్రగుప్తునకు ఇతను మనుమడు. బిందుసారుని కుమారుడు. అశోకుడుకూడా పాట్నానే రాజధానిగా నేర్పరచుకొనెను. క్రీస్తుశకమునకు పూర్వము 269 వ సంవత్సరమున ఇతను పూర్వుల సింహాసన మెక్కి విస్తారమైన రాజ్యమును పరిపాలించుచుండెను. ఇతనికి ఇతర రాజ్యముల జయించుటయందు చాలా ఆసక్తి. కళింగరాజ్యమును ఇతను జయించెను. ప్రస్తుతపు విశాఖపట్టణము గంజాముజిల్లాలు పూర్వపు కళింగరాజ్యములోని భాగములే. భయంకరమైన యుద్ధ మొకటి జరిగెను. అందు అనేక ప్రజలు చచ్చిరి. రక్తము నీటివలె పారెను. అశోకుడు జయము నొందెను కాని యుద్ధములో జరిగెడు ఘోరములు అతని మనస్సున బాగా నాటినవి. కళింగదేశమును తనరాజ్యమునకు గలిపెను, కాని అటుతరువాత ఎన్నడును ఏరాజ్యమును యుద్ధముచేసి జయింపను అని నిశ్చయించుకొనెను. అతను బౌద్ధమతమును అవలంబించి దయారసమును పుట్టించెడు ఆ మత సిద్ధాంతములను వెల్లడిచేయుట తన కొక పనిగా నేర్పరచుకొనెను. ఆ పని తాను స్వయముగా చేయుటయే గాక, ఇతరులను దేశాంతరములకు పంపి చేయించుచుండెను. ఇతనికి పూర్వము గంగా యమునానదులకు మధ్య నున్న దేశమందు కొంతమంది మాత్రము బౌద్ధమతము నవలంబించిరి. అదియు బ్రాహ్మణ మతములో నొక శాఖగా వాడుకలోనుండెను. అశోకుడు ఈ మతమును తన రాజ్యమందలి ప్రజలందరు అవలంబించునటుల చేసి వృద్ధిపొందించెను. అతని కాలములో బ్రాహ్మణమత మెక్కువయా ? బౌద్ధమత మెక్కువయా? అను సందేహముకలిగెను.

2. దేశపరిపాలనలో అశోకుడు బహు బుద్ధిమంతుడు, దయగలవాడు. అతని రాజ్యము మిక్కిలి గొప్పది. దక్షిణపు చివర నున్న కొంతభాగము తప్ప మిగిలిన ఇండియాదేశ మంతయు అతని రాజ్యములోనిదే. తన రాజ్యమును

తాలూకాలుగా విభజించి ఆ తాలూకాలను పరిపాలన చేయుటకు రాచకుమార్లను బంపుచుండెను. వారిలో నొకడు కళింగదేశమును బరిపాలించుచుండెను. అతనికి గంజాము జిల్లాలోని జౌగడా రాజధాని. అచ్చట ఒక రాతిపైని అశోకుడు చెక్కించిన శాసన మొకటి ఇప్పటికిని అగపడును. ప్రస్తుతపు మైసూరు రాజ్యమం దున్న ఒకస్థలములో మరియొక ప్రతినిధి పరిపాలించుచుండెను. ఆ రాజ్యమందు కూడ అశోకుని శాసనము దొరకినది. చక్రవర్తి యాజ్ఞలను జరిపెడు కొందరు ఉద్యోగస్థులు ఆ ప్రతినిధులక్రింద నుండేవారు. అశోకుడు తన పనిని తాను స్వయముగానే చేసికొనేవాడు. తన ఉద్యోగస్థులను కూడ వెంటవెంటనే పనిచేయునటుల ఆజ్ఞాపించేవాడు. ప్రతిస్థలమందు ప్రతి గడియను ప్రజ లాతని దర్శనమునకు పో గలిగిరి. రాజ్యమందంతట ఏమి జరుగుచున్నదో ఆ వర్తమానమును తనకు తెలియజేయుటకు చారులను ఆయన ఏర్పాటుచేసెను. తనయాజ్ఞలలో ముఖ్యమైనవానిని అందరికి తెలియునటుల తన రాజ్యమం దచ్చటచ్చట రాళ్లపైని చెక్కించెను. అవియే అశోకుని శాసనము లని యందురు. అందులో నొకదానియం దున్నదేమనగా “నేను భోజనము చేయుచున్నప్పుడుగాని, అంతఃపురమం దున్నప్పుడుగాని, పరుండినపుడుగాని ఏకాంతమం దున్నపుడుగాని, బండిలో వెళ్లుచున్నపుడుగాని, ఉద్యానవనములయం దున్నపుడుగాని, అన్నిచోట్ల, అన్నివేళలప్పుడు ఎవ రేమి పని మీద వచ్చియున్నారో ఉద్యోగస్థులు నాకు చెప్పవలయును. నే నెక్కడ ఉన్నను వారి పనిని వెంటనే చేయుదును. ఒకరికి బహుమతి చేయవలసినదని కాని నా యాజ్ఞ జరుపవలసిన దని కాని మొదలగు జరుగురైన పనులను నే నెప్పుడైన వాగ్రూపకముగా నాజ్ఞాపించినప్పుడు, ఆపనిని చేయుటయందు వివాదకలిగినను, దగాజరిగినను, దాని వర్తమానము నే నెచ్చట నున్నను, ఏ వేళయందైనను నాకు తెలియపరచవలెను. నే నెంత తొందరగా పనిచేసినను ఎంత కష్టపడినను నాకు తృప్తి లేదు. ప్రజల లాభము కొరకు నేను పాటుపడవలసియున్నది. అందుకు శ్రమపడుట వేగము పనిచేయుట ముఖ్యమైనవి. దీని కన్న ప్రజలకు లాభమును కలుగచేయునవి మరి కొన్ని లేవు. కొన్ని జంతువులకు ఇహమందు సౌఖ్యమును, కొన్ని జంతువులకు పరమందు సౌఖ్యమును కలుగచేసి వాని ఋణమును దీర్చుకొనుటయే నా పని. అందునిమిత్తమై శ్రమపడుచున్నాను.’’ ఎంత మంచి రాజైన నింత కన్న నేమి మంచి చేయగలడు ?

3. అశోకుడు బహు దయాళుడు. ప్రజలకు మంచి చేయుటయందు అతని కెన్నడును విసుగు పుట్టలేదు. తన కిష్టము వచ్చినట్లు పరిపాలన చేయుచుండినను ప్రజలను తన కడుపున పుట్టిన బిడ్డలవలె చూచుకొనేవాడు. “అందరు జనులు నా పిల్లలు. నా బిడ్డలు. ఈ లోకమందు పరలోకమందు సౌఖ్యమును సంపదను అనుభవించవలెనని నా కెట్టికోరిక గలదో, నా ప్రజలును, అట్టి సౌఖ్యమును సంపదను అనుభవింపవలె నని నేను కోరుచున్నాను.’’ అని అతని శాసనములలో నొకదానియం దున్నది.

4. తన పరిపాలన కడ్డు లేకుండుటకు అశోకుడు అనేకవేల యోధులు గల గొప్ప సైన్యము నొకదానిని యేర్పరిచెను. అతడు వ్యవసాయదారుల లాభ నష్టములను ముఖ్యముగా కనిపెట్టుచుండెడివాడు. పొలములకు నీరు కట్టించుటకు కొందర నుద్యోగస్థులను ప్రత్యేకముగా యేర్పరిచెను. తన రాజ్యమందంతటను మార్గము లేర్పరిచెను. వానిని కాపాడుటకు ప్రత్యేకముగా ఉద్యోగస్థు లుండెడివారు. క్రోసుదూరమున కొక రాయి చొప్పున మార్గమం దంతట రాళ్లను పాతించెను. (క్రోసు అనగా సుమారు ఒకటింపాతిక ఇంగ్లీషు మైలు). “ఆ మార్గముల గుండా పోవువారికి అనేక సదుపాయము లేర్పరిచెను. స్తంభములపై చెక్కించిన శాసనములలో ఒకదానియందు ఇట్లున్నది—‘మనుష్యులకు జంతువులకు నీడనిచ్చుటకు మార్గములయందు మఱ్ఱిచెట్లను పాతించియున్నాను. ప్రతి అరక్రోసునకు ఒక్కొక్క నూతిని త్రవ్వించియున్నాను. సత్రములను కట్టించినాను. మనుష్యులును జంతువులును స్నానము చేయుటకు అచ్చటచ్చట అనేకమైన చెరువులను త్రవ్వించినాను.’’ మరియు అశోకుడు మనుష్యులకు జంతువులకు ఉపయోగించునట్టి మందువేళ్లను చెట్లను దుంపలను పండ్లను ఇతరదేశములనుండి తెప్పించి తన దేశమం దంతటను పాతించెను. దీని నంతను బట్టిచూడగా, అతనికి ప్రజలయం దెంత యనురాగమో, ఒక చోటినుండి మరియొక చోటునకు పోవునప్పు డున్న కష్టములు అత డెంత బాగుగా తెలిసికొనెనో స్పష్టమగుచున్నది.

VII. ధరణికోట

గుంటూరుజిల్లాలో కృష్ణానదియొడ్డున ధరణికోట యను పురాతనపు పట్టణము ఒకటి కలదు. దానిని గురించి మీలో కొందరు వినియుందురు. దాని సమీపముననే ప్రస్తుతము పాడుపడిన అమరావతీపట్టణ ముండెను. అనేక సంవత్సరముల క్రిందట ఈ యమరావతీపట్టణము ఆంధ్రరాజులకు ముఖ్యపట్టణమై యుండెను. ఈ యాంధ్రరాజులు ద్రావిడులు. వారి రాజ్యమందు నివసించియుండిన ప్రజలు ఆంధ్రులన బరగిరి. వారి సంతతివారి కిప్పటికిని అదియే పేరు. ఆంధ్రరాజులు విశాలమైన రాజ్యమును పరిపాలించుచుండిరి. మొట్టమొదట ప్రస్తుతపు గోదావరీ కృష్ణాజిల్లాలు మాత్రమే వారు పరిపాలించుచుండిరి. ఇటీవల పశ్చిమమున నాసికవరకు వారిరాజ్యము విస్తరించినది. మరి కొంతకాలమునకు సింధుదేశముకూడ వారి రాజ్యములో కలిసినది. ఆ రాజ్యములో అనేక పట్టణములును పల్లెలును ఉండెను. ఈ యాంధ్రరాజ్యము అశోకుని సామ్రాజ్యములో నొక భాగమైయుండెను. అప్పటి ఆంధ్రులు బౌద్ధమతస్థులు.

2. ఆ రోజులలో ధరణికోట ఒక పెద్దపట్టణము. అందు సుందరమైన భవనములు ఉండినవి. ఆ భవనములు శిథిలములై యిప్పటికిని ఆ స్థలమందు కనబడును. వీనిలో ముఖ్యమైనది అమరావతీస్థూప మను ఒక ప్రసిద్ధమైన స్థూపము. ఈ స్థూపమును సుమారు నూరు సంవత్సరముల క్రిందట కనిపెట్టిరి. చెన్నపట్టణమున నున్న వస్తుప్రదర్శనశాలలో దాని భాగములు కొన్ని కలవు. అవియన్నియు ప్రత్యేకముగా ఒక గదియందు కనబడును. ఆ కాలమందు శిల్పులు ఎంత చక్కని పని చేయగలిగిరో దానిని చూచిన నీవు తెలుసుకొనగలవు. నీ వందు చూచిన చిత్తరువులు బుద్ధుని కాలములోని కథలను తెలియజేయును. ఆ కాలమందు బుద్ధుని ఒక గొప్ప మతాచార్యునిగా గౌరవించుచుండిరి. అప్పుడు కొందరు మహాత్ములు బుద్ధుని సంబంధమైన వస్తువు నొకదానిని ధరణికోటలో పాతిపెట్టి దానిపైని అనేకకోట్ల రూపాయిలు ఖర్చుపెట్టి ఒక స్థూపమును కట్టించిరి. ఈ స్థూపము అమరావతి యను పల్లెకు దగ్గరగా ఉండుటచే దీనికి అమరావతీ స్థూపము అని పేరువచ్చినది.

3. చక్కని ఈ స్థూపమును కట్టించిన రాజులు మిక్కిలి భాగ్యవంతులై యుండవలెను. ఆ రోజులలో ఆ రాజులు గొప్ప రాజ్యమును పాలించుచుండిరి. వారి రాబడిని ఖర్చుపెట్టి ఇట్టి చిత్రమైన పనులు చేయించుచుండిరి.

4. ఆంధ్ర రాజులలో ఇటీవలివారిని గురించి మనకు విశేషము తెలియదు. వీరిలో ఒకడగు సిముకు డనువాడు బలవంతుడు. అశోకుడు చనిపోయినందువలన తాను స్వతంత్రు డగుటకు తగిన సమయము దొరకిన దనియెంచి సిముకుడు తనంతట తాను పరిపాలనచేయ మొదలుపెట్టెను. వీనితరువాతివా డగు కృష్ణుడు ఇతనికన్నను బలవంతుడు. ఈతడు పశ్చిమము వైపు చాలాదూరమువరకు తన రాజ్యమును పెంచెను. తన రాజధాని తనరాజ్యమునకు నడుమ నుండుట మంచి దనియెంచి ధరణికోటను విడిచి నాసికను ముఖ్యపట్టణముగా చేసికొనెను. ఈ నాసికవద్దనే గోదావరి పుట్టుచున్నది. ఇది బొంబాయిరాజధానిలో ప్రసిద్ధమైన యొక పట్టణము. కృష్ణునకు రెండువందల సంవత్సరముల తరువాత ఆంధ్రరాజులలో ఒకడు మౌర్యుల సింహాసనమునే యాక్రమించెను. ఈ సింహాసనముపైని కూర్చుండియే అశోకుడు పరిపాలనము చేసెను. ఈ రీతిగా ద్రవిడదేశపు రా జొకడు హిందూదేశము నంతను పరిపాలనముచేయుట తటస్థించెను. ఇంతకు ముందు ద్రవిడరాజు లెవ్వరును హిందూదేశము నంతను పరిపాలించియుండలేదు.

5. ఈయన వంశమువా డగు హాలు డను ఒకడు క్రీస్తుశకము తరువాత 68వ సంవత్సరమున పరిపాలనముచేసెను. తాను కవీశ్వరు డగుటచేత అతడు కవీశ్వరులను మిక్కిలి ఆదరించి పోషించుచుండెడివాడు. అతడు సప్తశతక మను ఒక ప్రసిద్ధమైన గ్రంథమును వ్రాసెనట. అందు ఏడువందలు చక్కని పద్యము లున్నవి. ఆయన మంత్రులుకూడ విద్వాంసులు. వారందరు కలిసి బృహత్కథ యను ఒక కథలపుస్తకమును వ్రాసిరి. హిందూదేశమున నున్న కథలపుస్తకము లన్నింటిలో ఇది మిక్కిలి మంచిది. ఆంధ్రరాజుల గొప్పను చూచి వారి చుట్టుపట్ల నున్న రాజులకు వీరియందు ఈర్ష్య కలిగినది. వీరిలో పల్లవవంశపు రాజు లొకరు. యవనులు మరి యొకరు. వీరిరువురి రాజ్యములును ఆంధ్రరాజ్యమునకు పశ్చిమమున నుండెను. నూరుసంవత్సరములవరకును ఆంధ్రరాజులకును వీరికిని అనేక యుద్ధములు జరుగుచుండెడివి. రెండవ పులుమాయి యను ఆంధ్రరాజు కాలమున ఆంధ్రులు తమ రాజ్యములోని పశ్చిమభాగమును ఓడిరి. అతడు తరువాత గోదావరిమండల

ములోని పైటన్ అను పట్టణమును రాజధానిగా చేసుకొనెను. ఆ రాజు క్రీస్తుశకము తరువాత 170వ సంవత్సరమున కాలముచేసెను. అతని తరువాతి రాజులు అతని కన్నను బలహీనులు. మూడవపులుమాయి ఆంధ్రరాజులలో కడపటివాడు. వాని రాజ్యమును పల్లవులు ఆక్రమించుకొనిరి. క్రీస్తుశకము తరువాత 236వ సం॥ నాటికి ఈ పురాతనపు రాజవంశము నశించెను.

VIII. కాంచీపురము-దాని రాజులు

కంచి మీ రెరిగిన పట్టణమే. అది చెన్నపట్టణమునకు దగ్గరనున్న ఒక ప్రసిద్ధమైన స్థలము. యాత్రరోజులలో ఆ పట్టణమునకు అనేకులు పోవుచుందురు. పూర్వమందు అది పల్లవవంశపు రాజులకు ముఖ్యపట్టణము. వారు హిందువులు కారు. హిందూదేశమునకు దగ్గర నున్న పరిష్యాదేశమునుండి వచ్చిరి. పార్సీలుకూడ ఆ దేశమునుండియే వచ్చిరి. ఆ పార్సీలను మీలో చాలామంది ఎరిగియుండవచ్చును.

2. మొట్టమొదట పల్లవులు హిందూదేశముయొక్క పశ్చిమభాగమున నివసించియుండిరి. క్రమక్రమముగా ఆంధ్రుల రాజ్యము నాక్రమించుకొనిరి. వారు వారి ప్రజల మతము నవలంబించిరి. ప్రాచీన పల్లవరాజులలో ఒక డగు శివస్కంధవర్మ 1800 సంవత్సరముల క్రిందటివాడు. వానికి కంచి రాజధాని. వాని రాజ్యము ధరణికోటవరకు వ్యాపించినది. ధరణికోటను పరిపాలించుటకు తన కొక ప్రతినిధిని ఏర్పరచుకొనెను. ఆయన గొప్ప పరిపాలకుడు. అశ్వమేధయాగమును చేసెను. ఈ యాగము విస్తారమైనటువంటి రాజ్యమును జయించినవారే చేయుదురు.


3. శివస్కంధుని తరువాత అనేక సంవత్సరములకు సింహవిష్ణుడు పల్లవులకు రాజయ్యెను. అతడు 1400 సంవత్సరములకు క్రిందటివాడు. అతడొక గొప్ప వీరుడు. పాండ్య-చోళ-కేరళరాజ్యములను జయించుటయే కాక, ఆకాలపు సింహళద్వీపపు రాజునుకూడ అతడు ఓడించెను. అతని యనంతరము అతని కుమారు డగు మొదటి మహేంద్రవర్మ రాజయ్యెను. బాదామి రాజధానిగా గల చాళుక్యవంశపు రాజగు రెండవపులికేశితో ఈ మహేంద్రవర్మ చాలాకాలము పోరాడెను. పులికేశి మహేంద్రవర్మని రాజ్య

ములోని ఉత్తరభాగమును ఆక్రమించి అతనిపై దండెత్తెను. పల్లలూరు అను చోట అతనిని మహేంద్రవర్మ ఓడింపగా పారిపోయెను. కాని మహేంద్రవర్మ వానిని వెంటదరిమి పూర్వము తా నోడిన రాజ్యమును తిరిగి ఆక్రమించుకొనలేదు. ఆరాజ్యము పులికేశికే దక్కెను. పల్లవుల రాజ్యమునకు ఉత్తరమున పులికేశి క్రొత్త రాజ్యమును ఒకదానిని ఏర్పరచి, దానికి తన తమ్ముని రాజును చేసెను. ఇది క్రీస్తుశకము తరువాత సుమారు 632 వ సంవత్సరములో జరిగినది. ఈ క్రొత్తరాజ్యమునకు వేగీపట్టణము రాజధాని. గోదావరిజిల్లాలోని పెద్దవేగి అను గ్రామమునకు సమీపమున ఆ వేగీపట్టణముయొక్క పాడుపడిన కొన్నిభాగములు నేటికిని కనుపించును. మహేంద్రవర్మ మొట్టమొదట జైనమతస్థుడు. జైను లనగా మహావీరుని మతమును అవలంబించినవారు. మహావీరుడు బుద్ధుని కాలము వాడు. బుద్ధునివలె ఇతడు జీవహింస చేయకూడ దని బోధించెను. క్రమముగా జైనమతము దక్షిణహిందూస్థానమునందు వ్యాపించెను. కొన్నిశతాబ్దములవరకు దీనిని రాజులు ప్రజలు కూడ అవలంబించుటచేత నిది ముఖ్యమైన మతములలో నొకటియై యుండెను. దక్షిణహిందూస్థానమునందు మరికొన్ని స్థలములయందుకూడ నేటికిని జైనమతస్థులు అనేకు లున్నారు. పల్లవవంశపు రాజులలో జైనమతమును విడిచి బ్రాహ్మణమతమును అవలంబించినవారిలో మహేంద్రవర్మ యొకడు. శివభక్తు డగు అప్పర్ అనునాయన బోధనవల్ల ఇతడు బ్రాహ్మణమతమును అవలంబించెను. మహేంద్రవర్మ రాతిలో దొలిచిన నాలుగు ఆలయములయందు శివలింగస్థాపనమును చేయించెను. ఒక దేవాలయమందు విష్ణుని స్థాపించి వైష్ణవమతమును ఆదరించెను. వ్యవసాయమునకు ఉపయోగ మగు చెరువులను త్రవ్వించెను. చోళంగివరము అను గ్రామమునకు సమీపమం దున్న మహేంద్రవాడిలో అట్టి చెరువొకటి కలదు. ఈ గ్రామమునకు తన పేరు పెట్టినట్లు మీకు స్పష్టమే కదా.

4. మహేంద్రవర్మ కుమారుడు నరసింహవర్మ. పల్లవవంశ రాజులలో వీనికంటె గొప్పరాజు లేడు. మొట్టమొదట తన చుట్టుపట్ల నున్న చోళ-పాండ్య-కేరళ రాజ్యముల నితడు జయించెను. తరువాత బాదామివద్ద పరిపాలించుచున్న చాళుక్యరాజులు తన వంశమునకు పురాతన శత్రువు లగుటచే వారిపై దండెత్తెను. నరసింహవర్మ వారి ముఖ్యపట్టణ మగు బాదామిని పట్టుకొని పాడుచేసెను. రెండవపులికేశి ముసలివా డగుటచే లోబడవలసివచ్చెను,

నరసింహవర్మ సేనానాయకుడు శ్రీతొండనాయరను శివభక్తుడు అరవభాష యందు వ్రాసిన పెరియపురాణ మను గ్రంథమున వీని చరిత్రము కలదు.

5. మహేంద్రవర్మ యుద్ధములయందు గొప్పవాడు. ఇంతేగాక యుద్ధములు లేనప్పుడు తన రాజ్యమందు గొప్ప పనులను చేయించుచుండెను. చెన్నపట్టణమునకు సమీపమున గల మామల్లపురము (మహాబలిపురము) అను గ్రామమువద్ద రాతియందు దొలిచిన ప్రసిద్ధమైన దేవాలయములను మీ రెరుగుదురు. వీనిని ఆయన చెక్కించి కొన్నిటిలో శివుని, కొన్నిటిలో విష్ణుని స్థాపించెను.



మామల్లపురములోని దేవాలయము

ఈ దేవాలయములు బౌద్ధుల విహారములను పోలియుండును. ద్రావిడులు ఇండ్లు కట్టేరీతికి ఇది ప్రారంభము. అప్పటికి దక్షిణహిందూస్థానమందు కట్టెలతోను, వేగిరము నశించెడు మరికొన్ని వస్తువులతోను ఇండ్లు కట్టుటవాడుక. రాళ్లను దొలిచి దేవాలయములను నిర్మించుట నరసింహవర్మ యొక్కయు వాని తండ్రియొక్కయు కాలముననే ఆరంభమైనది.

6. నరసింహవర్మకాలమున హ్యూయన్‌సాంగు అను చీనాదేశపు బౌద్ధమతస్థుడొకడు ఈ రాజ్యమును చూడవచ్చెను. క్రీ॥ శ॥ త-640 వ సంవత్సరమున అతడు కంచికి వచ్చి చాలకాల మచ్చట నుండెను. ఆయన వ్రాసిన గ్రంథమువలన అప్పుడీదేశము ఇందలి ప్రజలు ఎట్టులుండిరో మనకు విశేషముగా తెలియును. కంచి రాజధానిగా గల దేశమునకు ద్రావిడ మను పే రున్నట్లు ఆయన వ్రాసియున్నాడు. ఆదేశము వేయిమైళ్లు విస్తీర్ణము కలది. భూమి సారవంతమైనది. మిక్కిలి కష్టపడు కాపులు ఆభూమిని సాగుచేయుచుండిరి. ధాన్యములు, పువ్వులు, పండ్లు ఆ దేశమునందు విశేషముగా పండుచుండెను. కంచి ఐదారుమైళ్లు చుట్టుకొలత గల ఒక గొప్ప పట్టణము. బౌద్ధమతమునే చాలామంది అవలంబించియుండిరి. ద్రావిడ రాజ్యమందు అనేక వందల మఠము లుండెను. అందు పది వేలమంది భిక్షువులుండువారు. జైనమతస్థులుకూడ అనేకు లందుండువారు. బ్రాహ్మణమతము మెల్లగా ప్రబలుచుండెను. ఈ మతమువారికి ఈ రాజ్యమున 80 దేవాలయము లుండెడివి. కొద్దికాలములోనే ఈ క్రొత్తమతములను ప్రజలు విడిచిపెట్టి తిరుగ బ్రాహ్మణమతమును అవలంబించిరి. ఇది ఎటుల జరిగెనో ఎవరు సహాయపడిరో మనకు ముందు తెలియగలదు.

7. నరసింహవర్మ కుమారుడు ఒకటవ పరమేశ్వరవర్మ. చాళుక్యవంశపు రాజగు మొదటి విక్రమాదిత్యుడు 655 వ సంవత్సరమున వీనిపై దండెత్తి కంచిని పట్టుకొనెను. కాని పరమేశ్వరవర్మ తన సేనను కూర్చుకొని తన రాజధానినుండి విక్రమాదిత్యుని పారదోలెను. పరమేశ్వరవర్మ, వాని తరువాతి రాజులును విష్ణుభక్తులు వారు కట్టించిన దేవాలయములు నేటికిని కంచిలో నున్నవి. పరమేశ్వరవర్మ మనుమ డగు రెండవపరమేశ్వరవర్మ చనిపోయిన తరువాత, వారసులలో కలహము పుట్టెను. తుదకు నందివర్మ పల్లవమల్లునకు రాజ్యము దక్కెను. పల్లవులకు పురాతన శత్రువు లగు చాళుక్యులు ఈ తరుణమును కనిపెట్టిరి. చాళుక్య రాజులలో రెండవవిక్రమాదిత్యుడు 740-వ సంవత్సరమున కంచిపై దండెత్తి ఆ పట్టణమును పట్టుకొనెను. ఆయన మంచివా డగుటచేత ఆ పట్టణమందున్న విహారములను, దేవాలయములను, పూలతోటలను, మేడలను, పండితులను, తపశ్శాలలను కాపాడి రక్షించెను. ప్రజలయందు మిక్కిలి దయ చూపి ఆ పట్టణము విడిచిపోయెను. నందివర్మ పల్లవవంశపు రాజులలో కడపటివాడు. అతని యనంతరమున

ఆ రాజ్యము క్షీణించి 10 వ శతాబ్దమునాటికి చోళరాజ్యమున కలసెను. ఈ చోళరాజ్యమునుగురించి ముందు మనకు తెలియును.

IX. చోళదేశపు రాజులలో ఘనుడగు కరికాలు

అనేక సంవత్సరములు దక్షిణహిందూస్థానములో కొన్ని భాగములను ముఖ్యముగా మూడు వంశముల రాజులు పరిపాలించుచుండిరి. వీరు చోళులు పాండ్యులు, కేరళులు. ఇప్పటికి ఇరువదిరెండు వందల సంవత్సరముల క్రిందటివాడగు అశోకుడు తాను ప్రకటించిన శాసనములలో వీరిని గురించి వ్రాసియున్నాడు. ఈ కథలో చోళరాజులను గురించికొంత తెలిసికొందము.

2. చోళులు అరవదేశపు రాజులలో నొక తెగవారు. మొదట వీరు దక్షిణపెన్న, కావేరీనదుల మధ్యనున్న దేశము నేలుచుండిరి. ఇటీవల వీరు పాలించిన రాజ్యము మిక్కిలి విస్తీర్ణమైనది. ప్రస్తుతపు చెన్నపురి రాజధాని, మైసూరురాజ్యము, సింహళద్వీపములోని ఉత్తరప్రదేశమును ఆరాజ్యములోని భాగములే. వీరు బర్మాలోని కొంతదేశమును గూడ జయించిరి.

3. చోళదేశమును మొట్టమొదట పాలించిన రాజులలో కరికాలు చోళు డనువాతడు ఒకడు. అతడు గొప్పరాజు. నేటికి రెండువేల సంవత్సరముల క్రిందటివాడైనను అతని పేరిప్పటికిని అరవదేశమందలి ప్రజలు మరవలేదు. అతడు తండ్రి చనిపోయిన తరువాత పుట్టెను. అతడు చిన్నవాడైయుండగ అతని బంధువులు చోళరాజ్యమును తామపహరించుటకు ప్రయత్నించిరి. ఆ పిల్లవానిని విషము మొదలగు సాధనములవలన చంపుటకుగూడ ఆలోచించిరి. కాని అతని అదృష్టమువలన అతని కే యపాయమును కలుగలేదు. అతని యడుగులు కాలి నల్లపడినందున అతనికి కరికాలుచోళుడు, అనగా నల్లని యడుగులు గల చోళుడు అను పేరు వచ్చినది.

4. అతడు చిన్నతనములో కష్టపడినవాడు; కనుక పెద్దవాడైన తరువాత తన ప్రజలను తెలివి తేటలతో పాలన చేయగలిగెను. అరవదేశములోని ప్రజలు నేటికిని అతని పరాక్రమమును గురించియు, సమయస్ఫూర్తిని గురించియు, అనేక కథలను చెప్పుకొనుచుందురు. ఆ కథలలో నొకటి యీ క్రింద చెప్పుచున్నాము. తాను రాజైనతరువాత నొకనాడు కష్టమైన వివాద

మొకటి అతడు పరిష్కరింపవలసివచ్చెను. వృద్ధులైన యాతని మంత్రులకు ఉపాయము తోచలేదు. కాని, చిన్నవాడైన కరికాలునకు నిజము తెలిసినది. అతడు కొంతసేపు సింహాసనమును దిగి నగరులోనికి పోయి, తాను ధరించియున్న బట్టలను విడిచి ముసలిదాని వేషము వేసికొనెను. రాజసభకు మరల రాగా అక్కడ నున్న ఉభయవాదులును అతనికి కానవచ్చిరి. వారి వివాదమును గురించి ఉభయపక్షములవారిని ప్రశ్నలువేసి పరీక్షింప నిజ మతనికి తెలిసినది. అతడు వారియొద్ద సెలవుపుచ్చుకొని వెళ్లిపోయి తిరిగి ఎప్పటివలె తన బట్టకట్టుకొని కొంతసేపటికి వచ్చి మరల సింహాసనము మీద కూర్చుండెను. నిజము తా నెరిగియుండుటచేత ఉభయవాదులకును వృద్ధులైన తన మంత్రులకును సమ్మత మగునట్లు ఆ వివాదము పరిష్కరింపగలిగెను.

5. కరికాలు గొప్ప యోధుడు. యుద్ధములయందు తన సైన్యమును తాను స్వయముగా నడిపించువాడు. తన పొరుగున నున్న ఆధన్ అను చేర దేశపు రాజును యుద్ధమున నోడించి అతని వీపుమీద ప్రాణహానికర మగు పోటు పొడిచెను. తొమ్మండుగురు రాజులు కలిసి తమ సేనలను కూర్చుకొని అతనితో పోరాడి పారిపోయిరి. పిమ్మట అతని అధికారమునకు అడ్డుకలుగలేదు.

6. కరికాలు పరాక్రమమునందేగాక రాజ్య పరిపాలనమునకూడ నేర్పరి. అతడు రాజ్యము ననేకవిధముల బాగుచేసినవాడు. ఆకాలమునందు కావేరీనది పొంగి ప్రజలకు చాల నష్టము కలుగజేయుచుండినది. అందుచేత అతడు రెండు ఒడ్డులలోను ఎత్తైన గట్లు పోయించి, నదిని ఒడ్డులమధ్యనే ప్రవహించునట్లు చేసెను. అంతటినుండియు ప్రజలకును పశువులకును నష్టము కలుగుట మానినది. ఆ యేటియొద్దనున్న భూములకు నీరుపారుటకు తగిన స్థలములలో కాలువలు కూడ త్రవ్వించి కావలసినంతమట్టుకే నీరు పారుటకు తగిన మదుములను కట్టించెను. ప్రజలు భాగ్యవంతులై రాజు చేసిన మంచి పనులను కొనియాడిరి. నాటినుండియు, కావేరియొద్దున చల్లిన యొక్కొక్క గింజకు వేయేసి గింజలు పండు నని వాడుక.

7. కరికాలు రాజధాని ఉరయూరు. అది యిప్పుడు తిరుచినాపల్లి సమీపమున నొక చిన్న పల్లెగా నున్నది. ఆ కాలమునందు అది యొక గొప్పపట్టణము. అదియే చోళరాజులకు చిరకాలము ముఖ్యపట్టణము. తా నంత బాగుచేసిన కావేరీనది సముద్రములో కలియుచోట తన రాజధాని యుండుట మంచి దని యతనికి తోచినది. అట్లు చేసినయెడల తన రాజ్యము

నందు వర్తకము విశేషముగా వృద్ధిపొందు నని అతని యభిప్రాయము. కావున నతడు నదీముఖద్వారమున కావేరిపట్టణము అనుపేర నొక క్రొత్త పురమును కట్టించి తనకు రాజధానిగా చేసుకొనెను. ఈ పట్టణము కావేరీనదియొక్క ఉత్తరపు పాయయొడ్డున నుండునది. ఆకాలమున ఆ నది యిచ్చట ఇప్పటి కంటె మిక్కిలి లోతుగా నుండెను. అంత లోతుగా నుండుటచేతనే ఓడలు ఎక్కువ బరువుతో తెరచాపలను దింపకయే నదిలోనికి రాజాలినవి. రాజు తాను యుద్ధమునందు చెరపట్టినవారిచేత ఆపట్టణమును, దాని చుట్టును కోట యును కట్టించెను. తాను క్రొత్తగా కట్టించుచున్న పట్టణములో పనిచేయు టకు సింహళద్వీపమునుండి పండ్రెండువేలమందిని బలాత్కారముగా పట్టితె చ్చెనట. ఆ గొప్పరాజునకు ఆనగరము తగినది. ఆపట్టణము రెండు భాగములు. సముద్రపు టొడ్డున నున్న భాగములో ఇతరదేశపు వర్తకులును ప్రజలును నివసించియుండిరి. దానికి కొంచెము పడమరగా నున్న భాగమున రాజును ప్రజలును ఉండువారు. ఆ రెండుభాగములకు మధ్యను మైదానము కలదు. ఆస్థలమునందు వరుసతీర్చి పాతిన చెట్ల నీడను సంత సాగుచుండెను. రాజభవ నము దేదీప్యమానముగా ప్రకాశించునది. ఆ కాలపు శిల్పులలో మిక్కిలి నేర్పరు లాభవనమునకు చిత్తరువులుచెక్కి రంగులు వేసిరి. రాజుగారి యుద్యా నవనమునం దున్న నూతులలోని నీరు తోడుటకు యంత్రము లుండెడివి. నీటి యంత్రములు పూల పొదరిండ్లు, కొలకులును అందు గలవు. అతని యుప వనమునందు వేటాడదగిన సమస్తజాతి మృగములును కానవచ్చును. పెద్దపులి ఆరాజునకు చిహ్నమగుటచేత దాని చిత్తరువులు కోటగుమ్మముమీద చెక్కిం చెను. రాజమందిరమునకు చుట్టును జనులు నివసించియుండు వీథులు కలవు. సముద్రపు టొడ్డున వర్తకుల యిండ్లదగ్గర ఓడవర్తకము జరుగుచుండెను. వర్త కులు అనేక దేశములనుండి ఓడలమీద తెచ్చిన సరకు లిచ్చట అమ్ముచుం దురు. ఈ వర్తకులు అనేక భాషలు మాటలాడుచుండిరి. అందులో కొందరు యూరోపుఖండవాసులు. కొద్దికాలములోనే యీ క్రొత్తపట్టణము ప్రసిద్ధికె క్కినది. అట్టి గొప్పరాజు పరిపాలనలో ప్రజలు వృద్ధినొందిరి.

8. కరికాలు చేసిన ఘనకార్యము లింకను కలవు. అవియెల్ల చెప్పు టకు చాలకాలము పట్టును. అతడు పండితులను మిక్కిలి యాదరించువాడు. కవీశ్వరులయెడల గొప్ప యౌదార్యములో నడచుచుండును. ఒక కవీశ్వ రుడు తనతోడి కవీశ్వరుని ఈరాజుసభకు పోవుమని చెప్పునపుడు, అత డా

రాజుసభకు పోయి రాజువలన గౌరవము పొందిన తరువాత [illegible]ర్తిగా తనకు దారిద్ర్య విమోచన మైన దని చెప్పెనట.

9. కరికాలు చాలకాలము పరిపాలించెను. ప్రజలు రాజునందు అను రాగము కలవారై అతని పరిపాలనమునందు ఏ దోషమును లేదనియు, ప్రజల యెడల ప్రేమ, దయారసము రాజునకు గలవనియు వర్ణించిరి. ఆతడు గతించి అనేక శతాబ్దములైనను కరికాలుడు చోళరాజులలో ఘనుడని ప్రజలు నేటికిని అనుకొనుచుందురు. అతని మనుమలలో నొకడు ప్రసిద్ధికెక్కిన కవీ శ్వరుడు. అతడు అఱవభాషలో "శిలప్పదికారం" అను నొక మహాకావ్య మును రచించెను. ఆ గ్రంథము చదివినవారికి కరికాలును గురించియు అతడు పరిపాలనచేసిన కాలమునందు దేశమున జరిగిన అనేక సంగతులను గురించియు విశేషముగా తెలియగలదు.

10. కరికాలునకు తరువాత వచ్చిన రాజులు సమర్థులైన పరిపాల కులు కారు. అతని మనుమని పరిపాలనలో సముద్రము పొంగివచ్చి సొగ సైన ఆ కావేరిపట్టణమును ముంచివేసినది.


X. ఘనత వహించిన రాజరాజు

చోళరాజులలో కరికాలు ఒక్కడే గొప్పరాజు కాడు. ఆయన గతిం చిన వెనుక చోళదేశమును మరికొందరు రాజులు పరిపాలించిరి. వారు తమ వంశమునకు దక్షిణహిందూస్థానములో కీర్తి ప్రతిష్ఠలు వచ్చునట్లు చేసిరి. వారిలో నొకడు రాజరాజచోళుడు. ఆ కాలమున నతడు మిక్కిలి బలవంతు డగుటచే నతనికి ఘనతను వహించిన రాజరాజు అను బిరుదము వచ్చెను.

2. 985 వ సంవత్సరమున ఇతడు సింహాసనమును ఎక్కెను. అతని రాజధాని తంజావూరు. ఆ పట్టణమును మీరు చూచియుండకపోయినను దానిని గురించి మీరు వినియుందురు.

3. అతడు మిక్కిలి జయశాలి యగుటచేత రాజ్యమును చాల విరివి చేసెను. పశ్చిమమున కొల్లం, (క్విలాను, కొడగు, కూర్గు) దేశములును, దక్షిణ మున కన్యాకుమారి యగ్రమును, సింహళద్వీపములో కొంతభాగమును, తూ ర్పున సముద్రమును ఉత్తరమున (ఓఢ్ర ఒరిస్సా) దేశమును అతని రాజ్యమునకు

హద్దులు. పాండ్యులు, చేరులు, మైసూరు దేశపు గంగవంశపు రాజులు, ప్రస్తుతపు బళ్లారి పట్టణము చుట్టునుండు రాజ్యమును పరిపాలనముచేయు నోలం



తంజావూరులోని దేవాలయము

బులు మొదలగు తన చుట్టుపట్టుల నున్న రాజులను అనేక యుద్ధములలో

ఈ రాజరాజు ఓడించెను. వేగీ పట్టణపు చళుక్య పల్లవులను జయించి ఆక్రమించిన రాజ్యమును ఈతడు 999 వ సంవత్సరమున పట్టుకొనెను. మరి మూడు సంవత్సరముల తర్వాతను అనగా 1002 వ సంవత్సరమున క్వీలానును, కళింగదేశమును, సింహళద్వీపమును ఈతడు తన రాజ్యములో కలుపుకొనెను. 1006-7 సంవత్సరములలో బాదామి చళుక్యులను ఇతడు ఓడించెను. అప్పుడు జరిగిన యుద్ధము మిక్కిలి భయంకరమైనది. తొమ్మిది లక్షల మంది సైన్యముతో రాజరాజు ఈ దేశముపై దండెత్తెను. సైనికులు ఈ దేశము నంతను దోచుకొని మగవారిని, ఆడువారిని, పిల్లలను దయమాలి చంపిరి. 1018 వ సంవత్సరమున అరేబియాసముద్రములోని లక్షదీవులు, మాలదీవులు అను చిన్న చిన్న దీవులను జయించెను.

4. రాజరాజు జయించిన దేశములనుపట్టియే ఈతడు గొప్పవాడనక తీరదని మీకు స్పష్టమగుచున్నది. ఇతడనేక దేవాలయములను కట్టించెను. ప్రజా పరిపాలనమునందు మిక్కిలి నేర్పరి. తంజావూరు నందున్న ప్రసిద్ధికెక్కిన చక్కని దేవాలయమును గురించి మీరు వినియుందురు. అది రాజరాజు కట్టించినది. ఆ దేవాలయము దక్షిణహిందూస్థానమం దున్న దేవాలయము లన్నిటికంటెను మిక్కిలి చక్కనిది. దాని సొగసును చూచి పూర్వకాలమం దితర రాజులు మరికొన్ని స్థలములలో దానిని పోలిన దేవాలయములను కట్టించిరి. తంజావూరులో తాను కట్టించిన దేవాలయపు గోడల మీద తాను పొందిన జయములను తెలిపెడు శాసనముల నితడు చెక్కించెను. ఈ శాసనములను పట్టి రాజరాజును గురించియు, అతడు పాలించిన రాజ్యమును గురించియు మన కనేక సంగతులు తెలియుచున్నవి. అతడు రాజ్యమును పరగణాలుగ విభాగించి వానిని పరిపాలించుటకు ప్రతినిధుల నేర్పరిచెను. ప్రతి పరగణా



రాజరాజచోడుని బంగరునాణెము

లోను జిల్లాల నేర్పరచి, జిల్లా కొకొక్క యుద్యోగిని నియమించెను. ప్రతి జిల్లాలోను అనేక గ్రామము లుండునవి. ఏగ్రామమువారు ఆగ్రామమున కొక సభ నేర్పరిచికొని ఆ సభ పాలించే పరిపాలన చేయించుకొనుచుండిరి. ఈ సభలో

కొందరు ఆ గ్రామపు చెరువులను భద్రపరచుచుందురు. మరికొందరు తోటలను కాపాడుచుందురు. మరికొందరు వివాదములను తీర్మానించుచుందురు. వారందరు తమతమ పనులను క్రమముగా చేయుచున్నది లేనిది కనిపెట్టుటకు ఆ సభలో మరికొందరు ఏర్పడియుందురు. మిగిలిన సభవారు సాలు పొడుగునను పనిచేయుచుందురు. వారుమాత్రము సంవత్సరమున కొక పర్యాయము పరీక్షించుచుందురు. రాజరాజు ఈ సభలను వృద్ధిచేసి తమతమ పనులను క్రమముగా చేయునట్టి ఏర్పాటులను చేసెను.


5. ఈతడు నీటి యాధారములను వృద్ధిచేసి తన రాజ్యమున నుండు ప్రజలను భాగ్యవంతులనుగా చేసెను. తంజావూరున ప్రసిద్ధికెక్కిన ఆనకట్టును ఈతడే కట్టించియుండవచ్చును. రైతుల భూములకు క్రమముగా నీరు పారునటుల కాలువలను త్రవ్వించెను. ఈ రీతిని వ్యవసాయదారులు వర్ష సాహాయ్యము లేకపోయినను పంటలు పండించుకొనునటుల నేర్పాటు చేసెను. తాను వారికి చేసిన మేలులకు తగిన ప్రతిఫలమును పుచ్చుకొనుచుండెను. ఈతడు భూములను కొలిపించి ఆ కొలతప్రకారము రైతుల యొద్ద సిస్తు పుచ్చుకొనుచుండెను. రాజరాజు 28 సంవత్సరములు పరిపాలనము చేసెను. ఇటీవలి చోళవంశపు రాజుల చరిత్రలో రాజరాజు పరిపాలించిన కాలమె మంచిది. ఈతని తరువాత 100 సంవత్సరములవరకు దక్షిణహిందూస్థానమందు చోళరాజులు నిరాటంకముగ పరిపాలించుచుండిరి.

XI. మధుర; దాని పరిపాలకులు

రామేశ్వర మను గొప్ప యాత్రస్థలమునకు పోవుమార్గములో నున్న మధుర యను పట్టణమును గురించి మీలో చాలామంది వినియున్నారు. రెండు వేల సంవత్సరముల క్రిందట నది ఒక వంశపు రాజులకు ముఖ్యపట్టణము. ఆ రాజులు మన మహా భారతమందు చదువు పాండవులవంశము వారు; కనుకనే మధురాపట్టణపు పాండ్యరాజు లని వారికి పేరువచ్చినది.

2. ఆ రోజులలో మధురరాజ్యము ప్రస్తుతపు మధుర తిరునల్వేలి జిల్లాలుమాత్రమే. అప్పటి మధురాపట్టణము సముద్రమునకు దగ్గరగా నుండు


నది. అశోకుని కాలమునందు పాండ్యరాజుల కిదియే ముఖ్యపట్టణము. ఇటీవల ఆపట్టణము సముద్రములో మునిగిపోయినందున అచ్చటి ప్రజలు ప్రస్తుతపు మధురాపట్టణమునకు ఆగ్నేయదిక్కుగా ఒక పట్టణము కట్టుకొనిరి. అచ్చట ఆ పాతపట్టణముయొక్క పాడుపడిన గోడలు మొదలగునవి నేటికిని కనబడును. ఆ పట్టణమునకు నాలుగు ద్వారము లుండినవి. ఆ ద్వారములపైని ఎత్తైన గోపురములు కలవు. దళమైన రాతిగోడయును, దాని చుట్టు లోతైన కందకమును ఉండెడివి. ఆ కందకము చుట్టు ముళ్లతుప్పలు దట్టముగా నుండెను. ప్రస్తుతము తిరునల్వేలి జిల్లాలో నొక చిన్నపట్టణ మగు కొర్కై యనునది ఆ మధురాపట్టణమునకు ముఖ్యమైన రేవుస్థలము. ఒకటి రెండవ శతాబ్దములనాటి గ్రీకులు ఈ రెండు మధురా పట్టణములను గురించి వ్రాసియున్నారు. ఆ కాలమందు మధురాపట్టణమునకును ఇతర దేశములకును విశేషముగా వర్తకము జరుగుచుండెను యూరపు ఖండములోని రోము పట్టణమునకును మధురకును వ్యాపార ముండెడిది. యూరోపు ఖండములో ఈ పట్టణమునకు విశేష వర్తక ముండుటచేత రోమను వర్తకు లనేకులు ఈ పట్టణమందు సంవత్సరమంతయు నివసించియుండెడివారు. ఆ స్థలమందు దొరకిన రోమను నాణెములను బట్టి యిది స్పష్టము. కొన్ని సంవత్సరముల క్రిందట మధురలో దొరకిన రోమను నాణె మొకటి యిందు చూపియున్నాము. ఒకటవ శతాబ్దమున రోము రాజ్యమును అగస్టస్ అను చక్రవర్తి పరిపాలించుచుండెను. వానితో స్నేహముచేయుటకు అప్పటి పాండ్యరాజు రాయబారము పంపినట్లు చెప్పుదురు. పాండ్యవంశపు రాజులు అనేకులు మధురయందు పరిపాలనచేసిరి. కాని వారిని గురించి మనకు విశేషము తెలియదు.



పాండ్యుల నాణెము

3. ఈ రాజులలో నెడుమారు డను నత డొకడు. ఇతడు సుమారు 1300 సం॥ క్రిందటివాడు. చోళవంశపు రాజు కుమార్తెను పెండ్లాడెను. జైనమతస్థుడు. ఈతని భార్య శివభక్తురాలు; కనుక తన పెనిమిటిని జైనమతమును విడిచిపెట్టుమని బోధించెను. అప్పుడు మధురలో జైనులు చాలామంది యుండెడివారు. ఈయన మంత్రులు జైనులు. ఆదేశపు ప్రజలలో

చాలమంది జైనులు. కొందరు బౌద్ధమతస్థులుగానుండిరి రాజు భార్య తన పెనిమిటిచేత జైనమతమును విడిచిపెట్టించుటకు శక్తివంచన లేక ప్రయత్నించినది కాని కార్యము లేకపోయినది. తరువాత ఆమె తిరుజ్ఞాన సంబంధర్ అను గొప్పజ్ఞాని యున్నట్లు వినెను. ఆయన చిదంబరము దగ్గర నున్న షియాలి గ్రామ కాపురస్థుడగు ఒక బ్రాహ్మణుడు. ఆశుకవిత్వము చెప్పగల వాడు. మధురమైన కంఠము గలవాడు. మంచి శివభక్తుడు. శివుని చరిత్రలు అందరికీ తెలియునట్లు సులభ శైలిలో పాడుచుండెను. అతని శిష్యు డొకడు వెనుక



మధురలోని క్రొత్తమండపము

శ్రుతి వేయుచుండును. వారి చుట్టును ప్రజలు మూగుచుందురు. వారిని ఒక గ్రామము నుండి మరియొక గ్రామమునకు తీసుకొనిపోవుచుండిరి. ఈ రీతిగా ఒకచోటునుండి మరియొకచోటునకు పోవుచు వారు చూచిన దేవాలయములను గురించియు దేవతలను గురించియు పాడుచుందురు. ఇట్లు వారి ఖ్యాతి అంతటను వ్యాపించెను. మధుర రాణీగారు వారి కీర్తి విని వర్తమానము పంపిరి. ఆయన వచ్చి జైనులతో శాస్త్రవాదము చేసి వారిని ఓడించెను. అందుపైని

రాజు శివమతస్థుడయ్యెను. రాణి పరమానందమును పొంది అతనిని విశేషముగా గౌరవించెను. ఇందువలన అతని కీర్తి హెచ్చెను.

4. తరువాత 300 సంవత్సరములకు చోళరాజగు రాజరాజు పాండ్యరాష్ట్రమును జయించెను. అప్పటినుండి పాండ్యరాజ్యము రాజరాజపాండ్యనాడు అను పేర చోళరాష్ట్రములో నొక భాగమాయెను. మరి రెండువందల సంవత్సరములనాడు చోళులను పారదోలి పాండ్యరాజులు తిరుగ తమరాజ్యము నాక్రమించుకొనిరి.

5. 13 వ శతాబ్దము ప్రారంభమున యూరోపుఖండమందలి వెనీస్ పట్టణ నివాసి యగు మార్కోపోలో యను యాత్రికుడు మధురాపట్టణమును చూడవచ్చెను. చీనాదేశపు చక్రవర్తి యగు కూబ్లేఖానుని రాజసభలో ఇతడుండువాడు. ఆనాటి పాండ్యరాష్ట్రమును గురించి ఈయన వ్రాసిన గ్రంథములవలన మనకు విశేషముగా తెలియును. క్విలానునుంచి నెల్లూరువరకు ఈ రాజ్యము వ్యాపించియుండెననియు, లోకములోనెల్ల ఇంత చక్కని ప్రసిద్ధ రాష్ట్రము లేదనియు ఆయన వ్రాసెను. 1286 వ సంవత్సరమున పాండ్య రాజు కూబ్లేఖానునకు రాయబార మంపెను. తిరునల్వేలిజిల్లాలోని పాతకాయల్ అను ప్రస్తుతపు కాయల్ మునురకు అప్పటిలో ముఖ్యమైన రేవు. అది తామ్రపర్ణీ ముఖద్వారమం దున్నది. అచ్చట ఓడవర్తకము విశేషముగా జరుగుచుండెను. అట్టి వ్యాపారమువలన పాండ్యరాజులకు విశేష లాభము వచ్చుటచే వారు వర్తకమును వృద్ధిచేయుచుండిరి. కనుకనే పాండ్యరాజులు ఏష్యాఖండమందు ప్రసిద్ధులైరి.

XII. పూర్వకాలపు ప్రజలు

వేయి సంవత్సరముల క్రిందట దక్షిణహిందూస్థానమందలి ప్రజలు ప్రస్తుతము మన మున్నట్లు ఉండలేదు.

2. పట్టణముల చుట్టు మిక్కిలి ఎత్తైన దళసరి గోడలు ఉండుటచే శత్రువులు చొర నసాధ్యమైయుండెను. ప్రతిగోడకు నడుమ చక్కని ద్వారముండెను. ఆ ద్వారమునుండి ప్రజలు రాకపోకలు చేయుచుందురు. అట్టి కోటలలో ప్రజలు రెండుచోట్ల వేర్వేరుగా ఇండ్లు కట్టుకొని జీవించుచుండిరి. ఈ రెండుభాగముల మధ్యను బయలుస్థలముండును. అందు చెట్లుగలవు.

ఈ చెట్లనీడల దుకాణములుండును. ఇచ్చట ప్రతిదినము ప్రజలు కావలసిన వస్తువులు కొనుక్కొనుచుందురు. ఈభాగములో ఒకదానియందు రాజును సామంతులును నివసించియుందురు. ఇందు రాజవీథి, రథవీథి, బజారువీథి ముఖ్యమైనవీథులు. రాజవీథియందు రాజభవనమును, దానిప్రక్కనే అనుచరులుండు గదులును ఉండును. రథవీథి యనగా ఉత్సవ దినములలో రథము పోవు వీథి. బజారువీథిలో వర్తకుల దుకాణములుండును. రాజభవనము గొప్పదై పెక్కురంగులుగలిగి అలంకారములతో చూచుట కింపైనది. సామంతుల యిండ్లు ఇటికలతో కట్టి సున్నపుపూతగలిగిన పెంకుటిండ్లు. లేడికన్నులను బోలిన చిన్న కిటికీల ద్వారా ఆ యిండ్లలోనికి వెలుగు గాలి వచ్చుచుండును. బీదవారి యిండ్లు మంటిగోడలతోను, గడ్డితోగాని, కొబ్బరాకులతో గాని, తాటాకులతోగాని వేసిన కప్పుగలిగి యుండును. రెండవభాగమందు శిల్పులు, ఆపట్టణమున వర్తకముకొరకు వచ్చిన ఇతర దేశస్థులు నివసించియుందురు. దక్షిణహిందూస్థానమందలి రాజ్యము లన్నిటిలో రాజు సర్వాధికారి. ఐనను తనకు తోచినటుల చేయుటలేదు. తండ్రి పిల్లలను ప్రేమించునట్లు తన ప్రజలను ప్రేమించుచుండును. అన్నివర్ణములలోను ముఖ్యులు కలసి ఒక సభగా ఏర్పడియుందురు. ప్రజల మంచిచెడ్డలను గురించి రాజు వీరి సలహా తీసుకొనును. రాజుచుట్టును అనుచరు లుందురు. బంగారముతోచేసి రత్నములు చెక్కిన ఆదోకుగావుండు ఎత్తైన కిరీటమును ధరించును. ఆయన సింహాసనముపై కూర్చున్నప్పుడు ముత్యములతో అలంకరించిన చక్కని గొడుగు పట్టుదురు. సాధారణముగా ఏనుగుపై గాని, గుఱ్ఱముపై గాని, ఏనుగుల రథముపై గాని సవారిచేయుచుండును. ఉదయమున సాయంకాలమున రాజభవనము వద్ద భేరీలు వాయించుచుందురు. ఇసుక గడియారమును చూచి గంటలు తెలుపుటకు కొందరు ఏర్పడియుందురు. దర్బారు జరుగునప్పుడు రాజుతో కూడ రాణి సింహాసనముపై కూర్చుండును. రాణికి వేరుగా గదులును పరిచారకులును ఉందురు. రాజు ప్రజలతో కలసిమెలసియుండును. ఉత్సవములు ఆయన చేయించును. కరవుచేతను, రోగములచేతను ప్రజలు బాధపడునప్పుడు ఆ బాధలను నివారణముచేయుటకు తాను మొట్టమొదట బలుల నిచ్చి తపస్సుచేయును. రాజు నెడల ప్రజలకు మిక్కిలి అనురాగము. ఆయన యొకాడి దేశమును విడిచి పోయినప్పుడు ప్రజలుకూడ అతనితో పోయి ఆయన క్రొత్తగా ఏర్పరచుకొనిన రాజ్యమందు నివసింతురు. పండుగులయందు, దేవాలయ

ములలోను తమతమ యిండ్లను తమ రాజునకు జయము, చిరాయువు కలుగునటుల ప్రజలు దైవప్రార్థనము చేయుచుందురు.

3. బ్రాహ్మణులు ఆర్యులు. వారు వేరే తెగగా ఉండువారు. వారే రాజునకు నమ్మకమైనమంత్రులు. ద్రావిడులకు వర్ణవిచక్షణ లేదు. వృత్తులనుబట్టి భేదముండునది. త్రికాలజ్ఞులైన అరివారు, నేలఖామందులైన వెల్లాలరు, గొఱ్ఱెలను కాచు అయ్యియర్లు, వేటాడు వేడువర్లు ఉత్తమజాతులు. బంగారు పనివాండ్రు, వడ్రంగులు, కుమ్మరులును, పాటకపుజాతులు-వీరు ప్రజలకు అనేకవిధముల ఉపయోగించుచుందురు. పడయాచులు సిపాయిలు. వెలయార్లు అను వారి వృత్తి చేపలుపట్టుట. పులయార్ల వృత్తి వీథు లూడ్చుట. ఉత్తమజాతులు వీథివెంట నడచునపుడు నీచజాతులవారు దూరముగా తొలగిపోదురు.

4. ఆకాలమునందు మగవారు ఒంటినిండ బట్టకట్టుకొను అలవాటు లేదు. బట్టకట్టు స్థితినిబట్టి వేరు వేరుగ ఉండును. సామాన్యసంసారులు మోకాళ్లుదిగియుండునటుల మొలచుట్టు ఒక బట్టను కట్టుకొని, తలకు మరియొక చిన్నబట్టను చుట్టుకొందురు. వారు తలవెంట్రుకలను పెంచి సిగవేసుకొను వారు. బ్రాహ్మణులు బుఱ్ఱనంతను గీయించుకొని తలనడుమ కొంచెము వెంట్రుక లుంచుకొనువారు. రాజద్వారమువద్దను, వీథులలోను పహారానిచ్చు సిపాయిలు చొక్కాయిలను తొడుగుకొందురు. ఆడువారు మొలదిగువ నొకబట్ట కట్టుకొందురు. వారికి నగలయందు హారములయందు మిక్కిలిప్రీతి. తలదువ్వుకొను నప్పుడు మగవారు ఆడువారు కూడ వాసననూనెల వాడుకచేయుచుందురు. స్త్రీలకు రాణివాసములేదు. రాణీగారు మొదలు అందరు స్త్రీలును దేవాలయములకు పోదురు. కొందరు స్త్రీలు దుకాణములు వేయుదురు. కొందరు ఇంటింట తిరిగి వస్తువుల నమ్ముదురు. మరికొందరు దాసీలుగా నుందురు. పల్లెటూళ్లలో స్త్రీలు వ్యవసాయపుపని చేయుచుందురు.

5. ఆకాలపు ప్రజలు సాధారణమైన ఆహారముతో సంతుష్టిపొందువారు. అన్నము ముఖ్యమైన ఆహారము. పాలు వెన్న తేనె కూడ భుజింతురు. బ్రాహ్మణులకు మంచియన్నము ఊరగాయలు ప్రీతి. వెల్లాలరులకు పనసకాయ, అరటికాయ, కొబ్బరికాయ నీరు ఇష్టము. జాలరులు అన్నము, వేచినచేపలు తిందురు. గొల్లలు జొన్నలు, చిక్కుడుగింజలు, గంటెలును పాలలో నుడికించి తిందురు. వేటకాండ్రు ఎఱ్ఱని మోటు అన్నమును, ఉడుము మాంసమును భక్షింతురు. అప్పటివారికి త్రాగు అలవాటును కలదు. బీదవారు కల్లు త్రాగు

దురు. భాగ్యవంతులు అన్నములోనుండి దించిన సారాయిలో వాసన ద్రవ్యములు కలిపి సేవింతురు. రాజులు, గ్రీకు చక్రవర్తులు తమ దేశమునుండి తెచ్చిన చల్లదనమును సువాసనయు గల సారాయిని పుచ్చుకొందురు.

6. ఆకాలపు ప్రజలకు నాట్యముచేయుట ప్రీతి. ఆర్యు లొకరీతిని, ద్రావిడులు మరియొకరీతిని నాట్యమాడుచుందురు. ఆకాలపు కవీశ్వరులు మంచి కావ్యములను వ్రాసిరి. అందులో కొన్ని ఇప్పటికిని ఉన్నవి. ఆగ్రంథములు ఆకాలపు స్థితిగతులను బాగుగ తెలియచేయును. పిగిలిపిట్టలను దెబ్బలాడించుట - సంగీత సభలను చేయుట - మతసంబంధమైన యుత్సవములను చేయుట అప్పటి ప్రజలకు మిక్కిలి యిష్టము. స్త్రీలకు చిలుకలయందు మక్కువ. మాటలాడుట పాడుట చిలుకలకు వారు నేర్పువారు. సొగటాలనాడుచుందురు. ఉయ్యేలల నూగువారు. నాటకముల నాడుట వారి కోరిక. నాటకములాడుటను నేర్చుకొనిన వేషకత్తెలు రాజుల జయములను దేవతల గొప్పను తెలిపెడు కథలను ప్రదర్శించుచుందురు. కవులు, గాయకులు పాడు పాటలను ప్రజలు వినుచుందురు.

7. ఆకాలమున యుద్ధములు మెండు. యోధులే దెబ్బలాడుచుందురు గాని స్త్రీలు బాలురు ముసలివారు మున్నగువారి జోలికిపోరు. వ్యవసాయదారులను బాధించుట దోషమని వారి యభిప్రాయము. చెట్లు కొట్టివేయుట శత్రువుల దేశమును కాల్చుట లేదు. ఏనుగులను గుఱ్ఱములను యుద్ధమందుపయోగించునటుల తయారుచేయుచుందురు. యుద్ధమునకు సిద్ధమైనపుడు సేనలో ముందర యేనుగులును, వానివెనుక రథములును గుఱ్ఱపురౌతులును, వానివెనుక పదాతులును ఉందురు. సేనానాయకులు ఏనుగులపైని రథములపైని కూర్చుందురు. వీరు సాధారణముగా రాజకుమారులు. కవచములను తొడుగుకొని బల్లెములను కత్తులను బంగారు అలంకారములు గల డాలులను పట్టుకొనువారు. పదాతులు గొడ్డుతోలుతో చేసిన డాలును ఎడమచేతితో పట్టుకొని బల్లెమును గాని గండ్రగొడ్డలిని గాని కుడిచేతితో పట్టుకొందురు. విలుకాండ్రు పొడుగాటి ధనుస్సులను ఎడమచేతిలో ధరింతురు. వారి వీపున అమ్ములపొదులు వ్రేలాడుచుండును. ఏనుగులను చంపుటను గాని, కదలకుండచేయుటకు గాని వారు గొప్పగా నెంతురు. యుద్ధభూమినుండి పారిపోవుట గాని వెన్నునదెబ్బతినుట గాని సిగ్గనుకొందురు. దేవతల దయ లేనిదే యుద్ధమున చావు రాదని వారి యభిప్రాయము.

౮. ఆ నాటి ప్రజలు ఎట్లు జీవించుచుండిరో నీ కిప్పుడు బాగుగ తెలిసినది. వారి యోగ్యతను గురించి 1300 సంవత్సరముల క్రిందట అన్యదేశస్థుడొకడు వ్రాసిన యంశములను ఈ దిగువను వ్రాయుచున్నాము.


9. "ప్రజలు ధైర్యశాలులు. సత్యమందు వారికి మిక్కిలి గురుతు ? పెద్దమనుష్యులు. విద్వాంసులయెడల వారికి ఎంతయు గౌరవము" ఆ ప్రజల సంతతివార మగు మనము ఈ యన్యదేశీయుడు వ్రాసిన సంగతులను చూచి అతిశయపడవలసినదే.

XIII. దక్షిణ హిందూదేశపు సాధువులు

1-వ భాగము.

క్రిందటి కథలో పూర్వకాలపు ప్రజలను గురించి మనము కొంత తెలిసికొంటిమి. ఈకథలో వారి మతమును గూర్చికొంత తెలిసికొందుము. అశోకుని కాలమున దక్షిణహిందూస్థానమున చాలామంది బౌద్ధమతస్థులు, కొందరు జైనమతస్థులు కూడ కలరు. అశోకుడు పంపిన బౌద్ధమత బోధకులును, జైనాచార్యులును దక్షిణహిందూరాజ్యములలో వారి మతమును బోధించుచుండిరి. వారికి దేవతాప్రార్థన చేయుస్థలము లేర్పడియుండెను. బౌద్ధమతస్థులు ప్రార్థనచేయు స్థలమునకు స్తూప మని పేరు. బుద్ధుని సంబంధమైన వస్తువు నేదైన పాతిపెట్టిన స్థలమునకు గాని, బుద్ధునితోను బుద్ధుని మతముతోను సంబంధించిన యొక స్థలమునకు గాని స్తూప మని పేరు. అట్టి స్తూపమొకటి అమరావతియొద్ద ఉండునది. మరియొకటి విశాఖపట్టణమునకు సమీపముననున్న అనకాపల్లిలో నగపడినది. ఈ మతబోధకులు మఠములలో జీవించువారు. అట్టి మఠములకు విహారము లని పేరు. దక్షిణహిందూస్థానమున ఆ కాలములో అనేక వేలమంది మతబోధకు లుండువారు. వారు అనేకవందల విహారములలో నివసించువారు. ఆంధ్రరాజులలో కొందరు బౌద్ధమతస్థులు. జైనాచార్యుల నివాసస్థలములు సాధారణముగా పర్వతశిఖరములు. వారు ఒంటరిగా గుహలలో నివసించుచు, సుఖమన్నది యెరుగక ఉందురు. చక్కని యడవులు, నదులు, కొండలు గల ప్రదేశములయందుండుట వారి కిష్టము.

వారి నివాసస్థానము లగు గుహ లనేకములు ఇటీవల నగపడినవి. జైనులకు వేరు దేవాలయము లుండెడివి. పూర్వకాలపు రాజులు కొందరు జైనమతస్థులు. అందులో కొందరు గొప్ప కవీశ్వరులు, వారిలో తిరువళ్లువ రొకరు. ఈతని గురించి మనకు ముందు తెలియును.



చిదంబరములోని దేవాలయము

2. కొందరు బౌద్ధ సన్న్యాసులు, జైనాచార్యులవలె గుహలలో జీవించువారు. వీరుగాక ఆదేశమున బ్రాహ్మణులుకూడ ననేకులుండిరి. వీరిలో కొందరు శైవులు, కొందరు వైష్ణవులు, కొందరు సన్న్యాసులు, కొందరు మతబోధకులు. సన్న్యాసులు ఏకాకులై దేశమంతట తిరుగుచు బ్రాహ్మణమతమును బోధించుచుండిరి. చోళ, కేరళ, పాండ్యదేశపు రాజులు బ్రాహ్మణమతస్థులు. పల్లవవంశపు రాజులును ఈ మతస్థులే; కాని వారివారి యభిప్రాయములనుబట్టి కొందరు శైవులు కొందరు వైష్ణవులుగానుండిరి. దేశమందంతటను అనేక దేవళము లుండునవి. చిదంబరము, మధుర, తిరుక్కాళి

శ్రమము, మైలాపూరు, తంజావూరు, శ్రీరంగము అను చోట్లలో నున్న దేవాలయములు మిక్కిలి ప్రసిద్ధమైనవి. వీనిలో కొన్ని శివాలయములు, కొన్ని విష్ణుమందిరములు. ఈ దేవాలయములలో దేవోత్సవము లనేకములు జరుగుచుండును. ఆ యుత్సవములను జూచుటకు అనేకులు వచ్చుచుందురు. తిరునాళ్లు, ఉత్సవములుకూడ జరుగుచుండును. చిరకాలమునుండి రాకపోకలు లేని స్నేహితులు, బంధువులు అచ్చట కలసికొని వారివారి పూర్వపు స్థితిగతులను గురించి మాట్లాడుకొనుచుందురు. కొన్ని సంవత్సరము లైనతరువాత ఈ రెండుమూడు మతములను బోధించువారలకు వివాదము పుట్టెను. వారిని చూచి వారి మతముల ననుసరించువారలలోకూడ కలహము లుదయించెను. అందుపైని శాస్త్రిచర్చలు జరిగెను. అందువల్ల కోపము లధికములై ఒకరి నొకరు కొట్టుకొనువారు. రాజులుకూడ పక్షములను పూని ఈ వివాదములలో దిగ నారంభించిరి. ఒకప్పుడు రాజులు మతమును మార్చుకొని ఇతర మతస్థులను బాధించుటయు కలదు. కాని యిది దక్షిణహిందూస్థానమందు మిక్కిలి యరుదు. రాజులు సామాన్యముగా అన్యమతద్వేషులు గాకపోవుటచే ప్రజలే మతములలో నున్నను బాధించువారు కారు. అన్నిమతములవారికిని దేవాలయముల కట్టించి ధనసాహాయ్యము చేయుచుండెడివారు.

XIV. దక్షిణ హిందూదేశపు సంధువులు

2-వ భాగము.

కాలక్రమమున బ్రాహ్మణమతమునకు బల మెక్కుడయ్యెను. అశోకుని సామ్రాజ్యము నశించిన తరువాత బౌద్ధమతమునకు రాజావలంబనము తగ్గినది. ఆంధ్రరాజులు బౌద్ధ మతావలంబకులు. పల్లవులును బౌద్ధ మతావలంబకులే గాని వారికి బ్రాహ్మణమతమం దాదరము ఎక్కువ. పల్లవరాజులలో నొకడగు మహేంద్రవర్మ, జైనమతమును విడచి శైవమతము నవలంబించిన టుల మనము చదివియుంటిమి. ఆతని కుమారుడు నరసింహవర్మ విష్ణుభక్తుడు. నరసింహవర్మని మనుమడు, అతని మనుమలుకూడ విష్ణుభక్తులే. వీరు కంచిలో ననేక విష్ణుదేవాలయములు కట్టించిరి. ఈరీతిగా ఈ వంశపురాజులు బ్రాహ్మణమతమును మరల వృద్ధిచేసి దేవళములను కట్టించి, అచ్చట చాల ఉత్సవముల

ను చేయించి ప్రజలకు బ్రాహ్మణ మతమునం దిష్టము పుట్టించిరి. ఈ దేవళములలో మహాభారతమును చదివి అర్థమును చెప్పుచుండెడివారు. గొప్ప మతోద్ధారకులు కొందరు బయలుదేరి పురాణ పఠనములను వృద్ధిచేసి క్రొత్తగా వచ్చిన బౌద్ధమతమును జైనమతమును తమదేశమునుండి పోవు నటుల చేసిరి. అరవదేశము నందుండు శైవ మతోద్ధారకులలో ప్రసిద్ధులగు మాణిక్యవాచకులు, అప్పరు, తిరుజ్ఞానసంబంధరు, సుందరులు అను వీరందరు పల్లవరాజులనాటివారు.

2. వీరిలో మాణిక్యవాచకులు బౌద్ధమతము ఖండించినవారిలో మొట్టమొదటివారు. అతడు 7వ శతాబ్దమునాటివాడు. మధురకు చెంత నున్న తిరువడవూరు అను గ్రామములో పుట్టెను. కనుక ఈతడు పాండ్యదేశస్థుడు. ఇతడు పాండ్య రాజునొద్ద మంత్రిగ నుండెను. మిక్కిలి శివభక్తు డగుటచే తన మంత్రిపదమును విడుచుకొని సన్న్యసించెను. దివ్య క్షేత్రములకు పోయి వానిని వర్ణించి పాడుచు తుదకు చిదంబరము చేరెను. అతడు నిజముగా భగవంతుని ఎరుగ తలచినవాడు. చిదంబరమున జరిగిన శాస్త్రిచర్చలో అతడు సింహళ ద్వీపమునుండి వచ్చిన బౌద్ధులను ఓడించెను. అందుపైని ఆ దేశపు రాజును అతని కూతురును శైవమతము నవలంబించిరి. దైవమొక్కడే అనియు, మనుష్యులను తనకు శిష్యులనుగా చేసికొనుటకు తాను భూమిమీద నవతరించె ననియు, ఆత్మ నిత్య మనియు. మాణిక్యవాచకు లందరకు బోధించుచుండిరి. ఇది బౌద్ధమత విరుద్ధము. అనేకులు అతని మతము నవలంబించిరి. తిరువాచకములను అతడు చేసిన కీర్తనలను అందరు ఇండ్లలోను, దేవాలయములలోను భక్తితో పాడుచుండెడివారు. ఇప్పటికిని ఆ కీర్తనలు ఇండ్లకడను శివాలయములలోను పాడుట కలదు. ఈరీతినే అప్పరు, తిరుజ్ఞానసంబంధరు, సుందరులు చేసిన కీర్తనలు పాడుచుందురు. వీరిలో అప్పరు, మాణిక్యవాచకులు చనిపోయిన వెంటనే పుట్టెను. ఈతడు మొట్టమొదట జైనమతస్థుడు. తరువాత శైవమతస్థు డాయెను. ఈతడు పల్లవవంశపు రాజగు మహేంద్రవర్మను జైనమతమును విడిచి శైవమతమును అవలంబించునట్లు చేసెను. ఇతడు వెల్లాల జాతివాడు. కూడలూరుకు సమీపమం దున్న తిరువామూరు అనుచోటున పుట్టెను. ఇతడు ఏడవశతాబ్దము కడపటివాడు. తిరుజ్ఞానసంబంధరు మధుర రాజగు నెదురాముని జైనమతము మాని శైవమతము అవలంబించునట్లు చేసెను. తంజావూరుకు సమీపమునందలి షియాలి ఇతని జన్మస్థానము.

ఈయన కూడ ఏడవశతాబ్దమునాటివాడే. లోగడ ఒక కథలో ఈయన చరిత్రము మనము చదివియున్నాము. సుందరులు కూడలూరునకు సమీపమున గల తిరునావునల్లూరున జనించెను. ఈయన ఏడవశతాబ్దము కడపటివాడు. దక్షిణహిందూస్థానమం దంతటను తిరిగి పశ్చిమ సముద్రతీరమం దున్న తిరువంచికులము అనుచోట చనిపోయెను. వీరుకాక మరికొందరు మతోద్ధారకు లుండిరి. వీరిని 63 గురు సాధువులు అని యందురు. మహాక్షేత్రములం దెల్ల నేటికిని సంవత్సరమున కొకసారి వీరిని గూర్చి యుత్సవ మొకటి జరుగుట కలదు. చెన్నపట్టణమునకు సమీపమున నున్న మైలాపూరునందును, తిరువత్తూరునను జరుగు అరువత్తుమువ్వరు అను గొప్ప యుత్సవములు మీ రెరిగినవే. అచ్చటి కెందరు జనులు గుంపులుగుంపులుగా పోవుచున్నారో మీరు చూచియే యున్నారు. ఇవి ఈ సాధువుల యుత్సవము. వీ రందరి చరిత్రములును పెరియపురాణ మను అరవ గ్రంథమున నున్నవి. ఈ గ్రంథము అరవలు తరుచుగా చదువుచుందురు. ఈ 63 గురు సాధువులలో పైనిచెప్పిన నలుగురు ముఖ్యులు. వీరు నలుగురు దేశాటనము చేసి దివ్యక్షేత్రములకు పోయి వానిని వర్ణించుచు పాటలు పాడుచుండువారు. ఈ రీతిని బ్రాహ్మణ మతమును వారు వ్యాపింపచేసిరి. 11-వ శతాబ్దమున నంబి ఆండాడ్నంబి అను బ్రాహ్మణుడు వారి పాటలు అన్నియు ఒక గ్రంథమున గూర్చి ఆ గ్రంథమునకు తేవారము అని పేరుపెట్టెను. ఈ గ్రంథమును వేదమువలె చూతురు.

XV. దక్షిణ హిందూదేశపు సాధువులు

3-వ భాగము.

ఈకథలో వైష్ణవసాధువులను గురించి మనము తెలుసుకొందము. వీరికి "ఆళ్వారు" లని పేరు. వీరు పన్నిద్దరు విష్ణువు సర్వజ్ఞు డనియు సర్వశక్తు డనియు తపస్సుకన్న భక్తి గొప్ప దనియు బోధించుచుండిరి. వీరు విష్ణుని రాముని పొగడుచు వారి కీర్తనలు పాడుచుండిరి. ఈ పన్నిద్దరాళ్వారులు ఒకజాతివారు కారు. ఒకడు దొంగ, రెండవవాడు వేటకాడు, మూడవ వాడు క్షత్రియుడు, నాల్గవవాడు వెల్లాల, ఒకరిత ఆండాళ్ అను ఆడుది. నేటికిని వైష్ణవులకు ఆమెయందు మిక్కిలి ప్రేమ. పెండ్లిండ్లలో ఆమె పాటలను

వైష్ణవులు పాడుచుందురు. ఈ యాళ్వారులలో కొందరు ఏడవ శతాబ్దము నాటివారు. మరికొందరు ఇటీవలివారు. ఏడవ శతాబ్దమునాటి తిరుమళిశయ్, తిరుమంగయ్, ఎనిమిదవశతాబ్దమునాటి తొండరడిప్పొడి 10-వ శతాబ్దము నాటి కులశేఖరుడు వీరిలో ముఖ్యులు. వీరిలో కడపటివాడగు మధురకవి యాళ్వారు రచించిన మతసంబంధమైన కీర్తన లన్నియు 11-వ శతాబ్దమున వైరిప్రబంధ మను గ్రంథమున కూర్చియుంచెను. శైవులవలె ఈ ఆళ్వారులు కూడ బౌద్ధులకు జైనులకు విరోధులు. శైవులు వైష్ణవులుకూడ సగుణబ్రహ్మమును గురించియు భక్తిద్వారా ముక్తి కలుగుటను గూర్చియు ఏజాతివాడైన ముక్తిని బొందవచ్చు ననియు బోధించుచుండిరి. బౌద్ధమతమును జైనమతమును పారదోలునంతవరకు శైవులు వైష్ణవులు ఒక్కటిగా నుండిరి. అటుతరువాత వారిలో వారికి విరోధము పుట్టెను.

2. ఇటీవల జైన బౌద్ధమతములను అణచివేయుటకు ముగ్గురు మతగురువులు సహాయపడిరి. వారు శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు. ఇప్పుడు దక్షిణ హిందూస్థానములోనివారు ఈముగ్గురి మతములలో ఏదో యొకదానిని అవలంబించియున్నారు. శంకరాచార్యులు ఎనిమిదవ శతాబ్దమునాటివారు. మళయాళదేశస్థులు. వీరు హిందూదేశ మంతటను తిరిగి బౌద్ధమతము పుట్టిన చోటికి పోయి ఆ మతమును ఖండించెను. వారు రచించిన వేదాంత గ్రంథము లనేకములు కలవు. అప్పుడు హిందూదేశమందు వ్యాపించియున్న శాక్తేయాది మతములనుకూడ అణగద్రొక్కిరి. అప్పటినుండి దేవాలయములలో బలి యిచ్చుటనుజనులు మానిరి. మతము జ్ఞానముతో సంబంధించినదని శంకరాచార్యుల మతము.

3. రామానుజాచార్యులు 11-వ శతాబ్దమున చెన్నపట్టణము దరి నున్న పెరుంబూనూరులో జనించి కాంచీపురమున వేదాంతమును అభ్యసించిరి. శివుడు తప్ప వేరొక దేవుడు లేడని అప్పటి రాజు రామానుజాచార్యుల కాజ్ఞాపించెను. అట్లు చేయక వారు మైసూరు రాజ్యమునకు పారిపోయి జైనమతస్థుడగు బిట్టిదేవుడను ఆ దేశపురాజును వైష్ణవుని చేసెను. అంతటినుండి బిట్టిదేవుడు విష్ణుదేవుడను పేరు పెట్టుకొనెను. ఈయన ద్వారసముద్రపు హొయసలవంశపు రాజు. రామానుజులు ఇటీవల శ్రీరంగమున కొంతకాలము నివసించియుండి అచ్చటనే కాలమునొందిరి. అయన వ్రాసినవి యనేకగ్రంథములు కలవు. దక్షిణ హిందూస్థానమున వారిమతానుసారులు అనేకులున్నారు.

4. మధ్వాచార్యులు గామానుజులకు రెండు శతాబ్దముల తరువాత పశ్చిమ సముద్రతీరమున కన్నడ దేశమున పుట్టి హిందూదేశ మంతట తిరిగి అనేక గ్రంథములు రచించిరి. ఆయన మతము శైవమతమునకును వైష్ణవమతమునకును మధ్యస్థము. జంతువులను బలివేయ కూడదని ఆయన అభిప్రాయము. జను లందరు దేవునకు పిల్లలవంటివా రనియు ప్రార్థనవలన ఆయన దయవచ్చును గాని మేకలను కోళ్లను బలియిచ్చుట అవసరము లేదనియు, అందరు తన్నునమ్మియుండవలెనని దేవుని యభిప్రాయ మనియు మధ్వాచార్యుల బోధన. ఇదియే జైన బౌద్ధ మతముల సారము. మధ్వమతస్థు లనేకులు దక్షిణ హిందూస్థానమందు నేటికిని కలరు.

XVI. పూర్వకాలపు పిల్లలు

పూర్వకాలమందు దక్షిణ హిందూస్థానమందలి పిల్లలు ఏమి చేయుచుండిరో మనకు విశేషము తెలియదు. అప్పటి గ్రంథకర్తలు పిల్లలను గురించి అంతగా వ్రాసియుండలేదు.

2. ఇప్పటివలె అప్పుడును తల్లిదండ్రులకు పిల్లలమీద ప్రేమ ఎక్కువ. అందుచేతనే అప్పటిరాజులు పిల్లలయందు తల్లిదండ్రుల కెంత ప్రేమయో తమకును తమ ప్రజలయం దంత ప్రేమ యని అనుచుండిరి. “ప్రజ లందరు నా బిడ్డలు. నా బిడ్డలు ఇహమందు పరమందు సౌఖ్య మనుభవింపవలె నని నే నెటుల కోరియుందునో అటులనే నా ప్రజ లందరు సుఖింపవలె నని నా కోరిక” అని అశోకుడు చెప్పియున్నాడు.

3. అశోకుని కాలమున మగపిల్లలు చెడ్డీలను కట్టుకొని దానిపైని వెండితో గాని బంగారుతో గాని చేసిన మొలత్రాడు పెట్టుకొనుచుండిరి. తలపైని యొక వింతయైన కుళ్లాయి ధరించుచుండిరి. చెవులకు బంగారపు తమ్మెట్లుండును. వారు రొమ్ముమీద బట్టలు వేయరు; కాని వారు ధరించు హారములు పతకములు రొమ్ము కప్పియుండును.

4. ఆడుపిల్లలు పరికిణీలను కట్టుకొని ఒడ్డాణములను పెట్టుకొందురు. జీలుగు బెండ్లను పెట్టి చెవులకు పెద్ద కన్నములను చేసుకొని బొగడల నుంచుకొనుట వాడుక. చేతులకు కంకణములను, కాళ్లకు కడియములును వారు

వహించుట కలదు. వారు తల దువ్వుకొని చక్కగా జడలను వేసికొందురు. ఆడుపిల్లలు కూడ రొమ్ముపై బట్ట వేసికొను అలవాటు లేదు. కాని వారు ధరించు హారములు కొంతవరకు రొమ్మును గప్పియుండునవి. ఆడుపిల్లలు దాగుడుమూతలు, వామన గుంటలు, సరిబేసీలు, ఎత్తినగాయలు, పాచికలు మొదలగు ఆటల నాడుకొనువారు. ఇప్పటికిని ఆ యాటలు కలవు. బొమ్మలు సంపాదించి, వానికి స్నానము చేయించి, బట్టలు కట్టి ఆడుకొనువారు. మగపిల్లలు గొట్టికాయలు, సొగటాలు, దాగుడు మూతలు ఆడుకొనువారు. చిన్నబాణములను ధనుస్సులను పెట్టి ఆడుకొనుచు నాటినుండియు బాలురు యుద్ధము చేయుట నేర్చుకొనుట అలవాటు.

5. ఆడుపిల్లలు వంటచేయుట మొదలగు గృహకృత్యములయందు వారి తల్లులకు సాహాయ్యము చేయువారు.

6. పేదవారికి మగపిల్లలు పొలములో పనిచేయుటయందు, బండ్లు తోలుటయందు, పాతర వేయుటయందు సహాయపడుచుందురు. పశువులను మేపుట, నీళ్లు పెట్టుట, కడుగుట వారిపని. మరికొంచె మెదిగిన తరువాత చేపలను పట్టుట వేటాడుటయు కలదు. కాని పులులకు ఏనుగులకు జడిసి వారిని, వారి తల్లిదండ్రు లడవులలోనికి పోనిచ్చువారు కారు. బ్రాహ్మణబాలురు గురుని ఇంటికి పోయి ప్రొద్దు దూరకమునుపు వేదము నేర్చుకొనువారు. పిల్లలు వారి తలిదండ్రులతో దేవాలయములకు విహారములకు పోవుచుండువారు. ఉత్సవ దినములలో మంచి బట్టలను కట్టుకొని పోవువారు.

7. ప్రాత కథల పుస్తకములలో పిల్లలను గురించి అనేక మంచి కథలు గలవు. చంద్రగుప్తునినాటి ఒక కుఱ్ఱవానిని గురించిన కథను ఈ దిగువను వ్రాయుచున్నాము. ఒక రోజున చంద్రగుప్తుడు ఒక పల్లెలో నొక యింట దాగియుండెను. ఆ యింటి యజమానురాలు అత డక్కడ ఉన్నట్లు ఎరుగదు. ఆమె కుమారుడు ఏడ్చినందున ఆమె వాని కొక రొట్టె నిచ్చెను. వాడు రొట్టె నడిమి భాగమును తిని అంచులను పారవేసి మరియొక రొట్టెను యిమ్మని యడిగెను. అప్పుడు "నీవు రొట్టె తినుట నంద రాజ్యముపై దండెత్తినట్టు లున్నది." అని యనెను. అందుపైని "అమ్మా! నేను చేసిన తప్పేమి? చంద్రగుప్తుడు చేసిన తప్పేమి?" అని యడిగెను. "నీవు రొట్టెచుట్టును విడిచిపెట్టి మధ్య భాగమును తిన్నావు. ఇట్లే చంద్రగుప్తుడు రాజు కావలె నన్న తొందరచేత రాజ్యపు సరిహద్దులనుండి ఒక పట్టణము

తరువాత నొక పట్టణము జయించుట మాని, మొదటనే రాజ్య మధ్యమున ప్రవేశించెను. అందుచే శత్రువులు వాని సైన్యమును చుట్టుకొని నిర్మూలముచేసిరి. ఇదియే చంద్రగుప్తుని తప్పు." అని యామె చెప్పెను.

8. దాగియుండిన చంద్రగుప్తు డిదంతయు విని బుద్ధి తెచ్చుకొని బాగుపడెను. రెండువేల సంవత్సరముల క్రిందట దక్షిణహిందూస్థానములో చాలభాగము పరిపాలించిన యశోకుడు వీనికి మనుమడు. ఈ చిన్న పిల్లవాని ప్రశ్నలచే చంద్రగుప్తునకు జయము కలిగెను.

9. ఆకాలమున తలిదండ్రులకు, వారి పిల్లలకు చదువు చెప్పించుటయందు మిక్కిలి ఆసక్తి. కవీశ్వరుడగు ఒక పురాతనపు రా జిట్లు వ్రాసెను. "గురువునకు అవసరము వచ్చినప్పుడు సహాయము చేయుము. గురుదక్షిణ బాగుగ నిమ్ము. అతడు చెప్పినటుల చేయుము. విద్యను సంపాదింపుము. చదువు రాని కుమారుని చూచిన తల్లికైన ఇష్ట ముండదు. ఒక కుటుంబములో పెద్దవా డన్న మాత్రమున గౌరవము లేదు. బుద్ధిమంతుడైన వానికే గౌరవము. వాని యాలోచనను రాజులుకూడ కోరుదురు. నాలుగు వర్ణములలో కడజాతివాడైనను విద్వాంసు డైనయెడల బ్రాహ్మణుడుకూడ వాని యొద్దకు పోవును."

XVII. కవీశ్వరుడును సాధువునగు తిరువళ్లువరు

చెన్నపట్టణము దగ్గర నున్న మైలాపురము మీలో చాలమంది యెరుగుదురు. అది పూర్వకాలమునందుకూడ ప్రసిద్ధమైన యూరు. ఇది తిరువళ్లువరు జన్మస్థానము. ఈయనను గురించి లోగడ మన్నము చదివియున్నాము.

2. ఆ రోజులలో మైలాపురమునందు అనేకులు జైను లుండువారు. వారిలో చాలమంది పండితులు.

3. తిరువళ్లువరు బీదవాడు; పరయాజాతివాడు. జైనపండితులయొద్ద చదువుకొనెను. ఈతడు పుట్టుకచే జైనుడు కాకపోయినను విద్యాబుద్ధులం చెప్పినవారు జైనులు. తిరుకురళ్ అను గొప్ప కావ్యమును ఇతడు వ్రాసెను. అందు నీతి, ఐశ్వర్యము, శృంగారము వర్ణించియున్నవి. అది సుభాషితములతో నిండియుండెను.



తిరువళ్లువరు

4. ఈ క్రింద ఆ సుభాషితములను కొన్నిటిని వ్రాయుచున్నాము.

I నూరు యజ్ఞములను చేసి దేవతలను తృప్తిపరచుటకంటె ఒక జీవమును చంపక కాపాడుట పుణ్యకరము.

II ప్రతివాడును పుణ్యము చేయుట మంచిదనియును పాపము చేయుట కూడదనియు తెలిసికొనవలెను.

III ఎంత యవసరము వచ్చినను దానము పట్టకుండుట మంచిది.

IV స్వర్గము లేదనుకొన్నను ధర్మము చేయుట మంచిది.

V యుద్ధములో వెనుదీయకుండుట వీరధర్మము; బీదలయెడ దయ జూపుట యంత కన్నను గొప్పధర్మము.

VI బిడ్డల పలుకులు విన నదృష్టము లేనివారికి పిల్లన గ్రోవి సారంగు వినోదకరములు.

VII మనుష్యులకు పశువులకు ఎంత భేదముకలదో: చదువుకొన్న వారికిని చదువురానివారికిని అంత భేదము కలదు.

VIII తెలిసినవారు పూర్ణకాములు; మూర్ఖులు ఎంత కలిగియున్నను బీదలే.

IX పట్టుదలతో పనిచేయువారు విధినైనను తప్పించుకోగలరు.

X పనిచేయుట కష్టమని భయపడరాదు. కష్టముల నోర్చి పనిచేయువాడే గొప్పవాడగును.

XI ప్రొద్దుననే నీ వొకనికి కీడు చేసితివేని మధ్యాహ్నముననే నీకు కీడు జరుగును.

XII నిన్ను నీవు ప్రేమించుకొనిన యెడల ఇతరులకు కీడు తలపకుము;

XIII ఇతర దైవములను గొలువకున్నను పతివ్రతకు సాధ్యము కాని పనిలేదు.

XIV వ్యవసాయము చేయువారు నిజమైన సుఖవంతులు; మిగిలినవారు ధనవంతుల నాశ్రయించి వారి సేవచేసి బ్రతుకువారు.

XV ఎప్పుడును గర్వింపకుము; లాభింపని పని చేయకుము.

XVI పరమేశ్వరు నారాధింపనివారి విద్య వ్యర్థము.

5. తిరువళ్లువరు వ్రాసిన కావ్యమును అతని కాలమునాటి కవీశ్వరులు గొప్ప గ్రంథముగా నెంచి శ్లాఘించుచుండిరి. "భావమునందును, భాషయందును ఛందస్సునందును పొరపాటు లేనిది. అన్నికాలముల నాటి కవీశ్వరుల జ్ఞానము ఇందు కలదు" అని యొక పండితుడు వ్రాసియున్నాడు.

6. తిరువళ్లువరు మొదట బీదవాడు. దీనుడు అయినను ఈ గ్రంథమును వ్రాయుటచే గొప్పవాడయ్యెను. అందుచేతనే చిరకాలమునుండి ఈతనికి తిరువళ్లువరని పేరువచ్చినది. ఇప్పటికిని ఆయన గ్రంథమును దక్షిణ హిందూస్థానమునందు చాలామంది చదివి ఆనందించుచుందురు.

XVIII. మొదటి మహమ్మదీయ దండయాత్రికుడు

మీలో చాలామంది మహమ్మదీయులను చూచి యెరిగియుందురు. 1200, సంవత్సరముల క్రిందట మహమ్మదు అను నతడు స్థాపించిన మతము వారిమతము.

2. అరేబియా దేశములోని మక్కా, మహమ్మదు జన్మస్థానము. తరువాత అతడా దేశమునంతను పరిపాలించెను. దేవు డొక్కడే యనియు తాను దేవుని తెలుసుకొను ఉపాయము చెప్పగల గురువనియు అతడు బోధించుచుండెను. అతని మతము కురాను అను గ్రంథమున నున్నది.

3. మహమ్మదు తరువాతివారు ఆశియా యూరోపు ఖండములలోని చాలా దేశములను జయించిరి. ఇండియాలో కూడ ప్రవేశించిరి.

4. కుతుబ్-ఉద్-దీన్ అనువాడు ఢిల్లీలో మొట్టమొదట మహమ్మదీయ రాజ్యమును స్థాపించెను.. మొదట నతడు బానిస; కాని బుద్ధిమంతుడు, ధైర్యశాలి. అతనితరువాతివాడగు అల్తమష్ కుతుబ్ మినార్ అను ప్రసిద్ధమైన గోపురమును ఢిల్లీలో కట్టించెను. ఈ రాజవంశము 1290వ సంవత్సరములో అంతమయ్యెను.

5. వీరి తరువాత మరియొక వంశమువారు ఢిల్లీకి రాజులైరి. వారిలో ఒకడు అల్లా-ఉద్-దీన్. దక్షిణ హిందూదేశమును జయించి గొప్ప నొందవలయు నని అతని కోర్కె. అందుచే తన సేనానాయకుడగు మాలిక్ కాఫరును దక్షిణమున హిందూరాష్ట్రములను జయించుటకు పంపించెను. దేవగిరి

యందు యాదవవంశమువారు, ఓరుగల్లున కాకతీయులు, ద్వారసముద్రమున హోయిసాలులు, మధురలో పాండ్యులు మొదలగువారు ఆకాలమున దక్షిణ హిందూస్థానమున పాలించుచుండిరి. ఇవన్నియు చిన్నచిన్న రాజ్యములు.

6. మాలిక్ కాఫరు మొదట, కాంచీ పట్టణమందలి యొక వర్తకుని యొద్ద బానిసవాడు. అతడు మాలిక్ కాఫరును వెయ్యి దినారులకు కొనెను. అల్లా-ఉద్-దీన్ ఆ వర్తకుని యొద్దనుండి వానిని బలవంతముగా దీసుకొని గొప్ప యుద్యోగమున నుంచెను. మాలిక్ కాఫరు తంత్రగాడు. అల్లా-ఉద్-దీ నతనిని మిక్కిలి ప్రేమించుటచే ఆ సభయందలి ప్రభువులందరికి మాలిక్ కాఫరు పైని అసూయ. మాలిక్ కాఫరు తెలివితేటలను చూచి పాదుషా వానిని దూరదేశములను జయించుటకు పంపుచుండెను. 1810వ సంవత్సరమున మైసూరులోని ద్వారసముద్రముపై నతడు దండెత్తి, ఆ పట్టణమును దోచి విశేష ధనమును ఢిల్లీకి గొనిపోయెను. తరువాత పాండ్యుల రాజధాని యగు మధురకై పోయి దానిని దోచుకొనెను. అచ్చటి గొప్ప దేవాలయమును పడగొట్టి, గోపురములను ధ్వంసముచేసి గోడలను నేలతో కలిపెను. ప్రజలు వీథులలో ఒకరితో నొకరు మాటాడుకొనుటకు భయపడిరి. మాలిక్ కాఫరు రామేశ్వరమువరకు పోయి అక్కడ నొక మసీదును కట్టించెను. మాలిక్ కాఫరు తిరిగి ఢిల్లీకి వచ్చిన వెంటనే చనిపోయెను.

XIX. విజయనగరరాజ్యము: దాని రాజులు

మాలిక్ కాఫరు దండయాత్రచే దక్షిణదేశపు హిందువులు భయపడిరి. సముద్రపు హోయిసాలురాజు తాలూకు బుక్క భూపతి, హరిహరు అను సేనానాయకులు తుంగభద్రాతీరమున 1384-వ సం॥ విజయనగర మను క్రొత్త రాజ్యమును స్థాపించిరి. బళ్లారిజిల్లాలోని హంపికి సమీపమున పడియున్న యా పట్టణ మిప్పటికిని కనుపడును. ఆ పట్టణమునకు విజయవిరూపాక్ష [illegible] పేరు కలదు. ప్రసిద్ధికెక్కిన విరూపాక్షుని [illegible] యము చుట్టు ఈ పట్టణము కట్టుటచే దానికి ఈ పేరువచ్చి[illegible] నరగన [illegible] రచుకొనగ

2. క్రొత్తగా స్థాపించిన యీ రాజ్యమునకు బుక్క [illegible]ను కవీశ్వ[illegible] ధ తీరమం




కృష్ణదేవరాయలు

దటరాజు. ద్వారసముద్రము, ఓరుగల్లు రాజ్యముల సేనలతో ఈతడు తన సేనను కలిపి మహామ్మదీయు లాక్రమించుకొనిన భాగము లన్నిటిని మరల వశముచేసుకొనెను. మధుర నుండి మహామ్మదీయులను పారదోలి అక్కడ హిందూ పరిపాలనమును తిరుగ స్థాపించెను. దేవగిరియం దుండు మహామ్మదీయ చక్రవర్తి ప్రతినిధి ఈ జయమును చూచి భయపడి తాను స్వతంత్రుడై భామినీ రాజ్య మను పేర క్రొత్త రాజ్యమును స్థాపించెను.

3. బుక్కభూపతి తరువాతి రాజులనాడు విజయనగర రాజ్యము విస్తరించెను. ఇట్లు ఆ రాజ్యమును విరివిచేసినవారిలో 2-వ దేవరాయ లొకడు. అప్పుడు విజయనగరము చూచుటకు ఎంతో ఇంపుగా నుండెను. దాని ప్రసిద్ధిని విని దూరదేశవాసులును ఆ పట్టణము చూచుటకువచ్చిరి. అట్టివారిలో ఇటాలియ-దేశస్థుడగు నికోలో కాంటీ అనువా డొకడు. అతడు 1420-వ సం॥ వచ్చెను. హిందూదేశమందెక్కడను దేవరాయలకన్న బలమైన రాజు లేడని అతడు వాదించెను. పరిష్యాదేశమునుండి రాయబారిగా వచ్చిన అబ్దుల్ రజాక్ ఈ పట్టణమునకు 1442-వ సం॥

వచ్చెను. "రాయల రాజ్యము ఉత్తరమున కృష్ణానది మొదలు దక్షిణమున కన్యాకుమారి యగ్రమువరకు వ్యాపించెను. అందు అతని మాట కడ్డులేదు. ఇంత చక్కని పట్టణము నా కన్నుల బడలేదు. దీనితో సమానమైన పట్టణము లోకమం దున్నట్లు కని విని యుండలేదు. ఈ రాజువద్ద గొప్ప సేన కలదు. ఏనుగులే వేయి యుండెను." అని యితడు వ్రాసెను.


4. విజయనగరరాజ్యమును పాలించిన రాజులలో కృష్ణరాయలకన్న గొప్పవాడు లేడు. 1509-వ సం॥ ఆయన సింహాసనమునెక్కెను. అప్పటి



హంపిలోని ఆలయము

కాతనికి 20 సం॥ ఈడు. ఆతడు రాజ్య పరిపాలనమునందు బుద్ధిశాలి. దృఢమైన శరీరము కలవాడు. ప్రతిదినమును కసరత్తు చేయుటచే ఎంతటి కాయక్లేశమునైన సడగలిగెడువాడు. స్ఫురద్రూపి, చక్కని మర్యాద నెరిగినవాడు. కనుక తనయొద్దకు వచ్చినవారిని సులభముగా వశపరచుకొనగలిగెను. యుద్ధమందు తన సేనలను తానే నడపువాడు. తాను కవీశ్వరుం డగుటచేత కవీశ్వరులను ఆదరించుచుండెను. తూర్పుసముద్ర తీరమం

గున్న రాజ్యమును ఉత్తరమున నున్న మహమ్మదీయుల రాజ్యమును జయించి తన రాజ్యమున కలుపుకొనెను. చక్కని దేవాలయములు, గోపురములు, పంటకాలువలు, చెరువులు క్రొత్తగా కట్టించి విజయనగర పట్టణమును మరింత వృద్ధిచేసెను. అతని మంత్రి సాలువతిమ్మరుసు బహుసమర్థుడు. కృష్ణరాయుని కతనియందు మిక్కిలి ప్రేమ. అతని నెచ్చెలుడు అప్పాజీయని రాయలు పిలుచుచుండెను. రాజునకును మంత్రికిని గల చనువును గురించి అనేక కథలు ఇప్ప



చంద్రగిరిలోని రాజభవనము

టికిని చెప్పుకొనుచుందురు. కృష్ణరాయలు 21 సం॥ పరిపాలన చేసెను. ఆయన చేసిన గొప్ప కార్యము లన్నియు చెప్పుటకు చాలసేపు పట్టును. అతడు సమర్థుడైన పరిపాలకు డగుటచేతను, తన ప్రజలయెడలను కవీశ్వరుల యెడలను మిక్కిలి దయగలిగి యుండుటచేతను, అతనికి "ఘనతను వహించిన కృష్ణరాయలు" అని పేరువచ్చినది. ఆయన 1530-వ సం॥ మృతినొందెను. ప్రజలందరు చాలా విచారించిరి.

5. కృష్ణరాయల తరువాత విజయనగర రాజ్యము క్షీణదశకు వచ్చెను. ఈ రాజ్యమున కుత్తరమున నున్న మహమ్మదీయ రాజులు రాయల యౌన్నత్యమును చూచి ఓర్వలేకుండిరి. కాని వారిలో వారికి పడకపోవుటచేత ఏమియును చేయలేకపోయిరి. తరువాత వారందరును కలసి ఈ హిందూ రాజ్యముపై దండెత్తుట తమకు లాభకరమని యెంచిరి. అప్పుడు సదాశివరాయలు పరిపాలించుచుండెను. అతడు పేరునకు మాత్రము రాజు. అధికారమంతయు అతని మంత్రి యగు రామరాజుదే. రామరాజు తంత్రగాడు. మహమ్మదీయ రాజులలో విరోధము పుట్టించి, తనకు లాభమని తోచినప్పుడు ఒక్కొక్కరికి సాయము చేయుచుండెను. తనకు జయము వచ్చినపైని మహమ్మదీయులను బాధించుచుండెను. అందుపైని మహమ్మదీయు లందరు కోపము తెచ్చుకొని అన్యోన్యకలహములను మరచి, 1565-వ సం॥ రామరాజుపై దండెత్తి, తాలికోట యుద్ధములో అతని నోడించిరి. తరువాత విజయనగరమును కొల్లపెట్టిరి. అందుపై [illegible] ప్రజలందరు లేచిపోయిరి. ఈరీతిగ ఆ చక్కని పట్టణము ఆ గొప్పరాజ్యము నశించిపోయినవి. సదాశివరాయలు పెనుగొండకు పారిపోయి, అక్కడనుండి పరిపాలించుచుండెను. తిరుమలరాయలు (అతని మంత్రి) సదాశివరాయలను చంపివేయగా మహమ్మదీయులు తిరుమలరాయలను పెనుగొండనుండి పారదోలిరి. అందుపై నతడు చిత్తూరుజిల్లాలో చంద్రగిరికి రాజాయెను. అతని వంశమువాడే 1639-వ సం॥ చెన్నపట్టణమందున్న సెంట్ జార్జి కోటను కట్టిన స్థలమును ఇంగ్లీషువారి కిచ్చెను.

4742

XX. మధుర తిరుమలనాయకుడు

విజయనగరరాజ్యము నశించిన పిదప దక్షిణహిందూస్థానములో ప్రజాపాలనము చేయుటకు రాజు లేకుండెను. రాజ్యముయొక్క దూరభాగములలో రాజప్రతినిధులుగా నున్నవారు స్వతంత్రులైరి. వారిలో నొకడు మధురయందుండిన ప్రతినిధి. ఆ పురాతన పట్టణమందు అత డొక రాజవంశమును స్థాపించెను. పుట్టుకచేత అతడు ఆంధ్రుడు. అతనికి నాయకుడని బిరుదు. కాబట్టి అతని వంశమునకు కూడ నాయకవంశమని పేరువచ్చెను.



మధుర తిరుమలనాయకుడును, అతని భార్యయు

2. ఈ వంశపు రాజులలో తిరుమలనాయకుడు మిక్కిలి గొప్పవాడు. అతడు గొప్పవాడు, మంచివాడు. అతడు క్రీ॥ శ॥ 1623—1650 వరకు ముప్పదియారు సంవత్సరములు పరిపాలించెను.

3. అతడు మధురలో తనకొరకు సొగసైన మేడనొకదానిని కట్టించెను. అతని పేరున ఈ మేడ తిరుమలనాయని సౌధము అని తెలియుచున్నది. ఇందులో నొక భాగము ఇప్పటికిని నిల్చియున్నది. దాని పటమును మీరు యిచట చూడగలరు. అది యెంతచక్కగా నున్నది! దక్షిణహిందూస్థానమంతటిలోను దానిని పోలినది యింకొకటి లేదు. ఆ రాజు మధురలో దేవాలయమునకు ఒక గోపురమునుకూడ కట్టించెను. అది ఇప్పటికిని ఆ పట్టణమునందున్నది. హిందూదేశమందలి గొప్ప గోపురములలో నిది యొకటి. అతడు చేసిన పనులలో వేరొకటి తెప్పకుళము. ఇందులో మధుర దేవాలయపు విగ్రహమును ప్రతి సంవత్సరము తిరువీధి త్రిప్పుదురు.

4. తిరుమలనాయకుని పాలనములో ప్రజలకు నెమ్మది యుండెను. అప్పుడప్పుడు రాజు చేయవలసివచ్చిన యుద్ధములవలన దేశమునకు ఉపద్రవము కలుగుచుండెను. ఇట్టి యుద్ధములవలన నతడు బీజపూరు సుల్తానుకు సామంతరాజాయెను. అంతటితో యుద్ధములు చల్లారెను.

5. తిరుమలనాయకుడు క్రీస్తు మతాభిమాని. ఆ దినములలో క్రీస్తు మతబోధకులు మధురలో నుండిరి. తమ మతమును హిందువులకు బోధించుటకు వారు వచ్చిరి. రాబర్టు డీ నోబిలి ఈ బోధకులలో నొకడు. ఇతడు ఇటలీ దేశస్థుడు; మంచి కులమున పుట్టినవాడు. ఇతడు హిందూ సన్యాసి రీతిగ నుండెను. తత్త్వబోధకుడని పేరు పొందెను. తిరుమలనాయకునకు ఇతని యందు మిక్కిలి గౌరవము. ప్రజలకు ఇది యిష్టము లేదు. క్రీస్తుమతమునందు తిరుమలునకు అభిమాన ముండుటచేతనె ప్రజ లాతని చంపిరని వాడుకయొకటి కలదు.

XXI. ఔరంగజీబ్

సుమారు నాలుగువందల సంవత్సరముల క్రిందట ఢిల్లీని బేబరను నొక గొప్ప మొగలాయిరాజు పరిపాలించెను. హిందూదేశములో ప్రసిద్ధికెక్కిన మొగలాయివంశము నితడు స్థాపించెను.

2. ఈ వంశపు రాజులలో ననేకులు ఉత్తర హిందూస్థానములో విస్తార భాగమును సుమారు మూడువందల సంవత్సరములు పాలించిరి.

3. వీరిలో నొకడు అక్బర్. ఇతడు ఈవంశపు రాజులందరిలోను మిక్కిలి గొప్పవాడు, బుద్ధిమంతుడు, న్యాయపరుడు. హిందువులను మహమ్మదీయులను ఒకటేరీతిగా చూచుచుండెడివాడు. ఇతని మంత్రి హిందువు. ఇతని పేరు తోడర్ మల్.

4. ఈ వంశస్థులలో మరియొక గొప్ప రాజు అక్బర్ మనుమడైన షహాజిహాన్ అతడు ఢిల్లీ ఆగ్రా పట్టణములలో సుందరమగు కట్టడములను కట్టించెను. ఆగ్రాలోని ప్రసిద్ధమగు తాజ్ మహాల్ కట్టించిన దితడే.

5. ఈతని కొడుకు ఔరంగ్ జీబ్. క్రీ॥ శ॥ 1658 సంవత్సరములో అతడు మొగలాయి సింహాసనమునకు వచ్చెను. అతని కాలములో దక్షిణ హిందూస్థానమునందు బిజాపూర్ గోలకొండ అను రెండు గొప్ప మహమ్మదీయరాజ్యము లుండెను. ఆరెంటిని వేరు వేరు సుల్తానులు పాలించుచుండిరి. వారి రాజ్యములు దక్షిణమున చాలవరకు వ్యాపించియుండెను. వారు ఔరంగ్ జీబును తమ ప్రభువుగ నంగీకరింపలేదు. వారిని జయించి వారి రాజ్యములను స్వాధీనపరచుకొనవలె నని ఔరంగ్ జీబ్ కోరుచుండెను.

6. పరిపాలనమునందు ఔరంగ్ జీబ్ గొప్పవాడు. అతడు చురుకుదన ముగలవాడు. ఎప్పుడును ఏదైన నొకదానిని చేయుటకు కోరుచుండెడివాడు. అతనికి స్వమతమునందు అభిమానము మెండు. కాబట్టి హిందువులన్నను వారి మతమన్నను అతనికి మిగుల అసహ్యము. కనుక వారికొక తలపన్ను విధించెను. వారి దేవాలయములను పడగొట్టెను; విగ్రహములను రూపుమాపెను; వారి పండుగులను మాన్పించెను. వారికి రాజకీయోద్యోగముల నీయకూడదని శాసించెను.

7. హిందువులకు ఔరంగ్ జీబునందు ఇష్టములేదు. హిందూఋషులు, పండితులు తమ మతముయొక్క గొప్పను వారికి తెలిపిరి. తమ మతమును గౌరవించి కాపాడవలసినదని వారు ప్రజలకు బోధించిరి. ఈయభిప్రాయముచేతనే వారిలో ఐకమత్యము కుదిరెను. వారి సంకల్పమును నెరవేర్పతగిన నాయకుడు దొరకెను. అతడు శివాజీ; మహారాష్ట్రులకు నాయకుడు. ముందు పాఠములో అతనిని గురించి చదువుదురు.

8. ఔరంగ్ జీబ్ పడిన కష్టములకు కారణము అతనికి హిందువులయెడ గల అయిష్టమే. రాజ్యములోనున్న హిందువు[illegible]పై తిరుగబడిరి. అనేక రాజపుత్ర సామంతరాజులు యుద్ధమున[illegible]లు దేరిరి. శివాజీ కూడ అతనిని బాధపెట్టెను.


9. కాబట్టి ఔరంగ్ జీబునకు దక్షిణమున నున్న మహమ్మదీయ రాజులను జయించి హిమవత్పర్వతము మొదలు కన్యాకుమారి అగ్రము వరకు గల రాజ్యమున కంతటికి ప్రభువగుటకు చాలకాలమువరకు సమయము చిక్కలేదు. తుదకు అతడు రాజపుత్రులతో సంధిచేసికొనెను. శివాజీ మృతినొందెను. ఈ కారణములచే అతనికి దక్షిణమునకు పోవ నవకాశము కలిగెను.



ఔరంగ్ జీబ్

10. అతడు గొప్ప సైన్యము నకూర్చి, దానితోపాటు తనకు, తన సైనికులకు వలయుసామగ్రి నంతటిని సిద్ధపరచెను.

11. తానే స్వయముగ దక్షిణమునకు దాడి వెడలెను. మొట్టమొదట బీజాపూరును పట్టుకొని, ఆ సుల్తానును ఖైదుచేసెను. తరువాత గోలకొండసుల్తానుమీదికి వెళ్లెను. వాని రాజ్యములో తీర్థయాత్రలు సేవించుచున్నట్లు నటించి వానిని మోసపుచ్చెను. పిదప రాజధానిని ముట్టడించెను. గోలకొండ సుల్తాను ధైర్యవంతుడు. యోధునివలె పోరాడెను. శరీరమునందంతటను గాయములు తగులుటచేత ప్రాణములతో నేలగూలెను. తనవంటివారు ఇద్దరు నొకరులు సుల్తాన్ ఐన అబ్దుల్ హుస్సేనునకు ఉండినయెడల అతని కోట యెన్నటికిని స్వాధీనము కాకపోవును" అని ఔరంగ్ జీబుకూడ చెప్పెను. సొగసైన బిజపూర్ గోలకొండపట్టణములు నాశనమయ్యెను. అస్థలములయం దిప్పటికిని సొగసైన చాల కట్టడములు నిలిచియున్నవి. అవి యన్నియు ఆపరిపాలకుల పూర్వపు ఘనతను తె[illegible]న్నవి. ఔరంగ్ జీబ్ సేనానాయకులు దక్షిణమునకు పోయి ఆ సు[illegible] చెందియున్న రాజ్యభాగములను ఆక్రమించుకొనిరి. ఈ విధముగ [illegible]దూదేశమున కంతటికిని చక్రవర్తి యాయెను. అయినను అతడు పే[illegible]డనే చక్రవర్తి.



బీజాపూరు కోట

12. ఔరంగ్‌జీబ్ 49 సంవత్సరములు రాజ్యముచేసి కడపట మనో వ్యాధిచేత చనిపోయెను. మరణకాలమున అతడిట్లనెను. "దేశమునకు గాని ప్రజలకుగాని నేనేమియు మేలుచేయలేదు. దేవుని తేజస్సు నా హృదయమునందున్నది. కాని అజ్ఞానాంధకారముచే దానిని నేను చూడలేక పోతిని. పరమునకు నాకు గతిలేదు."

XXII. శివాజీ

పై కథలో ఔరంగ్‌జీబునకును హిందువులకును నడచిన యుద్ధములలో శివాజీ హిందువులపక్షము నవలంబించె నని చదివియున్నారు. ఇందు మీరు శివాజీచరిత్ర మంతయు తెలిసికొందురు.

2. పూనా అను పట్టణమును గురించి మీరు విని యుందురు. అది బొంబాయికి సమీపమం దున్న ఒక చక్కని పట్టణము. దానిచుట్టునుండు ప్రదేశములలో మహారాష్ట్రులను పేరుగల మోటైన ప్రజలు చాలాకాలము వరకు నివసించియుండిరి. వారి దేశమునకు మహారాష్ట్రదేశమని పేరు. 300 సంవత్సరముల క్రిందట ఈ మహారాష్ట్రదేశము గోలకొండ నవాబు రాజ్యములోని భాగము. ఆ నవాబువద్ద మహారాష్ట్రులనేకులు కొలువుండిరి. అందు షహాజీ అను నత డొకడు. అతడు తెలివైనవాడు. మంచియోధు. పూనాచుట్టు నుండు ప్రదేశమును జయించి తనకు జాగీరుగా నేర్పరచుకొనెను. తదనంతరమున అతడు గోలకొండ నవాబుకొలువును మాని, బిజాపూర్ సుల్తాను కొలువులో ప్రవేశించి, దక్షిణహిందూస్థానమున బెంగళూరు మొదలగు స్థలములను జయించెను.

3. జిజాబాయి అను నొక సుందరమైన స్త్రీని పెండ్లాడవలెనని షహాజీకి కోరిక. ఆమె తండ్రి దేవగిరి రాజవంశమువాడు. ప్రసిద్ధికెక్కిన సేనానాయకుడు. షహాజీ బీదవాడు, కొద్దింటివాడు. కనుక జిజాబాయి తండ్రి ఆమెను షహా[illegible]టకు అంగీకరింప లేదు. ఇప్పుడు షహాజీ తాను గొప్పవాడైనందున [illegible] పెండ్లాడుటకు మరలప్రయత్నించెను. ఆమె తండ్రి తప్పించుకొన [illegible] జిజాబాయిని షహాజీకిచ్చి వివాహముచేసెను. ఆ దంపతులకు 1627 [illegible] పుట్టెను.

4. శివాజీ హిందూ మర్యాద ప్రకారము పెరిగెను. అతనిగురువు దాదాజీ ఖండ్దో అను ఒక ఉత్తమ బ్రాహ్మణుడు. హిందూదేశపు పిల్లవాడు నేర్చుకొనవలసిన విద్యయు శివాజీకి ఆ బ్రాహ్మణుడు కరపెను. ఇంతే కాక శివాజీ తన తల్లివద్ద అనేక సంగతులు నేర్చుకొనెను. ఆమె హిందూ మతాభిమానిని. కనుక శివాజీకి కూడ ఆ మతము నభిమాన ముండునట్లు చేసెను. రామాయణము మహాభారతములోని యోధుల చరిత్రమును ఆమె కుమారునకు పలుమారు చెప్పుచుండెను. ఈ కథలు విన్న తరువాత శివాజీకి గొప్పకార్యములు చేయుటయం దాసక్తి కలిగెను. తనతండ్రి జాగీరునందంతటను తిరుగుటచే శీఘ్రకాలములోనే దేశమంతయు నతనికి పరిచయమాయెను. శివాజీ తల్లిని ఎన్నడు మరచిపోలేదు. ఆమె జీవించియున్న దినములలో ప్రతివిషయమునను ఆమెతో ఆలోచన చేయుచుండెను. ఆమె చనిపోయిన తరువాత ఆమె ఇష్టదేవతయగు భవాని సలహాను పొందుచుండెను. తనతల్లివలెనే తనతో భవాని మాటాడునని అతని నమ్మకము. ఇంతేకాక ఆ దేవత తన్ను కాపాడి రక్షించుననియు గొప్ప కార్యములు చేయుటకు ప్రోత్సహించుననియు కూడ అతడు నమ్మియుండెను.

5. శివాజీ కొద్దికాలములోనే పూనాచుట్టునుండు ప్రదేశములను జయించెను. వానిని పట్టుకొనుటకు బిజాపూర్ సుల్తాన్ అబ్జుల్ ఖాన్ అను నిపుణుడైన సేనానాయకు నొకని పంపెను. శివాజీని సులభముగా పట్టుకొనగలనని అబ్జుల్ ఖాన్ నమ్మెను. అబ్జుల్ ఖాన్ స్వభావము శివాజీ కెరుక. తాను భయపడి నట్లు నటించి, శివాజీ, అబ్జుల్ ఖాను ఒక్కడు వచ్చినను తన కోటను పట్టుకొన వచ్చునని చెప్పెను. ఆకోట వెడలి దానిసమీప మందున్న అడవిలో అబ్జుల్ ఖానును కలుసుకొనెను. శివాజీ ఖానును కౌగిలించుకొని తనచేతియందు దాచియుంచిన ఒక ఆయుధముతో అతనిని చంపెను. ఆ పొదలలో దాగియుండిన శివాజీ సైనికులు అబ్జుల్ ఖాన్ సైన్యముపై బడి కడతేర్చిరి. అందుపైని బిజాపూర్ సుల్తాన్ తనరాజ్యమునకు పశ్చిమ మందున్న దేశమునకు శివాజీని పరిపాలకునిగ అంగీకరించెను.

6. తరువాత శివాజీ మొగలాయి చ[illegible]నాక్రమింపసాగెను. అందుపైని ఔరంగజీబునకు [illegible] పట్టితెచ్చుటకు షయిస్టా ఖాన్ అను నొక గొప్ప [illegible]చెను. ఆ ఖానుడు

పూనాకువచ్చి, చిన్నతనమున శివాజీ పెరిగిన యింటిలో బసచేసెను. ఆ సమీపమున నొక దుర్గమందున్న శివాజీ షయిస్టా ఖానుడును అతని యజమానుని కని బుద్ధిచెప్పదలచి, పూనాలో ఒక వివాహోత్సవమును చేయింపనారంభించెను. ఆ యుత్సవము వీథులనుండి బయలుదేరినప్పుడు శివాజీ మారువేషము



శివాజీ

వేసికొని అందు కలసి, ఎవరికిని కానరాకయే షయిస్టా ఖాన్ బసచేసిన యింటిలో పెరటిత్రోవను ప్రవేశించి తటాలున ఆతనిపై బడెను. షయిస్టా ఖాన్ తప్పించుకొని పారిపోదలంచి, ఒక గవాక్షము ద్వారా క్రిందికి దిగుచుండగా, శివాజీ, వానిచేతివ్రేళ్లను [illegible] తెగగొట్టెను. తరువాత ఖాను కొడుకును వాని పరిచారకులను నరికి, [illegible] పారిపోయెను. దుర్గమందంతటను

వెలుగుచున్న దివిటీలను చూచి, మైదానముపైనున్న మొగలాయి సేన శివాజీ చేసిన పని తెలుసుకొని, అతని సాహసమునకు ఆశ్చర్యపడిరి.

7. ఔరంగజీబ్ కోపమింతంతనరాదు. షయిస్టా ఖాను కన్న గొప్ప సేనానాయకులను శివాజీని పట్టి తెచ్చుటకు పంపెను. అట్టివారిని జయించుట దుర్లభమని యెంచి, శివాజీ గడుసువాడు గనుక ఢిల్లీ చక్రవర్తితో సంధి చేసికొనెను. అటుపైని బిజాపూర్ సుల్తానును ఎదిరించుటలో ఔరంగజీబునకు శివాజీ సహాయపడి నందున చక్రవర్తికి సంతోషముపుట్టి శివాజీకి గొప్ప గౌరవముచేసెను. చక్రవర్తి ఎక్కువమర్యాదల నిచ్చుటకు శివాజీని ఢిల్లీకి రమ్మని పిలువగా, శివాజీ అచ్చటికి పోయెను. కాని, చక్రవర్తి అతని మర్యాదచేసి బసలో నుండి కదలిపోకుండ కాపలాయుంచెను. శివాజీ గడుసువాడు. తాను జబ్బుపడినటుల నటించి తన ఆరోగ్యము నిమిత్తము ఢిల్లీ పట్టణములోని పకీరులకు గంపలకొలది ఫలములను పంపుచువచ్చి, ఒకనాడు తాను ఆగంపలలో నొక దానిలో కూర్చుండి, రహస్యముగ కోటవెడలి తనముఖ్యపట్టణమగు రాయగడచేరెను. అంతటినుండి మొగలాయి రాజ్యములో తనకు సమీపమందున్న భాగములను ఆక్రమించుకొనసాగెను. తుదకు ఔరంగజీబ్ శివాజీతో సంధిచేసుకొని మహారాష్ట్రదేశమునకు శివాజీ రాజని ఒప్పుకొనెను. బిజాపూర్ గోల్కొండ సుల్తానులయొద్ద శివాజీ కప్పమును కూడ పుచ్చుకొనసాగెను.

8. ఈ విధముగా అంతటను జయమును పొంది, 1674 సం॥ జనవరి 16 తేదిని రాయగడకోటలో శివాజీ విధ్యుక్తముగా పట్టాభిషిక్తుడయ్యెను. సూరతు పట్టణమందున్న ఇంగ్లీష్‌వారు అతని స్నేహితులగుటచే, ఆ పట్టాభిషేకమునకు వారి ప్రతినిధి నొకనిని పంపి వజ్రపుటుంగరమును ఒక దానిని శివాజీకి కానుకగా నిచ్చిరి. మరుచటిదినము శివాజీ బంగారముతో తులతూగి, ఆ బంగారమును బ్రాహ్మణులకు పంచి పెట్టెను. శివాజీ రాజైన పిదప దక్షిణహిందూస్థానమందున్న తనతండ్రి యాస్తిని స్వాధీనపరచుకొనబోయెను. ఆ యాస్తి తనతమ్ముని స్వాధీనమందుండినది. చెన్నపట్టణము సమీపించినప్పుడు శివాజీ తనస్నేహితులగు ఇంగ్లీష్‌వా[illegible]తో చూచెను. [illegible] వాత దక్షిణముగాపోయి జింజీ వేలూరు [illegible]లను పట్టుకొని, తన తండ్రి జాగీరును స్వాధీనపరచుకొ[illegible]వర్తి తన రాజ్యముపై దండెత్తె నని విని, ఆజాగీ[illegible]ను కాపాడుకొను

టకు పోయెను. కాని కొద్ది రోజులలోనే అనగా 1680 వ సం॥ ఏప్రిల్ 5 వ తేదిని మృతినొందెను. అతనికి అప్పటికి 53 సం॥ వయస్సు.

9. శివాజీ కేవలము అదృష్టవశమున గెలుపుకొన్నవాడు కాడు. నిపుణుడైన సేనానాయకుడు. మంచి పరిపాలకుడు. అతడు చనిపోయిన తరువాత మహారాష్ట్రదేశమునందు అంతటివారు ఎవ్వరును పుట్టలేదు. మహారాష్ట్రరాజ్యమును స్థాపించుటయేకాక తన యనంతరము ఆ రాజ్యము చిరకాలముండునట్టి యేర్పాటు చేసెను. ప్రజలకు మతాభిమానమును, అందువలన ఐకమత్యమును పుట్టించెను. అప్పుడప్పుడు క్రూరకృత్యములు చేసెనుకాని, శివాజీ నిష్కారణముగ ఎవ్వరిని బాధించలేదు. తన రాజ్యాంగతంత్రము నంతటిని బాగుగ నడపుచుండెను. సేనకు తగినంత జీతమును ప్రతినెలకు సరిగా ఇచ్చుచుండెను. వ్యవసాయదారులను బాధించువారిని శిక్షించుచుండెను. తనకు ఆలోచనచెప్పుటకు ఎనమండుగురు మంత్రులను ఏర్పరచుకొనెను. వీరిలో ముఖ్యునకు పేష్వా యని పేరు. అతనికి పరమశత్రువగు ఔరంగజీబ్ సహితము శివాజీ గొప్పవాడని ఒప్పుకొనక తీరినదికాదు. "అతడు గొప్పయోధుడు. నేను హిందూదేశమందలి ప్రాచీనరాజ్యములను కొట్టుచున్నకాలములో అతడొక్కడే క్రొత్తరాజ్యము స్థాపింపగలిగెను. అతనిని సాధించుటకు నా సేనలను 19 సం॥ నుండి పంపించుచుంటిని; ఐనను అతని రాజ్యము వృద్ధిపొందుచునే యుండెను." అని శివాజీ చనిపోయిన వర్తమానము వినినప్పుడు ఔరంగజీబ్ శ్లాఘించెను.

XXIII. సెంట్ జార్జ్ కోట

చెన్నపట్టణమున సముద్రపుటొడ్డుననున్న కోట మీ రెరిగినదే! దానికి సెంట్ జార్జ్ కోటయని పేరు. మొట్టమొదట ఇది నూరు గజముల పొడవును [illegible]రుగజముల వెడలు[illegible] బురుజులను గల చిన్నకోట. ప్రస్తుత ము[illegible]దున్నకోట చాల [illegible]నేకములగు బురుజులుకూడ కలవు.


2. ఇం[illegible]మొదట 1639 సం॥ కట్టిరి. ఆ కాలమున ఇంగ్లీష్‌వా[illegible] రాజ్యములేదు.

3. వర్త[illegible]దేశమునకువచ్చిన యూరోపియను

లలో పోర్చుగీస్ వారు మొదటివారు. వారి తరువాత వచ్చినవారు డచ్ వారు. డచ్ వారికి తరువాత వచ్చినవారు, ఇంగ్లీష్ వారును ఫ్రెంచ్ వారును. పోర్చుగీస్ వారివలన ఇండియాలోని యైశ్వర్యమును పంటలను గురించి విని ఇంగ్లీష్ వారు వర్తకము నిమిత్తమువచ్చిరి.

4. పోర్చుగీస్ వారికి ఇంగ్లీష్ వారిని చూచిన ఇష్టములేదు; కనుక వారును డచ్ వారును ఇంగ్లీష్ వారిని బాధించుచుండిరి. డచ్ వారికి ఓడల నేకములుండుటచేత సముద్రముపైని వారియధికారము మెండుగానుండెను. బాధలకోర్చి ఇంగ్లీష్ వారు పశ్చిమసముద్రతీరమున సూరత్ పట్టణములోను, తూర్పు సముద్రతీరమున మచిలీపట్టణములోను వర్తకస్థానములను స్థాపించుకొనిరి. కాని ఆ పట్టణములలో వారి యునికి, మహమ్మదీయ పరిపాలకుల దయ ననుసరించి యుండెను. ఈ పట్టణములోని డచ్ వారికిని ఇంగ్లీష్ వారికిని విరోధము. అందుపైని మచిలీపట్టణములోని ఇంగ్లీష్ వారు తూర్పుసముద్రతీరమున దక్షిణముగా బోయి మరియొకకోటను కట్టుకొనుటకు తగిన స్థలము వెదుక్కొని రమ్మని, ఫ్రాన్సిస్ డే అనువానిని పంపిరి. అతడు సెంట్ జార్జికోటను కట్టిన స్థలమును చూచెను. ఆ స్థలము చంద్రగిరిలోని, పూర్వపు విజయనగర రాజులవంశపువాడగు శ్రీరంగరాయునిది. నేడు పూనమల్లిలో నివసించియున్న రంగరాయుని యుద్యోగియగు వెంకటాద్రి యను వానిని ఈ స్థలమును ఇంగ్లీష్ వారికి అమ్మమని కోరెను. ఆ స్థలమున మీలవాండ్రు కాపురముండిరి. ఆ స్థలమునకు వెంకటాద్రి తండ్రియగు చెన్నప్పపేరున చెన్నకుప్పము అను పేరిడిరి. శ్రీరంగరాయలు ఆ మీలవాండ్రను తోలివేసి ఆ స్థలమును ఇంగ్లీష్ వారికి 1200 వరహాలకు అమ్మెను. అందుల క్రయచీటిని 1639-వ సం॥ మార్చి 1-వ తేదిని ఒక బంగారపు రేకునందు వ్రాసెను. ఆ క్రయచీటి ఆకోటయందు జాగ్రత్తగా నుండెనుగాని ఇటీవల అది కానరాలేదు.

5. కోట కట్టినతరువాత అందు అనేకమంది యూరోపియన్లు నివసించుచుండిరి. అందుచే ఆ భాగమునకు తెల్లవారి పట్టణమని పేరు వచ్చినది. ఆ కోటగోడకు ఉత్తరమున హిందువు లొక పేటను కట్టుకొని ఆ పేటకు చెన్నపట్టణమని పేరు పెట్టిరి. అందు ఇండియనులు నివసించియుండుటచే, ఆ భాగమునకు నల్లవారి పట్టణమని పేరువచ్చినది. దానికి ఉత్తరమున మెడ్రాస్ పట్టణ మను పేటయుండెను. ఆ పేటలన్నియు పట్టణమంతకు మదరాసను పేరుకలిగెను. ఆ పేటకు పశ్చిమముగా కోట యుండెనట. అది యిప్పుడు



1750 వ సంవత్సరమున మదరాసు ఫోర్టు సెంట్ జార్జి కోట యుండెడిది

కానరాదు. ఆవల తోటలు వరిపొలములు ఉండెను. ఆ పొలములకు పైభాగమున పెద్దినాయకుని పేట, కోటకుత్తరమున ముత్యాల పేట.

6. ఈ కోటకట్టిన 100 సం॥ నాడు కోట సమీపమందు క్రొత్తగా ఇండియనులు కట్టుకొనిన పేట తీసివేసిరి. అచ్చటి ప్రజలు హిందువులు మహమ్మదీయులుకూడ పెద్దినాయకుపేటలోను, ముత్యాలపేటలోను ఇండ్లు కట్టుకొనిరి. అందుచే ఈ రెండు పేటలకు నల్లవారి పట్టణమని పేరు కలిగినది. మన చక్రవర్తిగారగు 5-వ జార్జ్ 1905.వ సం॥ చెన్నపట్టణమునకు వచ్చినపుడు ఈ పేటకు జార్జ్‌పట్టణమని పేరిడిరి.

XXIV. పూర్వకాలమునంటి చెన్నపట్టణము

సెంట్ జార్జ్ కోటను కట్టినతరువాత 100 సం॥ ఇంగ్లీష్‌వారి వర్తకము వృద్ధిచెందెను. మొదట వారు వర్తకులుగా వచ్చినను తుదకు దేశపరిపాలకులైరి.

2. వర్తకము చేయుచుండినను ఆత్మసంరక్షణ నిమిత్తము కొంత సేనను కూర్చుకొనక వారికి తప్పినదికాదు. వీరు కోటకట్టిన కొద్ది కాలములోనే ఆ చుట్టుపట్లరాజ్యమును చంద్రగిరి రాజును జయించి, గోలకొండనవాబు ఆక్రమించుకొనెను. గోలకొండ కొట్టినపిదప ఆ రాజ్యము ఔరంగ్‌జీబునకు కలసెను. ఆ చక్రవర్తి యుద్యోగస్థులు విశేషముగా పన్నుతెమ్మని ఇంగ్లీష్ వారిని బాధించుచుండిరి. ఇంగ్లీష్ వారాపన్ను చెల్లింపలేక విసిగి సెంట్ జార్జ కోటను విడిచి దక్షిణముగా పోయి ఒక హిందూరాజు సంస్థానమున కోట కట్టుకొనిరి.

3. కాని ఇంగ్లీష్‌వారికి చిక్కు చాలకాలముండలేదు. సెంట్ జార్జ్ కోట యధికారులు గట్టివారగుటచే చక్రవర్తి యుద్యోగస్థులను మెడ్డివేయగలిగిరి.

4. ఔరంగ్‌జీబ్ 1707 సం॥ చనిపోయెను. 1739 సం॥ పర్ష్యా చక్రవర్తియగు నాదర్ షాహ ఇండియా దేశముపై దండెత్తి ఢిల్లీపట్టణమును కొల్ల పెట్టెను. అందుపైని ముగలాయి సామ్రాజ్య[illegible]కువచ్చినది.

5. దక్షిణ హిందూస్థానములోని [illegible] చక్రవర్తి యుద్యోగస్థుడు హైదరాబాదులో స్వతంత్ర [illegible] నిజామను పేర ప్రసిద్ధుడయ్యెను.



హైదరాబాద్ నిజాం

6. చెన్నపట్టము చుట్టునుండు భాగమునందలి మొగలాయి యుద్యోగస్థుడు, నిజామునకు లోబడి ఆర్కాటు తన ముఖ్యపట్టణముగా ఏర్పరచుకొనెను.

7. ఇట్లు సంభవించిన అల్లరులలో పుదుచ్చేరియందు వర్తకముచేయుచున్న ఫ్రెంచ్ వారు, ఫ్రెంచ్ సామ్రాజ్యమును స్థాపించుటకు ప్రయత్నించిరి. ఫ్రెంచ్ వారి యధికారియగు డ్యూమా అనునతడు దూరదృష్టికలవాడు. ఫ్రెంచ్ సామ్రాజ్యమును స్థాపించుట సులభమని అతని నమ్మకము. అతని



డ్యూప్లే.

తరువాతవచ్చిన డ్యూప్లే అనునాతడు డ్యూమా ఆలోచన ననుసరించి ఆతనికన్నను ఎక్కువ పనిచేయగలిగెను. దక్షిణ హిందూస్థానమున ఫ్రెంచ్ వారికి సర్వాధికారము కలుగునటుల చేయుటకు డ్యూప్లే స్వదేశరాజుల స్నేహము సంపాదించెను. ఫ్రెంచ్ వారిని చూచి చెన్నపట్టణమందున్న ఇంగ్లీష్‌వారును అట్లే చేయసాగిరి. ఫ్రెంచివారికి తమకన్న ఎక్కువ అధికారముండుట ఇంగ్లీష్‌వారి కిష్టములేదు. హైదరాబాదు నిజామును, ఆర్కాటు నవాబును



మహమ్మద్ అలీ

చనిపోగా వారి వారసులలో సింహాసనముల గురించి కలహములు సంభవించెను. అందు ఫ్రెంచ్‌వారొక పక్షమును, ఇంగ్లీష్‌వారొక పక్షమును అవలంబించిరి. మొదట డూప్లేకు జయముకలిగెను. ఆర్కాటునందును హైదరాబాదునందును ఫ్రెంచ్‌వారు నియోగించిన నవాబును, నిజామును సింహాసనమెక్కిరి. ఓడిపోయిన ఆర్కాటు నవాబు కుమారుడు మహమ్మదల్లీ తిరుచినాపల్లికి పారిపోయి తనకు సహాయముగా వచ్చిన ఇంగ్లిష్ వారితోకూడ ఆ కోటయందు దాగియుండెను. అందుపైని ఫ్రెంచ్‌వారా కోటను ముట్టడించిరి. కొంచె మాలస్యముగానైనను కోట ఫ్రెంచ్‌వారికి స్వాధీనమగుటకు సిద్ధముగానుండెను. తిరుచినాపల్లికోట వారికి స్వాధీనమైనయెడల మహమ్మదల్లీయును ఇంగ్లిష్‌వారును పాడైపోవలసినదే! ఈ సంగతి చెన్నపట్టణమునందలి ఇంగ్లిష్‌వారెరుగుదురు. కాని వారేమియు చేయనేరక యూరకుండిరి. అప్పటిలో రాబర్ట్ క్లైవను బాలుడగు నొక సేనానాయకుడు ఇంగ్లిష్‌వారిని రక్షింపగలిగెను. ఇతనినిగురించి ముందు కథలో మీరు చదువగలరు.

XXV. రాబర్ట్ క్లైవ్


దేశచరిత్రమందు రాబర్ట్ క్లైవునకు ఆర్కాటువీరుడని పేరు. వీరుడనగా శక్తి వంచనలేకుండ తన ప్రాణములనైన ఇచ్చి యితరుల కార్యమును నెరవేర్చువాడు. ఇంగ్లిష్‌వారి ప్రతిష్ఠను ఈదేశమందు నిలుపుటకు అట్టికార్యమును ఈత డొకరాత్రి గాలివానలో చేసెను. ఇతని శౌర్యముచేతనే ఇండియాదేశమందు ఇంగ్లిష్‌వారు సామ్రాజ్యమును స్థాపింపగలిగిరి.

2. సుమారు 200 సం॥ క్రిందట ఇంగ్లండు నడుమనున్న యొక పల్లెటూరిలో ఇతడు పుట్టెను. చిన్న[illegible] చాల పెంకెవాడు. అందుచేత ఇతని తండ్రి కెంతో బాధకలుగుచుండెను.

3. ఒకనా డితడు తన గ్రామము[illegible]యపు గోపురము చి[illegible]రకెక్కెనట. ఇతని సాహసమును [illegible] అనేకమంది ప్రజలు అక్కడికిపోయిరి. అందులో ఒకడు [illegible]ను. రాబర్ట్ గోపురము చివర నిలబడి తన [illegible]డవచ్చినవారంద[illegible]ని పలుకరించుచుండెను. ఈ [illegible]ను భయముచేత

చూడవచ్చినవారందరు ఇతనిని తిరిగి పలుకరించక యూరకుండిరి. క్లైవ్ మెల్లగ క్రిందికి దిగినతరువాత అందరు అతనిని మెచ్చుకొని చప్పట్లు చరిచిరి. ఇతని తండ్రి మాత్ర మీచిన్నవానిపైని కోపమువచ్చినందున వీని నింటికి కొనిపోయి గట్టిగా దెబ్బలుకొట్టెను.

4. ఈపిల్లవానిని ఏమిచేతునని తండ్రి చిరకాలము ఆలోచించి తుదకు చెన్నపట్టణమందు ఒక గుమస్తాపని వీనికిప్పించి అచ్చటికి పంపివేసెను.



రాబర్ట్ క్లైవ్

5. క్లైవ్ సెంట్[illegible]టలో క్షేమముగా ప్రవేశించెను. కాని అక్కడి గుమస్తాపని [illegible]త్రము సరిపడియుండలేదు. అచ్చటియధికారి యొక్క [illegible] అనేకగ్రంథములు చదువుచు విద్యను సంపాదించు[illegible]

6. ఇం[illegible]ందలేదు. ఇతడు ఊరకేయుండు

స్వభావము గలవాడుకాడు. ఏదోయొకపని చేయగోరుచుండును. ఆయుద్యోపజీవి కావలెనని క్లైవు కోరిక. దాని సమయమువచ్చినప్పుడు సేనలో ఒక చిన్ననాయకుడుగా నితడు యేర్పడెను.

7. కొలదికాలములోనే ఇతడు ప్రసిద్ధుడు అగుటకు తగినట్లు సమయము తటస్థించినది. ముహమ్మదల్లీ ఇంగ్లిష్‌వారు తిరుచినాపల్లిలో పడుచుండిన చిక్కులను చూడగా క్లైవున కొక మంచి యాలోచనపుట్టెను. ఇతడు సెంట్‌జార్జ్ కోట యధికారివద్దకు పోయి అతనితో నిట్లనిచెప్పెను. "నవాబుముఖ్యపట్టణమైన అర్కాటును తాము పట్టుకొనినచో అర్కాటు నవాబుసేనలు తిరుచినాపల్లి విడిచి యార్కాటునకు వచ్చును. తిరుచినాపల్లి కోట ముట్టడిలో చిక్కిన ఇంగ్లిష్‌వారిని ముహమ్మదల్లీని రక్షించుటకు ఇంతకు తప్ప మరి ఉపాయములేదు. ఆయధికారి క్లైవ్ చెప్పిన ఉపాయమునకు అంగీకరించి మూడువందలమంది సిపాయిల నిచ్చి అర్కాటుపైకి క్లైవును వెంటనే పంపెను. ఆరోజున ఉరుములు మెరుములతో గాలివాన పెట్టుచుండెను. దానికి భయపడక క్లైవ్ అర్కాటునకు పోగా, అర్కాటును కాపాడుచున్న నవాబుసేన భయపడి పారిపోయెను. క్లైవ్ ఆకోటను ఆక్రమించెను, ఇంగ్లిష్‌వారి శత్రువులు క్లైవ్ అనుకొనినట్లే చేసిరి. పదివేల శత్రుసైన్యము అర్కాటునకు తిరుగ ఆక్రమించుకొనుటకు తిరుచినాపల్లినుండి వచ్చెను. క్లైవ్‌వద్ద రెండువందలమంది ఇంగ్లిష్ సిపాయిలును, మూడువందల మంది దేశీయసిపాయిలును మాత్రముండిరి. ఐనను ఎదిరించ వచ్చిన శత్రువులను పారదోలుచు కోటలో పడిపోయిన గోడలు బాగుచేయించుచు 5 దినములు అర్కాటుకోటను కాపాడుకొనెను. ఇంతట తన సామర్థ్యము చుట్టుప్రక్కల వెల్లడియైనది. ఆసమీపమందున్న మహారాష్ట్ర సేనయొకటి క్లైవునకు సాహాయ్యము చేయవచ్చెను. అర్కాటును ముట్టడించియున్న సేనాధిపతికి అందుపైని భయముహెచ్చి క్లైవును ఒకప్పుడు భయపెట్టుచు ఒకప్పుడు లంచమిచ్చెదననుచు ఒకప్పుడు కోటను తటాలున [illegible]టకు యత్నించుచుసుండెను. ఇ[illegible] విధయు ఉపయోగపడకుండుట చూచి, [illegible]ోట క్లైవుకు విడిచి పె[illegible] శత్రుసేన మరలిపోయెను.

8. క్లైవ్ అర్కాటుకోటను [illegible]ఫ్రెంచ్‌వారి యు[illegible]ష్టము మరలిపోయినది. దక్షి[illegible]కారము పూ[illegible] గాతప్పిపోయినది. ఇంగ్లి[illegible]న్నను, క్లైవు[illegible]

తిరుచినాపల్లికి పోయిరి. వీరినిచూచినతోడనే ఫ్రెంచ్‌వారు కోటను ముట్టడించుట మాని పారిపోయిరి. ఫ్రెంచ్‌వారి కక్షలో కలసిన నవాబును, ఒక స్వదేశరాజు చంపివేసెను. ఇంగ్లిష్‌వారి స్నేహితుడగు ముహమ్మదల్లీ అర్కాటు సింహాసనమెక్కెను. క్లైవ్ పేరు ఇండియాదేశమందును, ఇంగ్లండ్‌దేశమందును కూడ ప్రసిద్ధిచెందినది. ఇంగ్లండునకు ప్రధానమంత్రియగు విలియమ్ పిట్ అను నతడు క్లైవ్ అమానుషప్రజ్ఞగల యోధు అని మిక్కిలి శ్లాఘించెను.

9. ఇండియాదేశమందు ఫ్రెంచ్‌సామ్రాజ్యమును స్థాపింపవలెనని కోరిన డూప్లే కోరిక యీరీతిగా వ్యర్థమయ్యెను.

XXVI. లార్డ్ పిగట్

చెన్నపట్టణమునకు వచ్చిన గొప్పపరిపాలకులలో లార్డ్ పిగట్ ఒకడు.

2. ఇప్పటికి 160 సం॥ క్రిందట ఈయన చెన్నపట్టణమునకు గవర్నరుగా నుండెను. ఈతడు ఐర్లండుదేశస్థుడు. మొట్టమొదట చెన్నపట్టణమునకు గుమస్తాగా వచ్చినను కష్టపడువాడును తెలివిగలవాడును అగుటచే గవర్నరు పదవినందెను.

3. 1758 సం॥ లో ఇంగ్లిష్‌వారికిని ఫ్రెంచ్‌వారికిని యూరప్‌ఖండములో యుద్ధము పొసగెను. అది యిండియాకు వ్యాపించినది. ఫ్రెంచ్‌వారు చెన్నపట్టణమును ముట్టడించిరి. వారిసేనానాయకుడు కౌంట్ డి లాలీ. ఈ లాలీకూడ ఐర్లండ్ దేశస్థుడేకాని ఫ్రాన్స్‌దేశమునకు పోయి ఫ్రెంచ్‌వారిలో కలసెను. గొప్పయోధు. అప్పుడు యూరప్‌ఖండమందు జరిగిన యుద్ధములలో ఖ్యాతిని సంపాదించినవాడు.

4. పిగట్ తెలివిగలవాడగుటచే చెన్నపట్టణమును ఫ్రెంచ్‌వారు ముట్టడించినప్పుడు దానికి కావ[illegible]ఏర్పాటులన్నియు చేసికొని యుండెను. అనేకవేలమం[illegible]పెట్టి కోటగోడలను బాగుచేయించెను. తగిన భోజనసామ[illegible]యుధసామగ్రి కూడ సమకూర్చెను. ముట్టడి ప్రారంభించిన[illegible]కుండుటకై కోటయందున్నవారేమేమిచేయవలె[illegible]నిర్ణయించెను. ఇట్లు జాగ్రత్తపరచుటవలననే [illegible]పారదోలగలిగెను.

5. ఇంగ్లిష్ సేనానాయకుడగు కర్నల్ స్ట్రింజర్ లారెన్స్, పిగటుకు సాహాయ్యపడెను. లారెన్స్ ఇండియాదేశమందలి యుద్ధములలో ఆరితేరిన యోధు. లాలీని తరిమివేయుటకు కర్నల్ డ్రేపర్ అనువాడుకూడతోడుపడెను.

6. ఆసేనను చూచినవెంటనే ఆకోట చుట్టునుండు హిందువులు ఇండ్లనువిడిచి పారిపోయిరి. పిగట్ కోటద్వారములను మూయించెను. లాలీ సేన సారాకొట్లలో పడి విశేషముగ త్రాగి అల్లరిచేయుచుండెను.

7. పిగటుకు ఈసంగతి తెలిసినవెంటనే నడురాత్రిని ఇంగ్లిష్ సేనను ఫ్రెంచ్ వారిపై పడుటకు పంపెను. ఇది సాహసకృత్యము సాగినట్టైన లాలీ ఫ్రెంచ్ సేనతో పారిపోవక తీరదు. కర్నల్ డ్రేపర్ ఇంగ్లిష్ సేనలతో ధైర్యముగా ఫ్రెంచ్ సేనపై పడెను. రాత్రివేళ శత్రుసేన ఆకస్మికముగ తమపై పడుటచే ఫ్రెంచ్ వారు కలవలపడిరి. డ్రేపర్ సేనలోని వాయిద్యగాండ్రు తప్పులు చేయుచుండిరి. ఊరుకోవలసి వచ్చినప్పుడు వాయించుచుండిరి. వాయించవలసి వచ్చినప్పుడు ఎక్కడను కానరాకుండిరి. ఇంతలో లాలీ తన సేనకు సహాయపడెను. డ్రేపర్ ధైర్యశాలికనుక తిరిగి కోటలో ప్రవేశించెను.

8. పిగట్ అధైర్యపడలేదు. మరిరెండుసారులు తన సేనను రాత్రులయందు శత్రువులపైకి పంపెను. ఒకనాటిరాత్రి కోటగోడను పగులగొట్టుచున్న లాలీ తాలూకు రెండుఫిరంగులను ఇంగ్లిష్ వారు కోటలోనికి గొనిపోయిరి. రాత్రి పగలునుకూడ పిగట్ పనిచేయుచునేయుండెను. కోటచుట్టును ప్రతిరోజున తిరిగి తనవారికి ధైర్యముచెప్పుచు తమ ప్రాణములకు తెగించి పనిచేయుచున్న వారికి సొమ్ము బహుమానము లిచ్చుచుండెను. కోటయందున్న ప్రతియింటి పంజరము పడిపోయినను పిగట్ శత్రువులకు కోటవిడిచిపెట్టుటకంగీకరింపలేదు. మరల పిగట్ ధైర్యమును చూచి కోటలోనున్నవారికెవ్వరికిని అట్టి తలంపు కలుగలేదు. కోటలోనివారిని లొంగదీయుటకు లాలీ చాల ప్రయత్నించెను. స[illegible]గుండ్లను కోటలో పడునట్లు ప్రయత్నించుచుండెను. పిగట్ [illegible] ఫిరంగి దెబ్బలచే పడిపోయిన గోడలను రాత్రి బాగుచేయించు[illegible]లు చెడిపోయినప్పు[illegible] వాటికి బదులు క్రొత్తఫిరంగులను [illegible] తుదకు లా[illegible] విసిగిపోయెను. ఇంగ్లిష్[illegible] ఎ[illegible] చూచి లాలీ[illegible] కోపమువచ్చినది. తనదగ్గర[illegible]చ్చేరినుండి [illegible] కేమియు పంపలేదు. తనసి[illegible]నారంభించె[illegible]

తమ నిమిత్తము వచ్చుచుండిన సామగ్రులను ఇంగ్లిష్ వారు నడుమ అడ్డుచుండిరి. అందుపైని తన తాబేదార్లు ముట్టడివిడిచిపోవుట మంచిదనిచెప్పిరి. దానికి లాలీ అంగీకరింపలేదు. కాని కోటగోడను కొట్టలేకపోయెను. తుదకు అధైర్యపడి ముట్టడివిడిచి పుదుచ్చేరికి పోవ నిశ్చయించుకొనెను. అప్పుడే బొంబాయినుండి ఆరు ఓడలతో అడ్మిరల్ పీకాక్ అను నతఁడు ఇంగ్లిష్ వారికి సహాయముచేయుటకు చెన్నపట్టణమువచ్చెను. 1759 సం॥ ఫిబ్రవరి 16 వ తేది ఉదయమున లాలీయు అతనిసేనయును చెన్నపట్టణము విడిచిపోయిరి. ఈశుభవార్త వినినతోడనే పిగటును, ధైర్యముగల యాతనిసేనయు లాలీపోవుటను చూచుటకు కోటవెడలివచ్చిరి. లాలీ తాలూకు ఫిరంగు లింకను వేడిగానే యుండెను. అతని సామగ్రులన్నియు అటునిటు పడియుండెను. 57 గురు ఫ్రెంచ్ సోల్జర్లు దెబ్బలుతగిలి వైద్యశాలయం దుండిరి. పిగట్ వారిని బహు జాగ్రత్తగా కాపాడెను.

9. పిగట్ కోటను రక్షించుటయందు చూపిన ధైర్యమునకు సభవారు మెచ్చుకొనిరి. నాటినుండియు యూరపియనులుగాని ఇండియనులుగాని చెన్నపట్టణపుకోటను ఎన్నడును ముట్టడింపలేదు.

10. పిగట్ ఖ్యాతి ఇంగ్లండ్ దేశమునందు వ్యాపించెను. అతడు "బారోనెట్" ఆయెను. తరువాత ఇంగ్లిష్ పార్లమెంటులో ప్రతినిధిగా ఏర్పడెను. మరికొన్నాళ్లకు పియర్ బిరుదము నొందెను. మరియొక పర్యాయముకూడ పిగట్ చెన్నపట్టణమునకు గవర్నరుగావచ్చెను. అతడు న్యాయమైనవాడు. తనపై యధికారుల సెలవుప్రకారము నడుచుచు, చెన్నపట్టణమునందు ఇంగ్లిష్ వారు చేయుచుండిన యరాజకపు పనులను అణచుటకు తగిన యేర్పాటులుచేసెను. అందుచేత అతని సభవారికి అతనిపై అయిష్టముకలిగినది. ఒకనాడతడు గుఱ్ఱపుసవారి చేయుటకు పైకిపోయియుండగా, అతని పట్టుకొని చెరలో పెట్టిరి. ఈవా[illegible]దులో తెలిసినపైని పిగట్ చేసిన [illegible]ని బాగున్నట్లు ఎం[illegible] అతనిని చెన్నపట్టణపు గవర్న[illegible]గా నేర్పరచిరి, కా[illegible]ము చేరకమునుపే ఆయన మనసు విరిగి[illegible]పోయెను. [illegible] కాపాడిన సెంట్ మేరీ చర్చిలో అతనిని పాతి[illegible] ఒక[illegible]ని పాతిరి. పిగట్ ధైర్యశాలి విశ్వాస[illegible] రక్షించిన వాడు అన్నది [illegible]దు అతనికి

XXVII. మైసూరురాజగు చిక్క దేవరాయడు

300 సంవత్సరముల క్రిందట మైసూరు దేశమును చిక్క దేవరాయడను ఒకరాజు పాలించుచుండును. అతడు మిక్కిలి పట్టుదలగలవాడును వెనుదీయని పౌరుషముగలవాడును. రాజ్యాంతములు జరుగుచుండెడి కాలములో అతడు తనకు వారసత్వమువలన వచ్చిన రాజ్యముకంటె చాలా పెద్ద రాజ్యమును సంపాదించెను. దక్షిణ ఇండియాలో మైసూరునకు ఇప్పుడు గలిగిన అవస్థకు అతడు మూలకారకుడు.

2. ఇంతేకాక అతడు చాలా జ్ఞానవంతుడు. తాను ఉండెడు కాలపు స్థితినిగురించి బాగుగ పరిశీలించి తన రాజ్యముయొక్క అవస్థను బాగుచేయుటకు అవకాశమైన పనులెల్ల చేయుచుండెను.

3. దక్షిణ ఇండియా అంతయు ఒక్క రాజునకు లోబడియుండలేదు. ఔరంగ్‌జేబ్ జయించిన గోలుకొండ, బీజాపురము రాజ్యములు ముక్కలైన పిదప దక్షిణదేశము అరాజకము పాలాయెను. ఔరంగ్‌జేబ్ యొక్క సేనానాయకులు కొన్ని పెద్దకోటలచుట్టు తిరుగుచుండిరిగాని దేశమునంతను తమ రాజునకు వశపరచలేకపోయిరి. చిక్కరాయడు ఈ సంగతిని కనిపెట్టెను. తన చుట్టునున్న సామంతులతో విరోధములేకుండ సాధ్యమైనంత రాజ్యమును సంపాదించెను. మహారాష్ట్రులయొద్ద బెంగళూరు కొని తన రాజ్యమునకు చేర్చెను. ఈ క్రయమును ఔరంగ్‌జేబ్ యొక్క దక్షిణదేశపు సేనానాయకునిచేత స్థిరపరిపించుకొనెను. అతడు ఔరంగ్‌జేబ్ వద్దకు ఒక రాయబారమును పంపెను. ఔరంగ్‌జేబ్ ఆ రాయబారులను సంతోషముతో ఆదరించెను. చక్రవర్తి చిక్క దేవరాయునికి ఇచ్చిన గౌరవములతో ఆ రాయబారులు తిరిగివచ్చిరి. ఈ గౌరవములలో రెండు తెలిసికొనదగినవి. వానిలో ఒకటి "జగదేవరాయడు" [illegible]ముగల మొహరు. జగదేవరాయ[illegible] అనగా ప్రపంచాధిప[illegible] రెండవది [illegible]ముపైని అతడు కూర్చుండుటకు నంగీకారము. అట్టి దంత[illegible] చక్రవర్తి య[illegible] ప్రత్యేకముగా పంపించెను. ఈ [illegible] ఇప్పటికిని [illegible]ముగానున్నది. మైసూరురాజు[illegible]లయందు [illegible]పైని కూర్చుండుట ఆచా[illegible]లో వేల[illegible]

జనులు మైసూరులో గుంపులు గుంపులుగాకూడి చూడగోరునది ఆ సింహాసనమే.

4. మైసూరు రాజ్యములో తపాలమార్గమును ఏర్పరచినవారిలో చిక్క దేవరాయడు మొదటివాడు. అతడు రాజకీయ వ్యవహారమును మొగలాయి పద్ధతిని అనుసరించి మార్పులనుకూడ చేసెను. అనేకములగు పన్నులను వేసి తన ఆదాయమును వృద్ధిపరచెను. ఈ పన్నులు క్రొత్తవి కనుక ప్రజలు వానిని ఈయక నిరాకరించిరి. యుద్ధములు చేయుటకును దండయాత్రాపరులనుండి తన రాజ్యమును కాపాడుటకును అతనికి సొమ్ము కావలసియుండెను. కనుక ఎదిరించినవారిలో ముఖ్యులను కఠినముగా శిక్షించెను. అందుపైని ప్రజలు కొంతకాలమువరకు శాంతించియుండిరి. తరువాత శీఘ్రముగానే అతని మంత్రిని పట్టిచంపిరి. రాజు అతనికొరకు మిగుల దుఃఖించి అతడు చనిపోవకముందు త్వరపడి చూడబోయెను. ఆ మంత్రి జైనమతస్థుడైనను తన తరువాత ప్రధాని కాదగిన, మంచి యోగ్యతగల యొక బ్రాహ్మణుని రాజునకు శిఫారసుచేసెను. రాజును అతనియందు సోదరప్రేమ గలవాడు గనుక అతని మాట ప్రకారము నడచెను.

5. చిక్క దేవరాయడు 30 సంవత్సరములు పాలించెను. అతడు డెబ్బదియారు సంవత్సరములు జీవించి వార్ధక్యదశలో 1704-వ సంవత్సరమున చనిపోయెను. అతని మృతికి ప్రజలందరు మిగుల దుఃఖించిరి.

XXVIII. హైదరాలి చరిత్రము

హైదరాలి యదృష్టవంతుడగు ఒక గొప్పవీరుడు. సుమారు నూటయేబది సంవత్సరముల క్రిందట అతడు మైసూరు సింహాసనమును ఆక్రమించుకొనెను. అత డీపనిని ఏలాగుచే[illegible] అతడు ఇంక నేమి చేసినదియు ఈ కథవలన మనకు [illegible]

2. హైద[illegible] ఒక యుద్ధభటుని కుమారుడు. అతనికి యుద్ధమందు [illegible]యుద్ధమ[illegible] గల ఆనందము మరెప్పుడును లేదు. [illegible] మగునంతవరకుమాత్రమే సొమ్మునకై నిష్టపడు[illegible]

3. ఆ కాలమునందు మైసూరును దుర్బలుడగు రాజొకడు పాలించుచుండెను. అతడు చిక్కదేవరాయనివలె ప్రజ్ఞావంతుడుకాడు. అతని దివాను కూడ తెలివిగలవాడు కాడు. అంతేకాక అతడు అధికాశగలవాడు. కనుక తానే రాజుగానుండగోరెను. అతడు రాజుయొక్క అధికారమంతయును పొంది రాజును బొమ్మవలెనుంచెను. హైదరుకూడ తనకు అవకాశము కలిగినప్పుడు ఇటులనే చేసెను. హైదరు చాలా తెలివిగలవాడు గనుక అతనిని తొలగించి అతని స్థానమున తానే దివానుగానుండెను. కొంత కాలమైనపిదప మైసూరునకు తానే రాజ్యాధికారమును వహించి రాజును నామావశిష్టుని చేసెను.

4. హైదర్ ఎల్లప్పుడు యుద్ధమందాసక్తిగలవాడు. అతడు అనేక చిన్న రాజ్యములను మైసూరునకు చేర్చెను. ఇటుల కొద్దికాలములోనే మైసూరు చాలా పెద్ద రాజ్యమాయెను.

5. ఆకాలమందు దక్షిణ ఇండియాలో గొప్పరాజులు మరికొందరు కలరు. ఫోర్టు సెంట్ జార్జిలో నుండెడు ఇంగ్లీష్‌వారు వీరిలో ఒకరు. పూనాలోనున్న మహారాష్ట్రులు మరియొకరు. మూడవవాడు హైదరాబాదులోనుండెడు నిజాం. హైదర్ ప్రబలుడగుట వీరికెవ్వరికిని ఇష్టములేదు. కనుక అతనిని అణచివేయుటకు వీరందరును ఒక్క జట్టుగా కూడిరి.

6. కాని, యుద్ధ సమయము వచ్చినప్పుడు వారందరును వెనుకదీసిరి. ఇంగ్లీష్‌వారుమాత్రము వానితో ఒంటరిగా యుద్ధము చేయవలసివచ్చెను. నిజామును, మహారాష్ట్రులును హైదర్ మాటలకులోబడి అతనివంకకు వెళ్లిపోయిరి. ఐనను ఇంగ్లీష్‌వారు ధైర్యము చెడకుండిరి. వారి సేనానాయకుడగు కర్నల్ స్మిత్ అనుభవశాలియగు వీరుడు. తిరువణ్ణామలెయొద్ద యుద్ధములో హైదరును అతడు ఓడించెను. తనకు తగుపాటి యేర్పాటులు లేకుండుటచేత హైదరును వెంబడింపలేక పోయెను. కావున హైదర్ పారిపోయి తనదేశమును చేరెను. శ్రీరంగములోనే మరి [illegible]నుకూర్చుకొని హైదర్ హఠాత్తుగా చెన్నపురికోటవద్దకు వచ్చెను. [illegible]డు భటులతో, నూట[illegible]లుబది మైళ్ల ప్రయాణము మూడుదిన[illegible] ఇంగ్లీష్‌వారు అప్పు[illegible] యుద్ధముచేయుటకు సన్నద్ధులు గా[illegible] నొక యొడం[illegible]డిక చేసుకొనవలసివచ్చె[illegible]రును తమ[illegible] మశత్రువులపైకి కలసి అని[illegible] వరకు ని[illegible]యించుకొనిరి.

7. తరువాత వెంటనే ఇంగ్లీష్‌వారి నిలుకడ ఏపాటిదో చూడవలయునని హైదరుకు బుద్ధిపుట్టెను. మహారాష్ట్రులు వారిలో వారు దెబ్బలాడుకొనుచుండిరి. హైదర్ యొక్క కొన్ని భూములు వారువశపరచుకొనియుండిరి. వానిని తిరిగి సంపాదించుకొనుటకు ఇదే సమయమని అతడు తలచెను. కనుక మహారాష్ట్రుల కెదురుగా తనకు తోడుపడుడని ఇంగ్లీష్‌వారిని అతడుకోరెను. అనేక కారణములనుబట్టి ఇంగ్లీష్‌వారు అతనితో కలయుటకు వీలులేకపోయెను. అప్పుడు హైదర్ మహారాష్ట్రులతో ఒంటరిగా యుద్ధముచేసెను. మొదట అపజయముపొందెను; కాని తుదకు తన నష్టరాజ్యములను గెలుచుకొనెను. ఇదియే అతనికి ఉచ్ఛదశ.

8. ఇంగ్లీష్‌వారు చేసినపనికి హైదర్ వారిపైని పగవహించెను. పుదుచ్చేరి యొద్దనుండిన ఫ్రెంచ్ వారితో అతడు రాయబారములు మొదలుపెట్టెను. ఇంగ్లీష్‌వారి కెదురుగా మహారాష్ట్రులను నిజామునుతనవంకకు తెచ్చుకొనెను. ఈ నలువురును ఇంగ్లీష్‌వారిని ఇండియానుండి తరిమివేయుటకు గుమికూడిరి.

9. హైదరు పెద్దసేనను సమకూర్చి చెన్నపురిపైకి దండుసాగించెను. అతడు వెళ్లుదారిలో గ్రామములుకాల్చుటయు జనులను చంపుటయు చేయుచుండెను. అతడు సెంట్ తామస్ మౌంట్ చేరువరకు అతడు కాల్చిన ఇండ్లపొగ చెన్నపురిలో కనబడెను.

10. ఇంగ్లీష్‌వారిసేనానాయకుడు సర్ హెక్టర్ మన్రో కాంచీపురముదగ్గర తన సేనలను నిలిపెను. బెయిలి కొంతసేనతో మన్రోను కలయవలసియుండెను. అతనిని పొలిలూరు దగ్గర హైదరు చుట్టుకొని యాపివేసెను. కనుక మన్రోకు జయముకలుగలేదు. బెయిలి పదిమైళ్లదూరముననే యుండెనుగాని, ఆ సంగతిమన్రోకు తెలియదు. కనుకనే అతనికి అపజయముకలిగెను. నవాబుపట్టణమగు ఆర్కాటుకూడ హైదరుకు లొంగిపో[illegible]ను. అందరికిని నిరాశ కలిగెను.

11. కాని అటిస్థి[illegible] ఒక్కనికి తెలిసెను. [illegible]డు ఇండియాకు [illegible]యుండిన [illegible] హేస్టింగ్స్. అతడు [illegible]ర్నర్ జనరల్ [illegible] ఇండియాలో ఇంగ్లీష్‌వారి వ్యవహారములన్ని[illegible] హైదర్ ఒంటరివాడు [illegible]ని [illegible] నిజామును తరువాత [illegible]లో [illegible] తెగలను తన పక్షము చేసి


కొనెను. ఇందువలన హైదరునకును వారికిని జరిగిన ఒడంబడిక తెగిపోయెను. హైదరును ఫ్రెంచ్ వారును మాత్రమే ఇంగ్లీష్‌వారిని ఎదిరించుటకు నిలిచిరి

12. వారన్ హేస్టింగ్స్ చెన్నపురి వారికి మరియొక సదుపాయము చేసెను. సర్ హైర్‌కూట్ అను నతడు ఇంగ్లీష్ సేనలలో చాలా గట్టివాడు. అతనిని చెన్నపురికి పంపి సేనాధిపత్యమును ఇచ్చెను. కూట్ దొర హైదర్‌ను పోర్టోనోవోవద్ద బాగుగా నోడించెను. హైదర్ తన సైనికుని యొక్క సమయస్ఫూర్తిచేత ఇంగ్లీష్ వారికి చిక్కక తప్పించుకొనెను. అతడు సమీపపు కొండమీదనుండి యుద్ధమును కనిపెట్టి తన ప్రభువునొద్దకు వెళ్లి యిట్లనెను. "మనము ఇంగ్లీష్‌వారిని రేపు ఓడించవచ్చును. ఈ లోపున తమరు గుఱ్ఱమును ఎక్కుడు." అప్పుడు హైదర్ గుఱ్ఱపువానిని తిట్టుచు అర్ధాంగీకారముతో యుద్ధరంగమును విడిచెను. అతడు చోళంగివరము దగ్గర మరల దెబ్బలుతినెను. ఫ్రెంచ్ వారి యోడలు నాశనమైనందుచేత వారు అతనికి సహాయము చేయలేకపోయిరి. అతనిచేతిక్రింది సామంతు లందరు అతనిపైని తిరుగుబాటుచేసిరి. అప్పుడు హైదరుకు చాలా కోపమువచ్చెను. అతడు తన మంత్రులలో ఒకనితో నిట్లనెను. "నేను చాలా పొరపాటు చేసినాను. [illegible] వరహాలు ఖర్చుపెట్టి ఒక పుల్కుడు సారాయిని కొన్నాను. నా గర్వమునకు తగిన ప్రాయశ్చిత్తము కాకతప్పదు." ఈ యుద్ధమువలన [illegible] అలసటకలిగెను. అతని బలము క్షీణించెను. అతడు అరువదిసంవత్సరముల వయస్సున 1702 వ సం॥ డిసెంబరు 7వ తేదీన మృతుడయ్యెను.



హైదర్ ఆలీ

13. ఈ గొప్పవాని గురించి కొన్ని సంగతులు మీరు తెలిసికొనవలసి యున్నది. ఇతడు గొప్పరాజ్యము నేలెను; కాని చదువుటను వ్రాయుటను ఎరుగడు. ఇతని జ్ఞాపకశక్తి మంచిది కనుక, వ్యవహారమును నడుపగలిగెను. రాజ్యవ్యాపారమును నడిపించుటలో నితడు పొరపాటు పడువాడుకాడు. క్రొత్త



వారన్ హేస్టింగ్స్

విషయములను అవలంబించుటకు ఇతనికి ఎరుసులేదు. ఇతనికి పనివచ్చినప్పుడు దానిని అతివేగముగా అవలంబించువాడు. రాజ్యవ్యవహారముల నన్నిటిని స్వయముగా చూచుకొనువాడు. హైదరాలితో నొడంబడికలు మొదలు గుడా

రములకును ఎడ్లసంచులకును అంచులుకట్టుటవరకు స్వయముగా కనిపెట్టు వాడు. ఇతనికి శ్రద్ధ అంతఃపూర్తిగనుండెడిది. ఇతడు ఉదయము మొదలు రాత్రివరకు ఒక క్షణమైన ఊరకుండెడివాడు కాడు. ఇట్లు ఇతని చరిత్ర మును వ్రాసిన యొక గ్రంథకర్తచెప్పెను. ఇతనికి కలిగిన జయముల కన్ని టికి నిదియే మూలకారణము. కష్టపడువానికి అర్హములగు లాభములన్నియు కలుగును.

XXIX. టిప్పు సుల్తాన్

హైదర్ చనిపోయిన తరువాత అతని కుమారుడు రాజయ్యెను. అత నిని తరుచుగా మైసూర్ పులి యని యందురు. అతనికి పులియందు ప్రీతి హెచ్చు. తనవస్తువుల నన్నింటిపైని పులియొక్క ప్రతిమను చెక్కించెను. రెండు వందల యేండ్లు గొఱ్ఱెయై బ్రతుకుటకంటె రెండుదినములు పులియై బ్రతుకుట తనకు ఇష్టమని యనెను. స్వజనమునందు కంటెను పులియందు అతనికి ప్రేమ హెచ్చు అని కొందరన్నారు.

2. అతడు ప్రేమించిన పులివలెనే అతడు తొందరపాటువాడు. ఎప్పుడును ఏదో ఒక ఆలోచన చేయుచునే యుండువాడు. అతనికి ఇంగ్లీష్ వారియందు ఇష్టములేదు. వారిని ఇండియానుండి తరిమివేయవలెనని కోరెను. అతడు సింహాసనము నెక్కిన కొద్దిరోజులలోనే వారితో ఒకజట్టీ తెచ్చెను. అతడు తిరువాన్కూరు రాజుపై దండెత్తెను. ఆ రాజు ఇంగ్లీష్‌వారికి స్నేహితుడు కనుక, ఇంగ్లీష్‌వారు ఆ పనిని తమయందు కనుపరచిన అగౌర వముగానెంచిరి.

3. ఆ సమయమందు [illegible] వాలీస్ అను నొక గొప్ప వీరుడు ఇండియాకు గవర్నరు [illegible] అతడు టిప్పుపై దండెత్తి బెంగళూరును ఆక్రమించెను. పిమ్మట [illegible] పట్టణమగు శ్రీరంగ పట్టణముపై దండెత్తెను. [illegible] టిప్పు ఒడంబడిక చేసికొనుటకు కోరెను.

4. కారన్ వాలీస్ [illegible] గనుక

అందుకు సమ్మతించెను. టిప్పుయొక్క రాజ్యములలో సగము పుచ్చుకొనెను.



పూర్ణయ్య

ఇంకను చాలాసొమ్ము [illegible] యుమని నిర్బంధించెను. ఇంతే

గాక టిప్పువొక్క కుమారుల నిద్దరను తనయొద్ద పరతులు చేర వేర్చువరకు ఉంచుమనెను. అందుకు టిప్పు సమ్మతించెను. ఆ పిల్లలను కారన్‌వాలీస్ తనదగ్గర నుంచుకొని తండ్రివలె ప్రేమతో చూచెను.

5. టిప్పు చాలా గర్వముగలవాడు. పూర్వపు మైసూరురాజును చేసిన పనులను నిందించువాడు. అన్ని వస్తువులకును కచ్చేరీలకును క్రొత్త



టిప్పు సుల్తాను

పేళ్లు పెట్టువాడు. ప్రతిసంవత్సరమునుగురించి క్రొత్త [illegible]తులు చేసెను. హిందూదేవాలయములకు చేసినధర్మముల నన్నింటిని మానిపించెను. ఈ పనులవలన ప్రజలకందరకును అతని[illegible] ద్వేషముకలిగెను. శీఘ్రకాలములోనే అతనియందును, అతనిపాలనయందును వారికి అసహ్యము కలిగెను.

6. మరియు టిప్పు బుద్ధిమంతుడు కాడు. ఇంగ్లీషువారు చేసిన పనివల్ల తాను బుద్ధితెచ్చుకొనలేదు. ఇంకొకసారి వారిని తరిమివేయుకోరిక వానికి పుట్టినది. అందుకు ఫ్రెంచ్‌వారితో కలసి కుట్రలుచేసెను.

7. అప్పుడు ఇండియాకు మార్క్విస్ ఆఫ్ వెలస్లీ గవర్నర్ జనరల్‌గా నుండెను. ఇండియాను పాలించిన ఆంగ్లేయపాలకులలో అతడు చాల గొప్పవాడు. అతడు టిప్పు చేయుచుండిన కుట్రలను కనుగొనెను. వెంటనే మహా




టిప్పు చేసిన కడపటి యుద్ధము

రాష్ట్రులతోడను హైదరాబా[illegible]తోడను స్నేహముచేసెను. వారందరు టిప్పును శిక్షిం[illegible] వెలస్లీ శ్రీరంగపట్టణము పైకి జనరల్ [illegible] ఇంగ్లీషు సేన[illegible] పంపించెను. హారిస్ మైసూరుసరిహద్దులలో ప్రవేశించి [illegible] టిప్పు ముఖ్యపట్టణమును చేసెను.

8. టిప్పు చాలా అధైర్యమును పొందెను. హారిస్‌యొక్క రాక వినినతోడనే తనకు ఆఖరుదశ వచ్చినదని చెప్పెను. అటులనే జరిగెను.

9. అయినను టిప్పు ధైర్యవంతుడు కనుక ధైర్యముగనే యుద్ధముచేసి దొమ్మిలో కూలిపోయెను. తరువాత ఇంగ్లీషువారు జాగ్రత్తగా అతని కళేబరమును




కారన్వాలిస్ [illegible]

వెదకి, కనుగొని వీరచిహ్న[illegible] అతనిని భూస్థాపనము చేయించిరి.

10. టిప్పు పదునేడుసంవత్సరములు పాలించెను. అతడు 1783 వ సం॥ లో చనిపోయెను. అప్పటికి అతనివయస్సు నలుబదియేడు సంవత్సరములే.

11. హైదర్ పుట్టి రాష్ట్రమును సంపాదించెననియు, టిప్పు పుట్టి దానిని పోగొట్టుకొనెననియు అతడు పోయినవెనుక ప్రజలనిరి.



వెలస్లిప్రభువు

12. ఇంగ్లీషువారు టిప్పుయొక్క కుమాళ్లను రాజ్యమునుండి తొలగించిరి. వారిని మైసూరునుండి వేలూరికి పంపివేసిరి. అక్కడినుండి మరల వారిని కలకత్తాకు పంపిరి. వారి సంతతివారు ఇప్పుడును అక్కడనే యున్నారు.

13. ఇంగ్లీషువారు పూర్వమునుండి హిందూరాజ్యముగా నుండిన మైసూరును మొదటి హక్కుదారులకు ఇచ్చివేసిరి. పూర్వపు రాజవంశములోని పిల్లవాడగు కృష్ణరాజ ఒడయార్ బహదూర్ గారిని సింహాసనమెక్కించిరి. ఆయన బాలుడగుటచేత టిప్పుయొక్క ప్రధానులలో ఒకడగు పూర్ణయ్యను వ్యవహరించుటకు నియమించిరి. కృష్ణరాజుయొక్క మనుమడే యిప్పటి రాజు.

XXX. [illegible]

[illegible] కథలో ఒకగొప్ప ఇంగ్లీషు గవర్నరు [illegible] తెలుసుకొందురు.



కృష్ణదేవరాయలు మైసూరు

2\. చెన్నపురిలో "గవర్నమెంట్ హౌస్" దగ్గర ఒకసొగసైన

గుఱ్ఱముపై ఒక మనుష్యుడు సవారిచేయుచున్నట్లు ఒక విగ్రహమును మీలో చాలామంది ఎరిగియుందురు. ఆవిగ్రహము సర్ టామస్ మన్రోది. అతడు కుమారుడు ఒక శతాబ్దము క్రిందట చెన్నపురికి గవర్నర్‌గా నుండెను. తరుచు గయుద్ధములు జరుగుటచే దేశమునకు కలిగిన నష్టమును తీర్చుటకు అతడు చాలా శ్రమపడెను. అతడు ఈపనిని విశేషము చేర్పుగా చేయుటచేత ప్రజలందరును ఇంగ్లీషువారి పాలనము ఇండియాలో శాశ్వతముగా నుండునుగాక యని కోరిరి.

3\. దూరదేశమగు స్కాట్లండ్, మన్రోగారి జన్మస్థానము. అతడొక వర్తకుని కొడుకు. చెన్నపురికి యోధుడుగా వచ్చెను. తుద కతడు ఆపురికి గొప్ప గవర్నరాయెను.

4\. ఇంగ్లీషువారు హైదరాలీతోను టిప్పుసుల్తానుతోను చేసిన యుద్ధములలో అతడు పోరాడెను. ఆకాలమందు ప్రజలు పడిన బాధలు అతడు చూచియుండెను. కనుక శాంతికాలమందు అతనికి కనికరభావము కలిగెను.

5\. హైదరాలీవద్ద నుండియు అతనికొడుకునొద్ద నుండియు ఇంగ్లీషువారు పుచ్చుకొనిన దేశములలోని ప్రజలను శాంతింపచేయుటకు అతనిని నియమించిరి. అతడు తెలివిగలవాడును దయాశీలుడును. అతడు రైతులను చేర్చుకొని వారివారి భాషలలోనే వారితో మాట్లాడుచుండెను. వారి యిడుములను కనుగొని తొలగించెను. వారి క్షేమముకొరకతడెన్నో కనుగొనుటకు చాలాదూరముగను నడిచివెళ్లువాడు. ప్రజలు అంతకు ముందు ఇట్టిపరిపాలనమును ఎరుగరు, కనుక వారు అతనిని గుండెలో ప్రేమించి తండ్రివలె [illegible] వారు. అతని సహాయము కోరవలసినప్పుడు చిన్నగా అతనియొద్దకు వెళ్లువారు.

6\. ఈపనులవలన వ్యవసాయదారులకష్టములను మన్రో తెలిసికొనువాడు. వాటిని గవర్నమెంటువారికిని నడుమ మధ్యస్థుడు ఉండుటచే వారి యిడుములకు కారణమని తెలిసి [illegible] ఇంగ్లీషు గవర్నమెంటువారికి ఈ సంగతి తెలియపర[illegible]

7\. ము[illegible] దేశస్థులు అతడు ఈ దేశమునకు [illegible] ని చెన్నపురికి గవర్నరుగా ని[illegible]

8\. గవర్నర్ [illegible] ఇంకను ప్రజారంజకుడాయెను. [illegible] బాగుచేయుటకు అతడు



మైసూరు మహారాజా

చేసిన పనుల నన్నిటిని ఎన్నటికి చాలాకాలమునట్టును. అతడు చేసిన మహోపకారములవలననే మనదేశమందు ప్రజలు ఇప్పటికిని ఎంతో ప్రేమతో అతనినిగురించి తలచెదరు. ప్రజలు అతనిని వర్ణించు పాటలు పాడుదురు. తమబిడ్డలకు అతనిపేరు పెట్టుదురు.

9. తన చిన్నప్పుడు పనిచేసిన స్థలములయందు అతడు ఆసక్తి గలిగి యుండువాడు. తన స్వదేశమునకు వెళ్ళిపోవుటకు మునుపు ఆస్థలముల నన్ని



సర్ థామస్ మన్రో

[illegible] చూచుటకు [illegible] జాడ్యముచేత [illegible] చనిపో[illegible] [illegible] ఒక తోటయు [illegible]యము [illegible]

10. [illegible]డు చాలాదుఃఖం [illegible]లో ఒక సొగసైన [illegible] వారందరు కలిసి అతనిని [illegible]

విగ్రహమును కట్టించిరి. ఇప్పటికిని ఐలండులో కనబడు విగ్రహము అదే. సర్ ఫ్రాన్సిస్ చాంట్రి అను గొప్ప శిల్పకారుడు ఆవిగ్రహముచేసెను. అతను అటువంటి వనేకవిగ్రహములను ఇంగ్లండులోను స్కాట్లండులోను అమెరికాలోను చేసియుండెను.

XXXI. ఐదవ జార్జి

ఇదివరకు అనేకమంది రాజుల చరిత్రములను తెలిసికొనియున్నాము. ఇప్పుడు మన రాజును, చక్రవర్తియు నగు ఐదవజార్జియొక్క చరిత్రమును తెలిసికొందము.

2. పూర్వకాలపు రాజులు ఇండియాలో అచ్చటచ్చటి భాగములను మాత్రము పాలించువారు. ఇతడు అన్నిటి పాలకులపై పాలకుడై యున్నాడు. కనుకనే అతనిని ఇండియాకు రాజాధిరాజనియు చక్రవర్తియనియు అందురు.

3. ఈ జార్జి రాజు, వెనుకటి మన చక్రవర్తియగు 7 వ ఎడ్వర్డు రాజుకును, వెనుకటి మన చక్రవర్తినియగు అలెగ్జాండ్రియా రాణికిని కుమారుడు. ఉత్తమురాలగు విక్టోరియా రాణికి ఇతడు పౌత్రుడు.

4. ఇతడు సుమారు నలుబదితొమ్మిది సంవత్సరముల క్రిందట జన్మించెను. అప్పటికి కొద్ది సంవత్సరముల క్రిందటనే విక్టోరియారాణి ఇండియా చక్రవర్తిని యను బిరుదును పొందెను.

5. బాల్యమందు ఇతనిపై అవ్వగారగు విక్టోరియాకు మిక్కిలి ప్రేమ. ఇతని మాతామహియగు డెన్మార్కు దేశపు రాణికి కూడ ప్రేమమెండు. అమ్మమ్మగారి దేశము వెళ్లి ఆ రాణీగారిని తరుచుగా చూచుచుండువాడు. ఆ దేశము పేరు డెన్మార్కు. ఆ దేశము కేవల సముద్రప్రాంతము. ఆ దేశపు ప్రజలకు సముద్రమన చాలప్రీతి. అక్కడనే జార్జికి బాల్యమందు సముద్రప్రేమ కలిగెను. తరువాత పెద్దవాడును, నావికుడగుటకు కోరుచుండెను.

6. జార్జి రాకొమరునకు ఎడ్వర్డు అను అన్నగారు ఉండువాడు. వారిద్దరును ఒకరియందొకరు చాలప్రేమ కలిగియుండువారు. వారిద్దరు జోడుగా పెరిగి చదువుకొనువారు. ఎడ్వర్డు పెద్దవాడు కనుక రాజు కావలసియుండెను. జార్జి చిన్నవాడగుటచేత రాజు కాజాలడు. ఇందుకతడు సంతసించెను. ఏలయనగా అతనికి నావికావృత్తియందు ఆసక్తి హెచ్చెను.



5-వ జార్జి చక్రవర్తి

7. 12 సంవత్సరముల వయస్సుననే అన్నదమ్ములిద్దరు బ్రిటానియా అను ఓడ పని నేర్చుకొనుటకు చేరిరి. ఆ యోడ కేవలము బాలకులను నేర్పుటకై యేర్పడినది. అక్కడ వారిని తక్కిన విద్యార్థులతో సమముగానే చూచుకొను

చుందురు. భోజనముచేయుట, పని నేర్చుకొనుట, ఆడుకొనుట మొదలగు అన్ని వ్యాపారములును వారితో కలసిచేయువారు. జార్జ్ ఓడ నడపుటలో అనేక బహుమానములను పొందెను. ఇంతేకాక అనేకులు పడవలవాండ్రు తెడ్డు వేసి పడవల నడపుటయందు బహుమానములు పొందునట్లు శిక్షచేసెను. కాల క్రమమున అతడు గొప్ప నావికుడాయెను. నిశ్చయముగా అతడంత గొప్ప నావికుడగుటచేత అతని నావికరాజని యందురు. అతడు రాజులలో నావిక విద్య నేర్చిన వాడగుటయే కాక నావికులలో గొప్పవాడుగకూడనుండెను. అతడు కేవలము నావికుల ధర్మములు కలవాడే. అతడు అందరియెడలను ధారాళముగను, కనికరముగను, ఉచితముగను ఉండువాడు. ఈ ధర్మములను అతడు నావికావృత్తిలోనుండి సంపాదించెను.

8. ఈ ధర్మములే అతని గొప్ప పాలకునిగా జేసెను.

9. జార్జి యొక్క అన్నగారును ప్రేమాస్పదుడును అగు ఎడ్వర్డు హటాత్తుగా మృతినొందెను. అతనికొరకు అందరు దుఃఖించిరి. ఈ కారణమువల్ల చర్య మార్పునొందెను. అతడు క్రొత్తవ్యాపారమునకు తయారుకావలసివచ్చెను.

10. అతనికి వయస్సురాగా డ్యూక్ ఆఫ్ యార్క్ అనుహోదావచ్చె.

11. 30 సం॥ ల వయస్సప్పుడు కెంట్ డ్యూకుయొక్క కుమార్తెయగు మేరీని వివాహమాయెను. ఆమె యింగ్లిష్ రాచకుమార్తె. ఆమె మనకు ప్రస్తుత రాణీగారు. ఆమె చరిత్రమును ఇప్పుడే తెలిసికొందురు.

12. అతని వివాహమైన తరువాత యువరాజును భార్యయును రాజ్యమందంతట సంచరించిరి. ప్రతిచోటను సంతోషముతో ప్రజలు ఆదరించిరి. యువరాజును భార్యనుచూచి సంతోషముపొందిరి. ఏలయనగా వారే కొంత కాలమునకు తమకు రాజును రాణియును కావలసియున్నారు. ఈ విధముగా ఎనిమిది మాసములు తిరిగి ఇం[illegible]పురములో ప్రవే[illegible]ప్పుడు ఇంగ్లాండు [illegible] కలుసుకొనిరి. తర[illegible] కొంచెము కాల[illegible]దా నొసగిరి. అనునది గ్రేట్ [illegible]వారి.

13. తర[illegible] భార్య[illegible] ఇండియాను చూ[illegible] ఆ పురవాసులు వా[illegible]ండి[illegible] చాల గొప్ప పట్ట[illegible]

కొందరకు జ్ఞాపక ముండవచ్చును. ఈ దక్షిణరాజధానిలో వారిని ఎంత మనమూర్తియగు సంతోషముతో నాదరించిరో మీకు జ్ఞాపకముండవచ్చును.

14. 7-వ ఎడ్వర్డు రాజుగారు కాలముచేసినపైని యువరాజగు జార్జ్ ఇంగ్లండుకు రాజును ఇండియాకు చక్రవర్తియును ఆయెను. యువరాణి మేరీ ఇంగ్లండుకు రాణి యాయెను. లండనులో ఆ దంపతుల కిరీటధారణ మహోత్సవమునకు చాలామంది వెళ్లిరి. యూరపుయొక్కయు, ఏష్యాఖండముయొక్కయు రాజ్యాధిపతులును ప్రపంచములో అనేక దేశముల ప్రజల ప్రతినిధులును ఆయుత్సవమునకు వెళ్లిరి. ఇండియానుండి ప్రతినిధులుకూడ వెళ్లిరి. ఆయుత్సవము వెస్ట్ మినిస్టర్ ఆబీలో జరిగెను. అది మిక్కిలి గొప్ప నేత్రోత్సవము.

15. జార్జ్ రాజు ఇండియాకు చక్రవర్తియాయెను. అదివరకు ఇంగ్లాండు దేశాధీశ్వరులు ఇండియా చక్రవర్తులుగా ఇండియాలోనుండు ప్రతినిధులు ప్రచురముచేయువారు. అటువంటి ప్రతినిధి వైస్రాయి. అతడు తరుచుగా ఢిల్లీపట్టణములో దర్బార్ చేసి ఆ సభలో రాజును ఇండియా చక్రవర్తిగా ప్రచురము చేయుచుండెను. ఢిల్లీ చాలాకాలము ఇండియాకు రాజధానిగా నుండెను. జార్జ్ రాజుకు ఇండియాదేశపు ప్రజలమీద చాలాప్రేమ కనుక ఈ దర్బార్ తాను స్వయముగా చేయుటకు కోరెను. అతడును మేరీరాణియును ఇంకొకసారి ఇండియాకు వచ్చిరి. వారు బొంబాయిలో ప్రవేశించుటయు వారిని సత్కరించుటకు చేసిన యుత్సవములును చూడ రమ్యముగా నుండెను. తరువాత వారు ఢిల్లీకి వెళ్లిరి. అక్కడ 1911 సం॥ డిసెంబరు 12-వ తేదీని గొప్ప దర్బార్ జరిగెను. సుమారు అందరు మహారాజులును, రాజులును, జమీందారులును, ఇంకను ఇండియాదేశపు ప్రసిద్ధపురుషులును ఆ దర్బారుకు వెళ్లిరి. ఆ దినమున ఇండియాలో ప్రతిచోటను ఉత్సవములు జరి[illegible]మీలో చాలమ[illegible]ము ఉండవచ్చును. బడిపిల్లలం[illegible] ఆ దినమున ప[illegible]మిఠాయి పొట్లములను [illegible] ఆ దినమునుం[illegible]ధానియయ్యెను.

16. జార్[illegible]ాలకుడు. ఒక[illegible]వ పేద[illegible]డవారు ఎక్కడ[illegible]ము[illegible]తనిని చూచుటకు [illegible]ది ప్రజలు అతనిని [illegible]టక[illegible]టిని త్రెంపి వేసిరి.

అక్కడ కాపలాయున్న పోలీస్‌వారు తమలొట్టాకఱ్ఱలతో వారిని వెనుకకు తగిలివేయబోయిరి. జార్జ్ రాజు వెనుక తిరిగి సమాచారమును కనిపెట్టెను. అక్కడి కనిష్టేబిలులకు ఆయన సంజ్ఞ చేసెను. వారు తత్క్షణమే కఱ్ఱలను ఆపివేసిరి. తమచక్రవర్తిగారి దాక్షిణ్యమునకు ప్రజలెంతో ఆశ్చర్యపడిరి. వారెంతో ఉత్సాహముగా కేకలువేసిరి. ఆ ప్రభువువారును తమమార్గమున వెళ్లిరి.

17. జార్జ్ రాజు ఢిల్లీ దర్బారు జరిగిన వెనుక ఇంటికి వెళ్లిరి. వారు లండన్‌లో ప్రవేశించినప్పుడు ఇంగ్లండు వారు ఉత్సవము చేసి తీసుకొనివెళ్లిరి.

18. జార్జ్ రాజుగారికి ఇండియామీదను ఆ దేశపు ప్రజలమీదను ప్రేమ హెచ్చు. విస్తీర్ణమైన ఆ దేశమునందలి ప్రజలందరియొక్కయు క్షేమమందు ఆయనకు తలంపుకలదు. దానికిని, దానిప్రజలకును ఏదైన ఉపకారమును చేయుటకు ఎప్పుడును ఆసక్తికలిగియుండును.

దేవుడు రాజ చక్రవర్తిని రక్షించుగాక.

XXXII. మేరీ రాణి


మేరీరాణి ఇంగ్లండు నేలిన దయాసముద్రలగు రాణీలలో నొకతె, ఆమె మనకు చక్రవర్తిని. తనప్రజల మేలుకొరకు శక్యమైనంత ఉపకారము చేయుటకు ఆసక్తి కలిగియుండును.

2. ఆమె కడు బీదలకు ద్రవ్యమునిచ్చుచుండును. జబ్బుపడినవారిపేరను కష్టములనున్నవారిపేరను దయతో ఉత్తరములను కూడ వ్రాయును. ఇతరులకు సౌఖ్యము కలుగజేయుటలో ఎంతశ్రమమైనన లక్ష్యపెట్టదు.

3. సాండ్రిన్‌హాంలో తమలోగిలికి సమీపమందున్న బీదవారిని అప్పుడప్పుడు చూచుచుండును. ఆస్పత్రిలో నుండు జబ్బుమనుష్యులను చూడబోవునప్పుడు వారి నిమి[illegible]మంచివస్తువులను కొనిపో[illegible].

4. ఒక [illegible] ఆస్పత్రికి చూడ వెళ్లెను. అక్కడ ఒక పి[illegible] బాధపడు[illegible]గా చూచెను. వాని కుర్చీని కొంచెము ప్రక[illegible] ఆమె తిప్పి వెలుతురు వలన శ్రమకలుగకుండ చేసెను.

5. మరి[illegible] ఆమె ఇంకొక ఆస్పత్రికి వెళ్లెను. అక్కడ గాలి తక్కువగానున్న[illegible] ఆమెకు తోచెను. ఆమె మెల్లగా కిటికీలవైపు వెళ్లి నింపాదిగా వానిని తెర[illegible] ఈ దిడ్డీల తలుపులు ఇంత చులకనగా వచ్చునా అని యనెను.



మేరీ చక్రవర్తినిగారు

Langfrier Ltd., 23 a, Old Bond St., W. and Rotary Phots, E. C.

6. ఒక ఆసుపత్రిలో సిడ్నీబార్కర్ అను పిల్లవాఁడు జబ్బుగానుండెను. తన్నును తనతోడివారిని చూచుటకు రమ్మనివేఁడుచు రాణీగారి పేర జాబువ్రాసెను. రాణీగారు ఆ దగ్గరనే సాండ్రిన్‌హాంలోనుండిరి. ఆమె ఒక మధ్యాహ్నమున ఆ యాస్పత్రికి యథాలాభముగావచ్చి ఆ పిల్లవాఁడు ఎక్కడనున్నాఁడని భోగట్టాచేసెను. వాని మంచమువద్దకు వెళ్లి ‘సిడ్నీ వచ్చినాను చూచినావా’ అని వికా[illegible]తో రాణీ అనెను. ఆ పిల్లవాఁడును తన యెదుట రాణీగారు నిలిచియుండఁగా చూచి ఆశ్చర్యమొందెను. ఆమెయొక్క దయాసూచకములగు మాఁటలవల్లను, కుశల ప్రశ్నములవల్లను వాని బిడియము పోయెను. తరువాత ఆమె ప్రశ్నలకు జవాబుగా తాను ఎన్నాళ్లనుండి ఆస్పత్రిలో నుండెనో, వినోదముకొరకు తాను ఏమి చేయుచుండెనో చెప్పెను. రాణీగారు ఎప్పుడును మఱువలేదు. ఆమె కిరీటధారణమునకు ముందు దినమున ఒక చిన్న బంగీలో బంగారు పట్టాభిషేకపు బిళ్లనుంచి రాజముద్రికతో మొహర్ చేసి వానికి పంపెను. చిన్నవాఁడగు బార్కర్ ఎంతో సంతోషించి తనకు సొగసైన బిళ్లను పంపినందుకు రాణీగారికి వందనములు చేయుచు కిరీట ధారణోత్సవమునందు, ‘రాణీగారికి ఆనందము కలుగుగాక’ యనియు ఉత్తరము వ్రాసెను.

7. ఈ పుటయందలి పటమును చూడుము. అది రాణీగారి పటము. ఆమెకు తన పిల్లలయందు ఎంతో ప్రేమ. ఎంతపనిగల దినములందైన వారితో కలసి ఆడుకొనుటకు అవకాశము చిక్కించుకొనును. ఆమె కుమారులలో పెద్దవాఁడగు ఎడ్వర్డు ఇప్పుడు ప్రిన్సు ఆఫ్ వేల్సు. అతఁడును తమ్ములునుతల్లిగారి పేర పెద్ద ఉత్తరములను వ్రాయుదురు.

8. మేరీరాణికి ముచ్చటైన వస్తువులయందు ఇష్టము. ఆమె తల్లి “నేనిక్కడ కొంత ఉపకారము చేయుటకు ఉన్నాను. అందుకే ప్రయత్నించుచుందును” అని చెప్పి[illegible] ఆమె మనస్సున నుంచుకొనెను. ఈ సం[illegible] యందైనను ఆమెకు గల ప్రేమ వెల్ల[illegible]చున్నది.

చక్రవర్తినిగారిని దేవుడు రక్షించుఁగాక.

PRINTED AT THE SOUTH INDIAN PEOPLES' ASSOCIATION, LTD.,
THE JUSTICE PRINTING WORKS, MADRAS.—1917.

END OF
TITLE